తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 26, పేజీలు : 12 వెల : 8.00


దాచేపల్లిలో దారుణ హత్య 2లో

అమెరికాలో కాల్చుకొని బిలియనీర్ ఆత్మహత్య 5లో



శనివారం సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న శ్రీశైలం ఇఒ లవన్న

## శ్రీశైలంలో సిజెఐ చంద్రచూడ్ 2లో



## ఎపి గవర్నర్ కావడం గర్వంగా ఉంది..

### -జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవిఖ్యాతిగాంచిన ఆలయాలకు నెలవైన పవిత్ర భూమి, విశేష సంస్కృతి, వారసత్వ సంపదకు నిలయమైన ఆంధ్రప్రదేశ్‌కు తాను గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించడం గర్వంగా ఉందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఏపీ గవర్నర్‌గా ఆయన నిన్న బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో రాజ్‌భవన్‌నుంచి ఆయనకు ప్రజలనుద్దేశించి ఇచ్చిన తొలి ≫2



శనివారం రాయ్‌పూర్‌లో కాంగ్రెస్ ప్లీనరీ రెండో రోజున సోనియాగాంధీ, రాహుల్ గాంధీ

# సోనియా రిటైర్!

## భారత్ జోడోయాత్రతో ఇన్నింగ్స్ ముగిసిందని ప్లీనరీలో వ్యాఖ్యలు

### బిజెపిని ఓడించే లక్ష్యంతో 2024 ఎన్నికల బరిలోకి

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 25:** క్రియాశీలక రాజకీయాల నుంచి తాను తప్పుకుంటున్నట్లు యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పరోక్ష సంకేతాలిచ్చారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం తనకు సంతోషంగా ఉన్నదని ఆమె అన్నారు. భారత్‌జోడో యాత్రను కాంగ్రెస్‌కు మేలిమలుపుగా ఆమె అభివర్ణించారు. రాయ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ 85వ ప్లీనరీలో శనివారం ఆమె ప్రసంగించారు. 'భారత్‌జోడో యాత్రతో నా ఇన్నింగ్స్ ముగుస్తుండటం చాలా సంతోషం కలిగిస్తోంది. దేశాన్ని ఓ మలుపు తిప్పిన యాత్ర అది. సామరస్యం, సహనం, సమానత్వాన్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని ఆ యాత్ర రుజువు చేసింది' అని సోనియా అన్నారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో 2004, 2009లో సాధించిన విజయాలు తనకెంతో సంతృప్తినిచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీకేగాక యావత్ దేశానికి సవాల్‌లాంటి సమయం ఇప్పుడు ఎదురైందని, దేశంలోని ప్రతి వ్యవస్థనూ బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్ తమ ఆధీనంలోకి తీసుకొని చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆమె విమర్శించారు. కొద్దిమంది వ్యాపార వేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దేశ ఆర్థిక వ్యవస్థ పతనానికి కారణమవు తోందని ఆమె అన్నారు. కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని ≫2

## 3వేల చిన్న ఆలయాల అభివృద్ధికి చర్యలు

### - డిప్యూటీ సిఎం సత్యనారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** దేవస్థానాల్లో అన్న ప్రసాదం, దేవుని ప్రసాదం తయారీ సరుకుల నాణ్యత పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని దేవాదాయశాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాన దేవస్థానాల్లో టెండర్లు మూడు స్థాయిల్లో నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. టెండర్ల నిర్వహణలో విమర్శలకు తావులేకుండా మార్పులు చేసామన్నారు. గతంలో అన్ని కలిపి ఒకే టెండరు పిలిచేవారని తెలిపారు. ఇకపై పడితరం సామాగ్రికి రూ.కోటి టర్నోవరు, అన్న ≫2

# 'గోరుముద్ద' ప్రతిష్టాత్మకం

## సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం ఇవ్వాలి

### స్కూలు ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి: సిం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకం. 'జగనన్న గోరుముద్ద' పథకం అమలులో పలు మార్పులు తీసుకుని వచ్చింది. విద్యార్థులో ఆరోగ్య సమస్యలు లేకుండా ముఖ్యంగా రక్తహీనత లేకుండా గోరుముద్దలో ఆహారాన్ని అందిస్తోంది. ఎప్పటి మాదిరిగానే కోడిగుడ్డుతో పాటుగా రాగిజావ (మాల్ట్)ను వారంలో మధ్యరోజుల్లో అందిస్తోంది. దీని వలన విద్యార్థులో రక్తహీన సమస్యను పరిష్కరించే అవకాశం చిక్కుతుంది. గోరుముద్ద కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత శ్రద్ధపెడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహించే దిశలో చర్యలను అమలులోకి తీసుకుని వచ్చారు. రాగి జావను విధిగా విద్యార్థులకు అందించే చర్యలు అమలులోకి తీసుకుని ≫2



## గ్రూపు-2, 3 నియామకాల్లో కొత్త నిబంధనలు

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కమిషన్(ఎపిపిఎస్సీ) నిర్వహించే గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల నియామక ప్రక్రియలో పలు మార్పులును చేసారు. గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల నియామకానికి ఇకపై కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్టు (సిపిటి) సర్టిఫికేట్ తప్పని సరి చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎపిపిఎస్సీ, ఏపీ సాంకేతిక విద్యామండలి నిర్వహించే సిపిటి పాస్ సర్టిఫికేట్ లేకుండా గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల సర్వీసుల్లో నియామకానికి అవకాశం లేదంటూ అడహక్ నిబంధనలు జారీ చేసారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా గ్రూపు-2, గ్రూపు-2 ఉద్యోగాలకు నియమితులయ్యే వారంతా సిపిటి పాస్ కావాల్సిందేనని స్పష్టం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసారు. వంద మార్కులకుగాను సిపిటి నిర్వహించనున్నట్లు సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 100 మార్కులకు నిర్వహించే ఈ పరీక్షల్లో ఎస్‌సి,ఎస్‌టీ,దివ్యాంగ అభ్యర్థులు 30 మార్కులు,బీసీలు 35 మార్కులు,ఓసీలు 40 మార్కులు సాధించాల్సి ఉంటుంది. కంప్యూటర్ డిజిటల్ పరికరాలు,ఆపరేటింగ్ సిస్టమ్స్,విండోస్, ఇంటర్నెట్ తదితరంశాల్లో పరీక్ష ఎదుర్కోవాల్సి ఉంటుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. గ్రూపు-1 ఉద్యోగాలకు ఈ తాత్కాలిక నిబంధనలు వర్తించవంటూ ఉత్తర్వుల్లో స్పష్టీకరించారు.






రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసిన జస్టిస్ అబ్దుల్ నజీర్

# రాష్ట్రపతి ముర్ముతో కొత్త గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ, ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును శనివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.శనివారం గవర్నర్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన క్రమంలో మర్యాదపూర్వకంగా పలువురు ప్రముఖులతో గవర్నర్ సమావేశం అవుతున్నారు. ఈ మేరకు ఈ రోజు మధ్యాహ్నం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో గవర్నర్ నజీర్ సమావేశమయ్యారు.తనకు కీలక గవర్నర్ బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలను తెలిపారు. సాయంత్రం 6.15 గంటలకు ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్‌తో నజీర్ సమావేశమయ్యారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నిన్న బాధ్యతలు స్వీకరించారు, ఆయనతో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణస్వీకారం చేయించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మర్యాదపూర్వకంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులను కలుస్తున్నారు

# ఎపి గవర్నర్ కావడంగర్వంగా ఉంది..

>>సందేశం ప్రకటనగా వెలువడింది. ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతిని అనేక విధాలుగా పంచుకునే కర్ణాటక రాష్ట్ర నుంచి తాను వచ్చానని పేర్కొన్నారు.భౌగోళికంగా కుడా దాదాపు రెండు రాష్ట్రాలు కలిసుంటాయి.రెండు రాష్ట్రాల్లోని ప్రజలకు ప్రధాన వృత్తి వ్యవసాయమేనన్నారు.పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరగడంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనే ప్రజల చిరకాల వాంఛ నేరవేరింది.ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి దేశ విముక్తి కోసం స్వాతంత్ర్య సమరంలోను మహిత్మాగాంధీ పిలుపును అందుకుని అహింస,సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాల్లో ఆంధ్ర ప్రజలు కీలక భూమిక పోషించారన్నారు. మతం, కులం, ప్రాంతం, రాజకీయాలకతీతంగ ప్రజలందరికి సమాన అవకాశాలు కల్పించాలనే రాజ్యాంగ స్పూర్తిని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిసి సంతోషమేసిందన్నారు.యువ ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానానికి వెళుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రం వివిధ సంక్షేమ పథకాల కింద రూ.1,82లక్షల కోట్లను అర్హులైన లబ్దిదారులకు నగదు బదిలీ ద్వారా నేరుగా ఇచ్చిందని తనకు సమాచారం అందిందన్నారు.పాలనా వికేంద్రీకరలో భాగంగా తీసుకుని వచ్చిన గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ సంక్షేమ పథకాలను లబ్దిదారుల గుమ్మం ముందుకు చేరుస్తోందని తెలిసింది. గవర్నర్‌గా తన బాధ్యతలు నిర్వర్తించడంలో రాష్ట్ర ప్రజలందరు సహకారం అందివ్వాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరికి ధన్యవాదాలు అని తన సందేశం ముగింపులో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

# 'గోరుముద్ద' ప్రతిష్టాత్మకం

>>వచ్చారు.ఈ పథకంపై వచ్చే ప్రతి విమర్శను సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు అందించారు. చిన్నారులకు అత్యంత శక్తివంతమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సిఎం జగన్ ఇప్పటికే అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో విద్యార్థులకు ప్రతి రోజు అన్ని రకాల కూరగాయలు,పౌష్టిక విలువలతో కూడిన సాంబారు/ పులుసు కూరలను అందించాలనే ఆలోచనల్లో ప్రభుత్వం ఉంది.కార్యచరణకు రానున్న ఈ పథకానికి తోడుగా విద్యార్థులకు నాణ్యమైన కోడి గుడ్లు అందించాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. ఇక రాష్ట్రంలో గోరుముద్దకింద విద్యార్థులకు వారంలో ఆరురోజులపాటు మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లను అందజేస్తున్నారు.ఈ గుడ్లను ఆయా పాఠశాలలకు 10రోజులకు ఒక పర్యాయం అందజేస్తున్నారు. దీంతో గుడ్లు ఎక్కువరోజులు నిల్వ ఉండటం వలన, వాటిని భద్రపరిచే చర్యలు లేకపోవడంతో కుళ్లిపోతున్నాయనే అభియోగాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఘటనలపై సీఎం జగన్ తీవ్ర అసహనం ప్రకటించారు. గోరుముద్దలో నాణ్యత లేకపోతే అధికారులపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.దీంతో సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ఏ వారానికి ఆ వారం గుడ్లు కొనుగోలు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు.అందుకు అనుగుణంగా వారానికొక సారి గుడ్లు సరఫరా చేయాలని అధికారులు కోడిగుడ్ల సప్లయిదారులకు ఆదేశాలు జారీ చేసారు.ప్రతి వారం వచ్చే గుడ్లకు నాలుగు రంగుల స్టాంప్ వేస్తారు.గుడ్ల సరఫరాలో అక్రమాలకు తావులేకుండా, మొదటి వారం నీలం,రెండో వారం గులాబీ,మూడో వారం ఆకుపచ్చ, నాలుగవవారం వంగపువ్వురంగులతో గుడ్లపై స్టాంపింగ్‌చేయనున్నారు.

దీంతో పాటుగా మధ్యాహ్న భోజన పథకంపై పూర్తి దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తల్లిదండ్రుల కమిటీలు, గ్రామ/వార్డు సచివాలయ సంక్షేమ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కోడి గుడ్ల సరఫరాకు అనుమతి పొందిన కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి వచ్చిన గుడ్ల సైజు, కలర్ స్టాంపింగ్ ఉన్న గుడ్లు,స్టాంపింగ్ లేని గుడ్లు తదితర వివరాలను ప్రధానోపాధ్యాయులు ఐఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలన్న నిబంధన విధించారు.ఇదే సందర్భంలో సంక్షేమ హాస్టళ్ళకు కొత్తరూపు, సమగ్రకార్యచరణకు సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సంక్షేమ హాస్టళ్లపై తాను స్వయంగా పరిశీలన చేయించానన్నారు.వీటి నిర్వహణ ప్రస్తుత స్థితిగతులపై తన దగ్గర మంచి ఫీడ్‌బ్యాక్ ఉందన్నారు.అక్కడి పరిస్థితుల్లో మార్పుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీటిలో పరిశుభ్రమైన వాతావరణంతో పాటుగా మంచి నాణ్యతతో కూడిన ఆహరం అందాల్సివుందన్నారు. హాస్టళ్ల అభివృద్ది పనులను అధికారులు తమ సొంత పనులు అనుకుని చేయాలన్నారు. ఏ మాత్రం హాస్టళ్ళ పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారులు ఇచ్చిన నివేదికలే చెబుతున్నాయని సీఎం జగన్ ప్రస్తావించారు.వీటిలో. దాదాపు 4వేల హాస్టళ్ళకు స్వంత భవనాలు ఉన్నాయన్నారు.భవనాలు లేని హాస్టళ్ళకు శాశ్వత భవనాలతో పాటుగా నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఇప్పుడున్న హాస్టళ్ళ రూపురేఖలు మార్చాలని సీఎం జగన్ ఆదేశించారు.సంక్షేమ వసతిగృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు.బిసిల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.బిసీ వర్గాలకు సం క్షేమ ఫలాలు అందించేందు కోసమే ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.సంక్షేమ హాస్టళ్ల కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్దిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడుత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హాస్టళ్ళను అభివృద్ధి చేయాలనుకుంటుంది.ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితులను విద్యా.సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ ,చేస్తున్నారు.ఆయా హాస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మన కొడుకు లేదా కూతురు ఆ హాస్టల్‌లో ఉండి చదివితే, అక్కడ ఎలా ఉండాలని కోరుకుంటామో, ఆవిధంగా మన సంక్షేమ హాస్టళ్ళను మార్చాలని అధికారులను ఆదేశించారు. అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం,అవగాహన ఉండాలన్నారు. తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హాస్టళ్ళకు పంపిస్తున్నారన్నారు. వారి బాధ్యత మనదేనన్నారు.అక్కడ మంచి వాతావరణం,మంచినీటి వసతి,టాయిలెట్స్,మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏదిచెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.విద్యార్థులు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు.ఈ విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు.పూర్తి బాధ్యతతో హాస్టళ్ల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు.



శనివారం రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

# సోనియా రిటైర్!

>> అన్ని మతాలు, కులాలు, జెండర్ ప్రజల సమస్యల గురించి ఆలోచిస్తుందని, అందరి కలల సాకారం కోసం పని చేస్తుందని సోనియా అన్నారు. మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని బిజెపి దేశంలో విద్వేషాగ్నిని రగిలిస్తోందని ఆమెఆరోపించారు. రాజ్యాంగ విలువలను కేంద్ర ప్రభుత్వ చర్యలు కాలరాస్తున్నాయని ఆమె విమర్శించారు. ఖర్గే నాయకత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించే లక్ష్యంతో పని చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సోనియాగాంధీ పిలుపునిచ్చారు.

**క్రియాశీలక రాజకీయాలకు గుడ్‌బై కాదు: ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా**

కాంగ్రెస్ ప్లీనరీలో మాట్లాడుతూ సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ శ్రేణుల్ని గందరగోళానికి గురి చేయడంతో వివరణ ఇచ్చేందుకు ఆ పార్టీ నేతలు యత్నించారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం ఎంతో సంతోషంగా ఉన్నదన్న సోనియా వ్యాఖ్యల అర్థం క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగడానికి సంబంధించి కాదని ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా తెలిపారు. పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారని సెల్జా పేర్కొన్నారు. ప్లీనరీలో సోనియా తన ప్రసంగంలో రాహుల్ చేపట్టిన భారత్‌జోడో యాత్ర గురించి ప్రస్తావించినపుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

శనివారం జరిగిన ప్లీనరీలో సోనియాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ సాధించిన విజయాలపై ఓ వీడియోను ప్రదర్శించారు. 1998లో సోనియా పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిననాటి నుంచి పార్టీలో జరిగిన కీలక మార్పుల గురించి కూడా అందులో ప్రస్తావించారు. ఆ వీడియో చూసిన తర్వాత సోనియా మాట్లాడుతూ..'ఈ వీడియోను చూస్తే నేను ఎంత ముసలిదాన్ని అయిపోయానో అర్థమవుతోంది. అందుకే మల్లికార్జునఖర్గే నేతృత్వంలో యువత ముందుకు రావాలి' అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ అధ్యక్షస్థానాన్ని చేపట్టిన ఖర్గేను ఆమె అభి నందించారు. సోనియాగాంధీ 1998 నుంచి 2017 వరకు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పని చేశారు. ఆ తర్వాత ఆ బాధ్యతలను తన తనయుడు రాహుల్‌గాంధీకి అప్పగించారు. అయితే, 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆశించిన స్థానాలు రాకపోవడంతో అధ్యక్షపదవికి రాహుల్ రాజీనామా చేశారు. దాంతో, మరోసారి తాత్కాలిక అధ్యక్షురాలిగా సోనియా బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది. గతేడాది కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి నిర్వహించిన ఎన్నికల్లో తన కుటుంబసభ్యులను పోటీ చేయకుండా సోనియా సూచించారు. దాంతో, సోనియాకు అనుకూలమైన వ్యక్తిగా పేరున్న ఖర్గే అధ్యక్ష స్థానానికి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు.

# శ్రీశైలంలో సిజెఐ చంద్రచూడ్

**శ్రీశైలం ప్రాజెక్టు, ఫిబ్రవరి25 , ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు శనివారంనాడు రాత్రి 7 గంటలకు భారతదేశ సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ వై.చంద్రచూడ్,ఆయన సతిమణి కల్పనాదాస్ వార్లు శ్రీశైలం మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు.ఈక్రమంలో ప్రదాన న్యాయమూర్తి దంపతులకు దేవస్థానం భ్రమరాంబ అతిథి గృహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి,ఏపి రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, తెలంగాణా రాష్ట్ర రిజస్ట్రార్ జనరల్ కె.సుజన,ఏపి దేవదాయశాఖ కమీషనర్ యం.హరిజవహర్‌లాల్,ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి,కర్నూలు ఎన్.శ్రీనివాసరావు,నంధ్యాల జిల్లా కలేక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్,జిల్లా ఏస్పి రఘువీర్‌రెడ్డి,జాయింట్ కలేక్టర్ టి.నిశాంతి,మండలి ఆధ్యక్షులు చక్రపాణిరెడ్డి,దేవస్థానం కార్యనిర్వహణాదాకారి ఎస్.లవన్నలు ఘనంగా పష్పగచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.అదే విధంగా ప్రదాన న్యాయమూర్తి వెంట సుప్రింకోర్టు జడ్జి పిఎస్.నరసింహా ఆయన సతిమణి సత్యప్రభకు కూడా ఘనంగా స్వాగతం పలికారు.

# ఆలయాల అభివృద్ధికి చర్యలు

>> ప్రసాదం తయారీ సరకులు రూ.5కోట్లు టర్నోవరు ఉన్న కాంట్రాక్టర్లకు టెండరులో పాల్గొనే అర్హత కల్పించామన్నారు. డిజి స్థాయి అధికారి పర్యవేక్షణలో విజిలెన్స్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు.వీటి పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఐటీ బృందంతో ఏ రోజు డేటా ఆ రోజు పరిశీలించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. మూడు వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షల అభివృద్ధి చేస్తున్నామన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించామన్నారు. గదులు కట్టించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ప్రతి దేవాలయంలో భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.రాష్ట్రంలో జీర్ణోద్దరణ స్తితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు.

# దాచేపల్లిలో దారుణహత్య

## గొడ్డలితో ముక్కలుగా నరికి దహనం

**దాచేపల్లి (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తనకు అడ్డువస్తున్నాడనే అక్రోశంతో మానవతా విలువలను మంటగలిపి అతి కిరాతకంగా గరికపాటి కోటేశ్వరరావు (45)ను ముక్కలు ముక్కలుగా నరికి ఆనవాళ్లు లేకుండా మిర్చి తోటలో పెట్రోల్ పోసి దహనం చేసిన సంఘటన దాచేపల్లి ఏపి మోడల్ స్కూల్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో వాటర్ సప్లయ్ ప్లంబర్‌గా గరికపాటి కోటేశ్వరావు పనిచేస్తున్నాడు,అదే కార్యాలయంలో బొంబోతుల సైదులు వాటర్ సప్లై మెన్ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడని, కోటేశ్వరరావు తనకు అడ్డు వస్తున్నాడని అడ్డు తొలగించుకొనేందుకు పథకం ప్రకారం రెండు సంవత్సరాల నుండి పలకని సైదులు కోటేశ్వరరావుకి ఫోన్ చేయడం సమయానికి ఇంటికి వస్తానని రాకపోవడంతో కోటేశ్వరరావుకి ఫోన్ చేయగా స్విచ్చాఫ్ రావడంతో బొంబోతుల సైదులుకు ఫోన్ చేయగా స్విచ్చాఫ్ రావడంతో అనుమానంతో కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు వెతుకలాట ప్రారంభించారు.ఏపి మోడల్ స్కూల్ వద్ద భారీ మంటలు రావడంతో అటుగా వెళుతుండగా వారికి సైదులు సైదులు కుమారుడు ఎదురవ్వగా కోటేశ్వరరావు గురించి అడిగారు. అయితే తమకేం తెలియదు అని సమాధానం ఇవ్వడంతో మంటలు వస్తున్న పొలంలోకి వెళ్లగా అప్పటికే 80శాతం ముక్కలు ముక్కలుగా కాలిన శరీర భాగాలు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సైదులును,అతని కుమారుని మరొకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతుని బంధువులు, బిసి సంఘాలు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ హంతకుడికి కఠిన శిక్ష పడాలంటూ అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.రాస్తారోకో చేస్తున్న బిసి సంఘ నాయకులతో మాట్లాడి మృతునికుటుంబానికి న్యాయం చేస్తామని హంతకునికి కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇవ్వడంతో బిసి సంఘీయులు,మృతుని బంధువులు రాస్తారోకోను విరమించారు.

## వారం - వర్జ్యం

**26-2-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
సప్తమి తె.04-46; భరణి ఉ.08-11
వర్జ్యం రా.08-33 ల 10-11
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్మహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** సంతానం గురించి ఆలోచిస్తారు. సమస్యలు పరిష్కారం.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. సంతోషంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ప్రతికూలతలు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు ఉంటాయి.

**వృశ్చికం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. బంధువులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబ సౌఖ్యం.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మీనం:** వ్యాపారులకు లాభదాయకం. పుణ్యకార్యాలు చేస్తారు.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:25/02/23

| DAY - SINGAM SERIES Dr No:175 | DAY - KUIL SERIES Dr No:175 |
|---|---|
| 1st Prize Rs.100000/- 259479 | 1st Prize Rs.100000/- 375342 |
| 2nd Prize Rs.7000/- 93620 | 2nd Prize Rs.7000/- 37543 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07876 09142 15799 18627 25860 | 20692 29809 32057 40672 65617 |
| 38684 48268 52475 77108 86320 | 66657 73897 74225 83770 94974 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0087 0170 1322 3441 4952 6537 7105 | 1657 2062 4436 4876 5343 6218 6466 |
| 8664 8728 8993 | 7002 8391 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0987 1313 1636 3688 4961 6194 6539 | 1930 2335 4811 6896 7075 7877 8088 |
| 7352 8857 9100 | 8308 8816 9784 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0090 1625 2789 5196 6769 7856 9394 | 0134 1890 2991 4048 5799 7114 8878 |
| 0156 1642 3054 5210 6829 7959 9430 | 0191 1919 3043 4230 5859 7250 9010 |
| 0197 1718 3146 5325 6875 7971 9518 | 0203 1983 3137 4351 5887 7273 9111 |
| 0334 1752 3161 5335 6895 8002 9579 | 0238 2071 3155 4484 6371 7671 9150 |
| 0398 1801 3565 5537 7088 8065 9598 | 1265 2175 3183 4583 6390 7922 9492 |
| 0506 1870 3578 5559 7146 8271 9659 | 1330 2221 3199 4633 6471 8013 9598 |
| 0835 1931 3993 5563 7282 8420 9735 | 1488 2386 3285 4642 6577 8229 9604 |
| 0836 1935 4463 5752 7333 8469 9746 | 1562 2481 3312 4701 6581 8300 9764 |
| 0907 1968 4563 5842 7398 8488 9971 | 1611 2608 3540 4787 6651 8375 9808 |
| 0920 1978 4865 5889 7514 8523 9980 | 1683 2625 3543 4882 6691 8568 9811 |
| 1074 2244 4882 5985 7534 8740 | 1716 2704 3704 4883 6791 8624 |
| 1096 2269 4965 6167 7631 8832 | 1787 2741 3821 4901 6833 8626 |
| 1324 2312 4992 6258 7748 9041 | 1792 2810 3918 5080 6880 8681 |
| 1453 2362 5035 6553 7821 9253 | 1814 2847 3932 5118 6978 8740 |
| 1498 2630 5107 6568 7828 9319 | 1859 2911 4030 5483 7050 8859 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:25/02/23

| DAY - ROSA SERIES Dr No:175 | DAY - DEAR SERIES Dr No:175 |
|---|---|
| 1st Prize Rs.100000/- 625457 | 1st Prize Rs.100000/- 689724 |
| 2nd Prize Rs.7000/- 36782 | 2nd Prize Rs.7000/- 11710 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 36358 42881 48150 52429 54670 | 05939 08402 14613 36845 50311 |
| 64368 68573 81782 82987 96062 | 74027 81456 83624 93277 99120 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0699 1943 2912 3320 5057 5911 5994 | 0517 1553 3208 3340 4652 4823 6726 |
| 6747 8617 8958 | 7132 8009 8666 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0476 0983 1025 1208 1368 1922 2414 | 0409 0699 1051 1848 3052 3082 3968 |
| 2701 3815 4623 | 5253 7902 9687 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0347 2042 3555 4807 6618 8072 9369 | 0034 1101 3139 5173 6619 7527 9125 |
| 0406 2139 3601 5160 7038 8076 9447 | 0051 1393 3382 5280 6659 7691 9168 |
| 0525 2162 3651 5228 7077 8240 9480 | 0136 1480 3387 5693 6682 7756 9258 |
| 0966 2315 3667 5335 7099 8253 9529 | 0183 1741 3597 5720 6766 7829 9312 |
| 1131 2445 3774 5581 7105 8283 9589 | 0222 1836 3779 5988 6902 7834 9351 |
| 1168 2527 4173 5585 7134 8286 9663 | 0260 1897 3866 6081 7052 7846 9597 |
| 1231 2574 4337 5676 7158 8541 9681 | 0267 2074 4028 6192 7066 8047 9700 |
| 1244 2603 4360 5819 7168 8684 9746 | 0299 2107 4332 6270 7078 8323 9737 |
| 1292 3058 4434 5902 7352 8689 9861 | 0476 2488 4374 6288 7142 8382 9822 |
| 1439 3102 4486 6206 7453 8868 9978 | 0602 2498 4535 6415 7143 8463 9882 |
| 1495 3111 4536 6220 7630 8877 | 0618 2550 4594 6432 7220 8681 |
| 1547 3166 4635 6409 7636 8926 | 0678 2669 4809 6435 7309 8717 |
| 1832 3245 4649 6431 7673 8930 | 0716 2807 4898 6461 7382 8927 |
| 1940 3270 4683 6513 7926 9008 | 0858 3057 5006 6543 7384 9002 |
| 2033 3503 4727 6560 7928 9022 | 0861 3089 5113 6560 7506 9111 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:25/02/23

| DAY - THANGAM SERIES Dr No:175 | DAY - VAIRAM SERIES Dr No:34 |
|---|---|
| 1st Prize Rs.100000/- 426598 | 1st Prize Rs.50000/- 867163 |
| 2nd Prize Rs.7000/- 72441 | 2nd Prize Rs.7000/- 45434 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07824 20784 32341 41794 45404 | 05049 37294 48060 73354 80438 |
| 73728 90045 90158 92189 99613 | 85966 89466 96653 97174 98305 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0942 1541 2102 2885 3473 4484 6372 | 0884 2314 2906 2965 5317 5472 6993 |
| 8707 9773 9979 | 8024 8803 8832 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0560 0574 0830 1946 3452 4019 4316 | 1265 1552 3610 4167 4823 5733 8421 |
| 5177 5695 7927 | 8604 8663 9985 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 2825 3988 6031 6718 7729 8971 | 0103 1387 2757 4007 5414 6889 8329 |
| 0471 2836 4056 6034 6911 7769 9033 | 0122 1540 2799 4015 5418 6916 8513 |
| 0604 3114 4077 6155 6919 7804 9077 | 0246 1565 2805 4090 5444 6920 8872 |
| 0803 3127 4250 6209 6988 7975 9102 | 0312 1619 2814 4157 5696 7097 8938 |
| 1017 3154 4492 6269 7053 8076 9128 | 0372 1710 2843 4184 5779 7141 8978 |
| 1104 3201 4752 6295 7187 8096 9207 | 0473 1750 2845 4263 5805 7406 9224 |
| 1297 3345 4770 6307 7196 8100 9388 | 0494 1788 2868 4409 6085 7499 9555 |
| 1518 3358 4915 6369 7243 8150 9390 | 0812 1799 3018 4568 6094 7504 9574 |
| 1694 3382 5087 6376 7327 8230 9787 | 0829 1868 3251 4648 6100 7549 9864 |
| 2010 3615 5402 6411 7417 8320 9801 | 0930 1961 3316 4747 6203 7751 9959 |
| 2267 3724 5449 6493 7562 8425 | 0944 2083 3322 4972 6205 7824 |
| 2298 3788 5523 6525 7563 8561 | 0982 2430 3523 5042 6219 8031 |
| 2329 3791 5701 6551 7636 8744 | 1130 2445 3618 5186 6373 8210 |
| 2351 3811 5707 6689 7694 8857 | 1131 2612 3627 5204 6423 8228 |
| 2773 3964 5975 6693 7705 8907 | 1165 2711 3724 5383 6627 8294 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:25/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:175 | DAY - MANI SERIES Dr No:34 |
|---|---|
| 1st Prize Rs.50000/- 311149 | 1st Prize Rs.50000/- 499980 |
| 2nd Prize Rs.7000/- 09187 | 2nd Prize Rs.7000/- 60058 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08412 09106 14726 18066 43502 | 02837 14811 33542 38185 58279 |
| 47575 60838 73166 73915 86637 | 60817 64884 71025 79503 80709 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1665 1738 2157 2312 2377 2973 6355 | 3668 4396 5130 5988 6379 6452 6493 |
| 7505 8337 9459 | 7142 7695 8082 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2955 3311 5112 5598 5946 6301 8349 | 0714 2290 2963 3478 4660 5481 6974 |
| 9135 9738 9943 | 7664 9664 9931 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0207 1089 2901 4087 5605 7134 9122 | 0020 1319 2765 3794 4817 6656 8460 |
| 0323 1173 2924 4103 5638 7188 9141 | 0176 1357 2823 3838 4983 6714 8480 |
| 0417 1282 2974 4158 5758 7349 9314 | 0253 1375 2909 4053 5049 6743 8603 |
| 0435 1327 3238 4251 5983 7371 9399 | 0528 1482 3258 4112 5200 6762 8985 |
| 0632 1353 3357 4261 6043 7396 9451 | 0562 1513 3270 4268 5250 6766 9112 |
| 0657 1433 3409 4362 6088 7568 9466 | 0603 1538 3274 4337 5335 6774 9295 |
| 0726 1472 3487 4368 6097 7748 9679 | 0609 1701 3318 4425 5512 6870 9447 |
| 0771 1607 3591 4443 6335 7889 9684 | 0800 1786 3386 4497 5523 6904 9488 |
| 0781 1810 3610 4446 6364 8390 9842 | 0829 1861 3475 4546 5609 7172 9866 |
| 0792 2165 3612 4563 6460 8593 9851 | 0853 1888 3500 4552 5616 7368 9922 |
| 0797 2216 3628 4643 6627 8620 | 0968 2056 3577 4577 5754 7559 |
| 0847 2444 3773 5014 6894 8628 | 0985 2078 3711 4579 5927 7565 |
| 0883 2527 3803 5172 6946 8824 | 1108 2214 3744 4596 6019 7711 |
| 0899 2649 3820 5465 6994 9004 | 1113 2224 3745 4661 6474 7747 |
| 1087 2788 3983 5491 7096 9015 | 1169 2504 3763 4758 6626 7765 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:25/02/23

| DAY - KUMARAN SERIES Dr No:175 | DAY - VISHNU SERIES Dr No:175 |
|---|---|
| 1st Prize Rs.50000/- 752371 | 1st Prize Rs.50000/- 145589 |
| 2nd Prize Rs.7000/- 26135 | 2nd Prize Rs.7000/- 68636 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02207 05344 12524 15371 35437 | 09097 11190 20777 54114 63158 |
| 55630 66727 75201 98132 99060 | 70460 77753 79479 92475 98114 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0361 0372 1846 2146 2983 6042 6822 | 0087 1906 3330 3810 6336 6627 8052 |
| 8857 9616 9753 | 8065 9050 9718 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0434 0644 0757 0805 5087 5119 6448 | 1529 2714 2892 3103 4265 5278 5948 |
| 7646 8161 9932 | 8010 8222 9241 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1230 2985 4886 6281 7952 9180 | 0004 1794 4055 5672 7154 7927 8941 |
| 0032 1348 3043 4892 6285 8018 9200 | 0111 2318 4272 5813 7240 7972 9131 |
| 0116 1682 3158 4914 6376 8338 9349 | 0236 2604 4329 5915 7339 8079 9146 |
| 0154 1769 3188 5066 6589 8377 9374 | 0264 2633 4418 6018 7396 8125 9160 |
| 0205 1853 3381 5234 6613 8403 9407 | 0406 2684 4518 6321 7421 8303 9257 |
| 0247 1905 3432 5268 6677 8506 9664 | 0741 2698 4791 6322 7423 8353 9260 |
| 0309 2044 3561 5285 6758 8602 9849 | 0899 2765 5067 6327 7492 8385 9373 |
| 0412 2106 3754 5400 6834 8654 9865 | 0907 3148 5085 6380 7515 8469 9386 |
| 0653 2219 3828 5496 6908 8679 9911 | 1208 3270 5148 6506 7532 8569 9749 |
| 0765 2294 4047 5658 7186 8780 9966 | 1310 3376 5149 6876 7620 8606 9915 |
| 0769 2473 4310 5783 7314 8787 | 1478 3431 5216 6929 7653 8718 |
| 0844 2554 4351 5896 7386 8831 | 1534 3475 5360 6937 7701 8724 |
| 0931 2580 4416 6034 7650 8977 | 1657 3647 5489 6990 7756 8735 |
| 1138 2803 4566 6097 7711 8979 | 1687 3826 5612 7018 7776 8788 |
| 1159 2928 4830 6173 7906 9046 | 1793 4013 5621 7041 7854 8853 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:25/02/23

| SWARNALAXMI SERIES Dr No:175 | DAY - LION SERIES Dr No:34 |
|---|---|
| 1st Prize Rs.50000/- 971711 | 1st Prize Rs.50000/- 513314 |
| 2nd Prize Rs.7000/- 93239 | 2nd Prize Rs.7000/- 46983 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14515 25728 36349 47800 58417 | 13996 24448 35270 46361 57768 |
| 69150 71206 71951 82290 82718 | 68344 68854 79374 81419 92634 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2074 2823 3731 4449 5142 5680 7333 | 2261 3999 4853 5158 6577 6606 6934 |
| 7793 7941 8579 | 9288 9395 9979 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0572 0982 1400 3918 4564 7795 8824 | 1274 1868 3012 3408 3938 4917 7999 |
| 9227 9463 9806 | 8242 9159 9461 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 0956 2623 4228 5645 7676 9280 | 0218 2073 4458 5412 6943 8395 9405 |
| 0093 1128 2722 4271 5757 7777 9301 | 0229 2181 4480 5610 6954 8437 9511 |
| 0100 1138 2747 4318 5900 7839 9467 | 0346 2493 4587 5731 7101 8449 9656 |
| 0157 1194 3198 4327 6027 7889 9511 | 0521 2500 4589 5869 7128 8477 9743 |
| 0268 1335 3296 4434 6164 7909 9577 | 0561 2595 4667 5955 7140 8638 9749 |
| 0286 1377 3413 4789 6202 7917 9676 | 0811 2754 4848 6041 7152 8786 9796 |
| 0525 1433 3586 4852 6259 7958 9712 | 0861 2771 4868 6042 7487 8800 9879 |
| 0551 1672 3591 4973 6340 8256 9816 | 1085 2973 4892 6230 7506 8836 9889 |
| 0588 1760 3756 4983 6539 8297 9971 | 1113 3257 4895 6334 7649 8862 9906 |
| 0627 2006 3865 5305 6680 8432 9977 | 1167 3293 4971 6349 7821 8937 9994 |
| 0713 2180 4043 5314 6840 8521 | 1304 3570 5183 6402 7873 8999 |
| 0738 2210 4141 5342 6974 8534 | 1434 3767 5292 6589 7985 9144 |
| 0770 2237 4207 5390 7259 8884 | 1697 4200 5308 6712 8093 9180 |
| 0772 2280 4218 5517 7382 8929 | 1733 4363 5358 6806 8212 9249 |
| 0932 2565 4222 5587 7398 8940 | 1846 4418 5405 6838 8345 9303 |

# మందుబాబుల్ని తాకట్టుపెట్టి అప్పుతెచ్చిన జగన్



## ఐదేళ్లలో ఐదువేల కోట్లు ఇసుకద్వారా ఆర్జిస్తున్నారు

## తిరుపతి యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్

**తిరుపతి,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవ్సరాలలో భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి కోల్పోయారని, జగన్ రెడ్డి పాలనలో బంగారు దొరుకుతుందేమో గానీ ఇసుక దొరకదని టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక అక్రమరవాణా ద్వారా జగన్‌రెడ్డి 3కోట్లు సంపాదిస్తున్నారని, ఏడాదికి వెయ్యికోట్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు.

ఇసుకద్వారానే వైఎస్సార్సీ నేతలు కోట్లు గడిస్తున్నారని మండిపడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వెయ్యిరూపాయలు ఉన్న ట్రాక్టర్ ఇసుక జగన్ పాలనలో 5వేలు చేరిందన్నారు. సిమెంట్ ధరలు 60శాతం పెరిగాయని, సిమెంట్ బస్తాకు జగన్‌కివాటా వెళుతుందని ఆరోపించారు. యువగళంపాదయాత్ర శిబిరంలో శనివారం ఉదయం భవననిర్మాణ కార్మికులతో టిడిపి యువనేత నారాలోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఎక్కువ ఇబ్బంది పడింది భవన నిర్మాణ కార్మికులేనని అన్నారు. అద్భుతమైన ఇసుక విధానం తీసుకువస్తానని 60మంది భవన నిర్మాణ కార్మికులను జగన్ చంపేశాడని ఘాటువిమర్శలు చేశారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుద్వారా సేకరించిన సెస్ నిధులు కూడా జగన్ ప్రభుత్వం సుమారుగా వెయ్యికోట్లు రూపాయలు పక్కదారి పట్టించారని ఆరోపించారు. కార్మికుల ఆడపిల్లలకు పెళ్లయితే ఒక్కొక్కరికి 20వేల రూపాయలు లెక్కన బోర్డు అందించే పెళ్లికానుక రద్దుచేశారని మండిపడ్డారు. కార్మికులకు 5లక్షల రూపాయలు బీమా రద్దుచేశారని, ప్రమాదంలో గాయపడి, వికలాంగులుగా మిగిలిన వారికిచ్చే 5లక్షలు ఆర్థిక సాయం రద్దుచేశాడన్నారు. కార్మికులకు తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన పథకాలన్నీ జగన్‌రద్దుచేశాడన్నారు. కార్మికమంత్రి జయరామ్ ఎప్పుడైనా కార్మికుల సమస్యలు పట్టించుకున్నారా అని ప్రశ్నించారు.

నన్ను బూతులు తిట్టడం తప్ప మంత్రులు పీకింది ఏంటని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రాగానే మెరుగైన ఇసుక పాలసీని తీసుకువస్తామని, తక్కువధరకే ఇసుక అందిస్తామన్నారు. కోవిడ్ సమయంలో 10వేల రూపాయలు ఇసామని, జగన్‌రెడ్డి భవన నిర్మాణ కార్మికులను మోసం చేశారన్నారు. చివరకు మందుబాబుల్ని తాకట్టుపెట్టి జగన్ అప్పులు తెచ్చుకున్న ఘనుడని ఎద్దేవాచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే కార్మికుల సంక్షేమానికి పెద్దఎత్తున నిధులు ఏర్పాటు చేస్తామని, అన్నాక్యాంటీన్లు తెరచి నాణ్యమైన భోజనం అందిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతికి ఇద్దరు ఎమ్మెల్యేలని, ఒకరు కరుణాకర్‌రెడ్డి, మరొకరు అభినయ్‌రెడ్డి అని లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

ఇళ్ల నిర్మాణాలకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు అనుమతులు ఇవ్వాలంటే లక్ష రూపాయల నుంచి 5లక్ష రూపాయలు వసూలుచేస్తున్నాని, ఈ డబ్బంతా సాయంత్రానికి అభినయ్‌రెడ్డికి చేరుతుందన్నారు. ఇళ్లలో బోరు వేయాలన్నా లక్షరూపాయలు పంపాల్సిందేనని, ఇలా అనుమతుల పేరున అభినయ్‌రెడ్డి 500 కోట్లు రూపాయలు దోచుకున్నారని లోకేష్ ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి గంజాయిపై వ్యతిరేకంగా పోరాతున్నానని పైకి బిల్డప్‌ఇస్తున్నారని, ఆకస్మిక తనిఖీలంటూ రోడ్డుపైకి వచ్చి హడావిడి చేస్తున్నారన్నారు. నగరంలో డ్రగ్స్,గంజాయి ఇంతగా పెరిగే యువత పెడదోవ పట్టడానికి కారణమైంది ఈ ఎమ్మెల్యే కుమారుడా? కాదా అని దీనిపై విచారణ చేస్తే కరుణాకర్‌రెడ్డి కుమారుడే దోషి అని తేలుతుందన్నారు.

ఇంకా పలు ఆరోపణలు గుప్పించారు. అంతకుముందు భవననిర్మాణ కార్మికులు తమ సమస్యలు, భవనాల పనులు లేకపోవడంతో జీవనం కోల్పోయామని, తినడానికి తిండి లేకుండా ఉందని, కనీసం గుర్తింపుకార్డులుఇవ్వడంలేదని, బీమా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



# శ్రీనివాససేతు అందుబాటులోకి తేవాలి

## పాదచారులకు వీలుగా పేవ్‌మెంట్ నిర్మించాలి :టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే యాత్రికులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి నగరంలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతు మూడవదశ పనులను మార్చి 15లోపు పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ పనులు ఇప్పటికే 89శాతం దాదాపు పూర్తయ్యిందని, మిగిలిన పనులను త్వరగా చేపట్టాలన్నారు. రేణిగుంట రోడ్డు, తిరుచానూరు మార్గంలో జరుగుతున్న శ్రీనివాససేతు పనులను శనివారం ఇఒ ధర్మారెడ్డి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎఫ్ఎసి ఎఒ బాలాజీ, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమఅంజలి, ఎస్ఇ మోహన్‌తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాససేతు మూడవదశలో నిర్మాణంలో ఉన్న దాదాపు 6 స్టీల్ గర్డర్‌లను రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని ఏప్రిల్ 15లోపు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 15లోపు శ్రీనివాససేతు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చూడాలన్నారు. పాదచారులు నడిచేందుకు వీలుగా ఫేవ్‌మెంట్లు, కాలువలను పూర్తిచేయాలన్నారు. శ్రీవారి భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు వీలుగా తిరుపతినగరంలో నిర్మాణంలో 'శ్రీనివాససేతు' రెండుదశలు యాత్రికులకు సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు. మూడవ దశ పూర్తయితే ట్రాఫిక్ కష్టాలు ఉండవన్నారు.

# వివేకా హత్యకేసులో వాస్తవాలతో వైఎస్సార్సీలో గుబులు

## టిడిపి కార్యాలయాలపైదాడులు ఎంతవరకు సమంజసం: మాజీమంత్రి యనమల

**తిరుపతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి, కాంగ్రెస్ నాయకుడు వైఎస్ వివేకా నందరెడ్డి హత్యకేసులో వాస్తవాలు వెలుగులోకి వస్తుండటంతో వైఎస్సార్సీ నాయకులు గుబులు పట్టుకుందని, ఏ సమయంలో ఏమి జరుగుతుందో, ఎవరిని ప్రశ్నిస్తారోనని భయంతో ప్రతిపక్షాలపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని టిడిపి మాజీ మంత్రి,పోలిట్‌బ్యూరోసభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. సిబిఐ విచారణ సాగుతుండటంతో వైఎస్సార్సీ భయంతో ఆరోపణలు చేస్తోందన్నారు. ఈ దుర్మార్గపు పరిపాలనకు చరమగీతం పలకబోతున్నామని అన్నారు. లోకేష్ పాదయాత్రకు వైఎస్సార్సీ నాయకులు, వారి అండచూసుకుని పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం ధర్మమేనా అని ప్రశ్నించారు. భారతదేశంలో జన్మించిన ప్రతి వ్యక్తి ఎవరైనా సరే పాదయాత్ర చేయవచ్చని, మానవహక్కులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ముఖ్యనాయకులపై సిబిఐ విచారణ చేస్తుండటంతో, ఫ్రస్టేషన్‌తో దాన్ని పక్కదారిపట్టించడానికి టిడిపి కార్యాలయాలపై దాడులు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. వివేకా హత్యలో అవినాష్ దొరికిపోయిన దొంగ అని ఆరోపించారు.

సంక్షేమ పథకాలు అమలుచూసి టిడిపి ఓర్వలేనితనంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని వైఎస్సార్సీ మంత్రులు, నాయకులు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుందన్నారు. వైఎస్సార్సీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలుచేసినా 2024లో టిడిపి గెలుస్తుందని, ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని యనమల జోస్యం చెప్పారు.

# టిటిడిని వ్యాపార కేంద్రంగా మార్చేశారు!

## దర్శన టిక్కెట్లకు, గదులకు రేటు నిర్ణయించారు : మాజీ బోర్డు సభ్యుడు బోండా ఉమ



**తిరుపతి, ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమల పుణ్యాక్షేత్రాన్ని వైఎస్సార్సీ నాయకులు,టిటిడి అధికారులు వ్యాపారకేంద్రంగా మార్చేశారని టిడిపి ఎమ్మెల్యే, టిటిడి మాజీ బోర్డు సభ్యుడు బోండా ఉమ ఆరోపించారు. దర్శన టిక్కెట్లకు, గదులకు రేటు నిర్ణయించారని మండిపడ్డారు. తిరుమల పవిత్రతను వైఎస్సార్సీ నాయకులు దెబ్బతీశారని, ఇష్టానుసారంగా దర్శన టిక్కెట్లు ధరలు పెంచేశారన్నారు. శ్రీవాణి దర్శన టిక్కెట్లపై భార్యాభర్తలు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లాలంటే 20వేల రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తోందన్నారు. తిరుమల దేవుడంటే జగన్‌కు నమ్మకం లేదని, ముఖ్యమంత్రి అయిన తరువాత కుటుంబసమేతంగా ఏ రోజు అయినా దర్శనానికి వచ్చావా?స్వామివారికి పట్టువస్త్రాలు కుటుంబ సమేతంగా బహుకరించావా అంటూ ప్రశ్నించారు. స్వామివారి ప్రతిష్టకు భంగం కలిగించేలా వైఎస్సార్సీ నాయకుల తీరు తయారైందన్నారు. తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి పింక్ డైమండ్ ఏమైందో విజయసాయి రెడ్డి చెప్పాలని, గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు వైసిపి నాయకులు మాట్లాడిన మాటలకు ఇప్పుడు కట్టుబడి ఉన్నారా అని బోండా ఉమ డిమాండ్‌చేశారు. గతంలో బోర్డు సభ్యుడిగా తాను ఉన్నపుడు భక్తులకు ఇబ్బంది పెట్టేలా వ్యవహారించలేదని, దోచుకోవడమే పనిగా వైఎస్సార్సీ పెట్టుకుందన్నారు. వైఎస్సార్సీ నాయకులు సెటిల్‌మెంట్లు, భూ కబ్జాలు చేస్తుండటంతో తిరుపతి ప్రజలు భయపడుతున్నారన్నారు. శనివారం యువగళం వేదికపై మీడియాతో మాట్లాడారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని మాటిచ్చిన జగన్ నాలుగేళ్లు అవుతున్నా ఎందుకు చేయలేదని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అవస్థలుపడుతున్నారని ధ్వజమెత్తారు.

# షార్‌లో సరికొత్త రాకెట్ అనుసంధాన భవనం సిద్ధం



## పిఐఎఫ్‌లోనే పిఎస్‌ఎల్‌వి-సి55 అనుసంధానం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో రాకెట్ అనుసంధాన భవనాన్ని సిద్ధం చేసింది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్) లోనే ఇక కొన్ని రాకెట్లను అనుసంధానిస్తారు. పదేపదే రాకెట్ ప్రయోగాలకు ఈ అనుసంధాన భవనం ఉపయోగపడుతుంది. శ్రీహరికోటలో కొన్నేళ్లుగా దీని నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతానికి రాకెట్‌ను ఇందులోనే అనుసంధానించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. అధికారికంగా ఈ పిఐఎఫ్‌ను ఇప్పటికే ప్రారంభించేశారు. మార్చి నెల చివరిలో షార్ నుంచి ప్రయోగించనున్న పిఎస్‌ఎల్‌వి-సి55 రాకెట్‌లోని అన్ని దశలను ఈ భవనంలోనే అనుసంధానం చేస్తారు. పూర్తిగా ఇంటిగ్రేషన్ అయిన తర్వాత లాంచ్ ప్యాడ్‌కు రాకెట్‌ను తరలించి ప్రయోగానికి సిద్ధం చేస్తారు. అనుసంధాన భవనంలోనే ద్రవ ఇంధన దశలను నింపుతారు.

**కోర్ అలాన్ తరహాలో పిఎస్‌ఎల్‌వి-సి55 రాకెట్**

శ్రీహరికోట నుంచి త్వరలో జరగనున్న పిఎస్‌ఎల్‌వి సి55 రాకెట్‌ను క్రింది భాగంలో స్ట్రాపాన్లు లేకుండా నిర్మిస్తున్నారు. ఈ తరహా పిఎస్‌ఎల్‌విని కోర్ అలాన్ అంటారు. తక్కువ బరువు గల ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఘన ఇంధన స్ట్రాపాన్లు లేకుండా రాకెట్‌ను నిర్మిస్తారు. ప్రస్తుతం పిఎస్‌ఎల్‌వి-సి55 రాకెట్‌లో రెండు కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఇందులో టెలోస్-2 ఉపగ్రహం బరువు 745 కిలోలుగా ఉంది. మరో మినీ ఉపగ్రహంతో పాటు మరో 8 సూక్ష్మ పేలోడ్లను ప్రయోగిస్తున్నారు. ఈ పేలోడ్లు అంతరిక్షంలో నాల్గవ దశ ముగిసిన తర్వాత సోలార్ ప్యానళ్లు పనిచేసే విధానాన్ని భూకేంద్రాల నుంచి గుర్తిస్తారు. ఇది ఒక సరికొత్త ప్రయోగాత్మకమైన విధానంగా శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ రాకెట్‌ను మార్చి నెలాఖరు ఏప్రిల్ మొదటి వారంలోగా శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగిస్తున్నారు. పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటిలో అనుసంధానం పనులు జరుగుతున్న కారణంగా ఈ ప్రయోగానికి ప్రాధాన్యత ఏర్పడింది.

# అప్పర్‌భద్రను ఆపాల్సిన బాధ్యత ఇద్దరు ముఖ్యమంత్రులదే

## అప్పరభద్ర నిర్మాణంతో రాయలసీమకు అన్యాయం

## తుంగభద్ర జలాలను కాపాడుకుందాం

## ఆర్‌సిఎస్ కమిటీ ఛైర్మెన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



శనివారం పాత్రికేయులతో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**మంత్రాలయం(కోసిగి),ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** కర్ణాటక ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టను ఆపాల్సిన బాధ్యత రెండు తెలుగు రాష్ట్రాలైన ఏపి,తెలంగాణ సిఎంలు జగన్‌మోహన్‌రెడ్డి,కెసిఆర్‌లపై ఉందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మెన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం కోసిగి మండల పరిధిలో ఉన్న ఆర్‌డిఎస్ ఆనకట్టను పరిశీలించి, తుంగభద్ర జలాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అప్పర్‌భద్ర ప్రాకెక్టను ఆపాలని కోరుతూ ఆర్‌డిఎస్‌నుండి ఆదోని వరకు చేపట్టిన పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే తుంగభద్ర నదిలో నీరులేక ఆదోని పశ్చిమ ప్రాంతం ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తుంగభద్రకు హక్కుగా ఉండే నికర జలాలైన ఆర్‌డిఎస్ కుడికాలువ,వేదావతి,గుండ్రేవుల నిర్మాణం చేపట్టకుండా పాలకులు ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.తక్షణమే పాలకులు చొరవ తీసుకొని అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపి రాయలసీమ వాసులకు సాగు,తాగునీరు అందించాలని కోరారు.అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించి సుమారు రూ.5300 కోట్లు నిధులు కేటాయించడం దారుణమన్నారు.తుంగభద్ర నికర జలాలు రాయలసీమ వాసులకు గుండెకాయ లాంటిదన్నారు.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం రాయలసీమ వాసుల గొంతు కోయడమే అన్నారు.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపితే ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి,కెసి కెనాల్‌లకు చుక్క నీరు కూడా రావని తెలిపారు.నాలుగురోజుల పాటు ఈ పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు.రాయలసీమ వాసులను నాయకులు కీలు బొమ్మలుగా చూస్తున్నారన్నారు.

ఇంత జరుగుతున్నా రాయల సీమ ఎంఎల్‌ఏలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నట్లు చెప్పారు.ఈ అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణంతో రాయలసీమ వాసులతో పాటు తెలంగాణ,కర్ణాటకలోని బళ్ళారి జిల్లా వాసులు కూడా తీవ్రంగా నష్టపోతారన్నారు.ఈ పాదయాత్ర 25న ప్రారంభమై ఈ నెల 28వ తారీఖున ముగుస్తుందన్నారు.కాబట్టి ఇప్పటికైనా రాయలసీమ నాయకులు మేల్కొని ఈ అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపాలని కోరారు.

# శ్రీకాళహస్తిరూపురేఖలు మార్చేస్తాం

## సన్నిధివీధిలో 100 అడుగుల రోడ్డు

## దేవస్థానం సన్మాన సభలో ఎంఎల్‌ఎ



సన్మాన సభలోమాట్లాడుతున్న బియ్యపుమధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన మాస్టర్ ప్లాన్ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో విశేషసేవలందించిన అధికారులకు శనివారం ధూర్జటి కళా ప్రాంగణంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన సన్మాన సభను ఏర్పాటు చేసారు. సభను ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సభలో ఎంఎల్‌ఎ బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి మూడేళ్లలో జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల్లో ఉంటుందని వివరించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలకు సంబంధించి అభివృద్ధికి రాజీపడేది లేదన్నారు. ఆలయ అభివృద్ధియే లక్ష్యంగా పని చేస్తామన్నారు. శ్రీరామమందిరం నుంచి టూరిస్టు బస్టాండు వరకు 100 అడుగుల రోడ్డును నిర్మిస్తామని అక్రమణలను తొలగిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రకటించారు. శ్రీకాళహస్తి రూపు రేఖలనుమార్చేటానికి శివా టు శివారోడ్డును త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు వివరించారు.

**నభూతో అన్నట్లు శివరాత్రి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ ఏడాది నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నభూతో అన్నట్లు నిర్వహించటానికి సహకరించిన ప్రతి ఒక్కరు అభినందనీయులే అన్నారు. ముఖ్యంగా మున్సిపల్, పోలీసు,ఇరిగేషన్, విద్యుత్ శాఖలతో దేవస్థానం ఉద్యోగులు సమన్వయంతో పని చేయటంతోనే శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయన్నారు. పట్టణాన్ని శోభాయమానంగా తీర్చి దిద్దుటకు బట్టర్ ఫ్లై లైట్లు ఏర్పాటు చేస్తామని ఇందులో ఓం నమఃశివాయః అనే విధంగా పంచాక్షరిని రూపొందిస్తుననట్లు ఎంఎల్‌ఏ మధుసూదనరెడ్డి వివరించారు.

తాను మూడవ శివరాత్రి నిర్వహించామని ఏ ఏడాది కా ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఇక గిరిప్రదక్షిణకు భక్తులు ఈ సారి తండోపతండాలుగా హాజరయ్యారని వివరించారు. తిరుణ్ణావమలై గిరిప్రదక్షిణ ఇంతగా గుర్తింపుకు రావటానికి నాడు సినీ నటుడు రజనీకాంత్ చొరవతో గుర్తింపు వచ్చిందని ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరుని గిరిప్రదక్షిణకు సుమారు 3లక్షల మంది హాజరయ్యారని వివరించారు.ఏడాది కాలంలో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవచూపి పురాతన ఆలయాల్లో పనులు చేసి కుంభాభిషేకం జరిపించారని అభినందించారు. తల్లిదండ్రులను పూజించిన వారిని భోళా శంకరుడు కరుణిస్తాడని అష్టైశ్వర్యాలు అందిస్తాడని తల్లిదండ్రుల సేవలను విస్మరించరాదని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి వివరించారు.

**సహకరించిన అదికారులకు సత్కారం:**

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా 12 రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండ శ్రమించి సహకరించి విజయవంతం చేసిన ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్,శానిటరి, ఇరిగేషన్, అర్‌అండ్‌బి, మెడికల్,రెవెన్యూ,మున్సిపల్, అగ్నిమాపక శాఖ, ఆర్‌డిఓ, సిపిటిఓ, ఎంపిడిఓ, ట్రాఫిక్ పోలీసు, టెంపుల్ కాంట్రాక్టర్స్, ఉచిత సేవకులు, బ్రమరాంబ మహిళా ఉచిత సేవా సమితి మహిళలను సభలో సత్కరించారు. సభావేదికపై అతిథులతో పాటు ఇఓ సాగర్‌బాబు, పాలకమండలి సభ్యులు మున్నారాయల్,పసల సుమతి, కొండూరు సునీత,, రమాప్రభ,లక్ష్మీ, మహీధర్‌రెడ్డి,మల్లికారుజన్‌రెడ్డి,జూలుగంటి సుబ్బారావు, చింతామణి పాండు, శ్రీదేవి,శోభా,నీలా తదితరులు పాల్గొన్నారు.



# రామసుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల శాసన మండలి వైఎస్సార్సీ అభ్యర్థి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. టిడిపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి రమణయ్య నామినేషన్ చెల్లకపోవడంతో రామసుబ్బారెడ్డి ఎన్నిక లాంచనప్రాయమే అయింది. స్వతంత్ర అభ్యర్థి రమణయ్య ప్రతిపాదించిన ఆరుగురిలో ముగ్గురు తాము అభ్యర్థిని ప్రతిపాదిస్తూ సంతకాలు చేయలేదంటూ రిటర్నింగ్ అధికారికి శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేశారు. దీంతో స్వతంత్ర అభ్యర్థిపై కేసు నమోదుచేసినట్లు ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థి రామసుబ్బారెడ్డి దాఖలు చేసిన మూడు సెట్ల నామపత్రాలు చెల్లుబాటు అయ్యాయని ప్రకటించడంతో రామ సుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది.

# రాష్ట్రంలో అధికారంలోకొచ్చేది బిజెపి..జనసేన ప్రభుత్వమే


## వారసత్వ రాజకీయాలకు మేం వ్యతిరేకం.. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిచూపి ఓట్లు అడుగుతాం: రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు



శనివారం కుప్పంలో మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు

**కుప్పం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వచ్చేది భారతీయ జనతాపార్టీ, జనసేన ప్రభుత్వమేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు పేర్కొన్నారు. శనివారం రాత్రి కుప్పంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తాము జనసేనతోనే పొత్తు పెట్టుకుంటామని తాము వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో జనసేనతో కలసి పోటీ చేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపి ఓట్లు అడుగుతామన్నారు. పార్టీని ఇబ్బంది పెట్టాలని చూసే వారి గురించి తాను స్పందించనని, గాలి మాటలు పట్టించుకోనని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇస్తే రాజధాని కట్టలేదని ఆయనది విపరీతమైన దోపిడీ అని విమర్శించారు. రాష్ట్రంలో సిఎం జగన్‌కు మించిన లబ్దిదారులు ప్రధాని మోడీకి ఉన్నారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలను ఆకట్టుకోవడం, విదేశీ వ్యవహారాలు నడపడంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి, ప్రధాని మోడీ పనితీరు అమోఘంగా ఉన్నాయన్నారు. జి 20 దేశాలకు నాయకత్వం వహించి 120 దేశాల సమస్యలు తీర్చేలా ప్రధాని మోడీ బాధ్యతలు తీసుకున్నారన్నారు. దేశంలో డిఫెన్స్ రంగంలో పరిశ్రమలు రావడం, హైడ్రోజన్ బస్సులు, లిథియం బ్యాటరీ పరిశ్రమలు రానుండడం గర్వకారణమన్నారు. జపాన్ దేశానికి మంచి భారత్‌లో ఫోర్ వీలర్లు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. దేశంలో పర్యావరణ రహిత వాహనాలు నడుస్తున్నాయన్నారు. కరోనాతో చైనా, ఆర్థికమాంద్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా భారతదేశం అన్ని విధాలా ముందుకు సాగుతోందన్నారు. అన్ని రాష్ట్రాల అభివృద్ధే దేశాభివృద్ధి అని పేర్కొన్నారు. 8లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దేశంలో 59రకాల సంక్షేమ కార్యక్రమాలు ప్రధాని మోడీ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 90లక్షల కుటుంబాలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నామన్నారు. ఉచితబియ్యంకు సిఎం జగన్‌కుఎలాంటి సంబంధం లేదన్నారు. ఉచిత బియ్యాన్ని డిపోల్లోనే పంపిణీ చేయాలని అలాగే ప్రధాని మోడీ ఫోటో వేయాలన్నారు. ప్రధాని మోడీ విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి తదితర రంగాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సర్వశిక్ష అభయాన్ ద్వారా 32శాతం నిధులు కేంద్రం అందిస్తోందన్నారు. ఉపాధిహామీ పథకంలో ప్రతి కూలీకి ఏడాదికి రూ 2.25లక్షలు అందించడం జరుగుతోందన్నారు. దేశంలో ఫోర్‌వేలు, రైల్వేలు, ఎయిర్‌వేస్ అన్నీ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కడప, కర్నూలుతో పాటు తిరుపతిలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టును సైతం అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో పోటీ చేయడం జరుగుతోందని ఎన్నికల్లో విజయం సాధించేలా గట్టిప్రయత్నాలు సాగుతున్నాయన్నారు.

# రాష్ట్రంలో జగన్ పీనల్‌కోడ్ అమలవుతోంది



## యనమల రామకృష్ణుడు

**మంగళగిరి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ పీనల్‌కోడ్ అమలవుతోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని ఆరోపించారు. రాజధానిపై వైఎస్సార్సీ నేతలు రోజుకో మాట మాట్లాడుతున్నారన్నారు.గతంలో పాదయాత్రలను అడ్డుకున్న చరిత్ర ఎక్కడాలేదని, పాదయాత్రలను అడ్డుకోవడం జగన్ పాలనలోనే చూస్తున్నామని ఎద్దేవచేశారు.నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే మైకులు లాక్కుంటారు.స్టూల్ తీసేస్తారని మండి పడ్డారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలు వైఎస్సార్సీకి పట్టవా? ప్రజల్ని చైతన్యవంతులను చేసే ప్రయత్నాన్ని అడ్డుకుంటారా? అని ప్రశ్నించారు. విమర్శలకు సమాధానం చెప్పాలిగానీ..ఎదురుదాడిచేస్తారా? అంటూ నిలదీశారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పటికే వైఎస్సార్సీ ప్రభుత్వంపై అనేకవిమర్శలు వచ్చాయి. ప్రతిపక్షాలను అణచివేసి లాభం పొందాలనుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో లిక్కర్‌పై వచ్చే సంపదంతా ఎటుపోతోంది? ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.కోట్ల విలువైన మైనింగ్,ఇసుక దోచేస్తున్నారని,రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని యనమల రామకృష్ణుడు విమర్శించారు.

కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టు కొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నా మంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియాల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటు వేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధి స్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పో తున్నాయి. ఇక



గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యో గులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈఏజెన్సీల్లో డాగ్ స్నాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కోక్కరికి రూ. 15,500 జీతంగా చెల్లించాల్సి ఉండగా, ఏజెన్సీ నిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం.

# వీధి కుక్కల నియంత్రణ అంతంతే!

**తిరుమలరావు**

రాష్ట్ర వ్యాప్తంగా వీధి కుక్కల నియంత్రణ విషయంలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు చేతులెత్తేసాయి. వీటి నియంత్రణ, వీటి సంరక్షణకు ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో నిధులు సరిపోవడం లేదు. మరోవైపు కేటాయించిన నిధులలో భారీగా అవినీతి చోటు చేసుకోవడంతో కుక్కల నియంత్రణ, సంరక్షణ అటకెక్కింది. కుక్కల కారణంగా పేద, మధ్య కుటుంబాలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కకాటు వల్ల మృత్యువాత పడుతున్నారు. మరోవైపు కుక్కలను నియంత్రించేందుకు వెటర్నరీ విభాగంలో పూర్తిస్థాయిలో కూరుకుపోయింది. వీటి నియంత్రణకు సంబంధించిన చర్యలు తీసుకుంటే రాష్ట్రంలో వీధికుక్కల సంఖ్య ఇంత పెరిగే అవ కాశం ఉండదు. కానీ అలా చేయడం లేదు. వీధి కుక్కలను ఒకచోట నుంచి పట్టుకుపోయి మరొక చోట వదులుతున్నారు. అక్కడి నుంచి ఫిర్యాదు చేస్తే మరొక చోట వదిలేయడం చేస్తున్నారు. అంతేతప్ప వాటి నియంత్రణ విషయంలో ఖచ్చితమైన చర్యలు తీసుకున్న దాఖలు లేవు. దీంతో వీటి కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి సంవత్సరం బడ్జెట్ లెక్కల్లో కుక్కల నియంత్రణ, ఇతరాల ఖర్చు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చు చూపిస్తున్నారు. ఫలితాలు మాత్రం శూన్యం అని చెప్పొచ్చు. ఇక హైదరాబాద్ నగర వాసులకు ఎటువైపు నుంచి ఏ రూపంలో మృత్యువు తరుముకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి క్షేమంగా వచ్చేది డౌటే అంటున్నారు. రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు రహదారులు బాగా లేక ప్రమాదాలు, ఓపెన్‌నాలాలు, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపోవడంతో నాలాల్లో పడిపోవడం, కొట్టుకుపోవడం జరుగుతున్నాయి. హోర్డింగ్‌లు కుప్పకూలిపోవడం ఇలాంటి సంఘటనలు షరామామూలే అని చెప్పవచ్చు. ఏ శాఖను పరిశీలించినా అధికారుల నిర్లక్ష్యం తాండవం చేస్తుంది. వీధికుక్కల విషయంలో గత కొంత కాలంగా అధికారులు చేతులెత్తేశారు. దీంతో ఈ వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా అంబర్‌పేటలో నాలుగు సంవత్సరాల ప్రదీప్ మృతి అందరి హృదయాలను కలిచివేసింది. బయటకు వెళ్లిన చిన్నారిని కుక్కలు దాడి చేసి చంపేసిన హృదయ విదారకర సంఘటన చూస్తే అధికారుల తీరుపై ఎవరికైనా ఆగ్రహం తెప్పించకమానదు. హైదరాబాద్ నగరాన్ని అలా తీర్చిదిద్దుతామ, ఇలా తీర్చిదిద్దుతామంటూ ప్రకటన చేస్తున్న నాయకులు ఈ సంఘటనపై నోరుమెదపడం లేదు. నగరంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఓ నాలుగు రోజులు హడావుడి చేయడం, సమీక్షలు నిర్వహించడం, ఆ



తరువాత మరిచిపోవడం బల్దియాకు మామూలే. హల్‌చల్ చేయడం తప్ప చేసేదే ఏమీ ఉండదు. ఇక నగరంలో కుక్క కాట్లు ప్రతి సంవత్సరం 60 నుంచి 70వేలకు పైగా ఉంటున్నాయి. కుక్కకాట్ల విషయంలో సరైన చర్యలు లేకపోవడం, కుక్కల నియంత్రణ విషయంలో అధికారులు శ్రద్ధ తీసుకోకపోవడంతో జనాలు ఒక్కోక్కసారి రోడ్ల మీదకు రావాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల అవినీతి, సంవత్సరాల తరబడి పాతుకుపోవడం, అన్ని కలిసి ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. కుక్కల నియంత్రణ కోసం జిహెచ్ఎంసి పరిధిలో పెద్ద యంత్రాంగమే ఉంది. కానీ ఈ యంత్రాంగం పనిచేసిన దాఖలాలు కనిపించవు. కుక్కల నియంత్రణకు సంబంధించి ప్రతిసంవత్సరం పాతికకోట్ల రూపాయల మేర ఖర్చు అవుతుందని లెక్కలు చెప్తున్నాయి. ఉద్యోగుల జీత భత్యాలు మొదలు, కుక్కల నిర్వహణ, వాటికి సంబంధించిన ఆహారం, వాహనాలు, ఇతరాలు అన్ని కలిసి భారీ వ్యయం అవుతున్నాయి. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. నగరంలో సర్కిల్‌కు ఒకటి చొప్పున ఉన్న డాగ్ స్క్వాడ్‌లోని రెండు బృందాలు ప్రత్యేకంగా కుక్కలు నియంత్రణ కోసం చర్యలు చేపట్టాల్సి ఉంది. పకడ్బందీగా చర్యలు చేపట్టేందుకు ఏజెన్సీలను నియామకం చేసింది. కానీ ఏజెన్సీ ప్రతినెల బల్దియా ఖజానా నుంచి డ్రా చేస్తుంది. కానీ కుక్కల నియంత్రణ విషయంలో ఫెయిల్ అయింది. నగరంలో రోజు జరుగుతున్నకుక్కకాట్ల లెక్కలు చూస్తే అధికారుల తీరు స్పష్టంగా తెలిసి పోతుంది. అయితే ఈ ఏజెన్సీలు పలువురు అధికారులకు సంబంధించినవే కావడంతో చర్యలు తీసుకోవడంలో వెనకంజ వేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టు కొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నా మంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియాల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటువేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధిస్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇక గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈ ఏజెన్సీల్లో డాగ్ స్నాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కోక్కరికి రూ.15,500 జీతంగా చెల్లించాల్సి ఉండగా, ఏజెన్సీనిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం. నగరంలో కుక్కలు స్వైర విహారం చేసే కుక్కలను యానిమల్ కేర్ సెంటర్‌లకు పంపించాల్సి ఉంటుంది. దీని కోసం ఐదు యానిమల్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. యానిమల్ కేర్ సెంటర్‌లకు తరలించి మొదట వాటిని పరీక్షించాలి. స్టెరిలైజేషన్ ఆపరేషన్ జరిగిందా? లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకుని, ఒకవేళ జరగకపోతే వెంటనే స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించిన తరువాత వాటిని కేర్‌లో సెంటర్‌లో కొద్ది రోజులు ఉంచిన తరువాత వాటిని పంపించాల్సి ఉంటుంది. అయితే వాటికి యానిమల్ కేర్ సెంటర్‌లో ఉన్నప్పుడు మంచి ఆహారాన్ని అందించాల్సి ఉంటుంది. కానీ అధికారులకు కుక్కలు పెట్టే ఆహారంలో సైతం కక్కుర్తిపడుతున్నారు. దీంతో అవి బయటకు వచ్చి చెత్తాచెదారం తింటున్నాయి. ఇలా కుక్కల ఆహారం విషయంలో కక్కుర్తి పడుతున్నారు. మరోవైపు కింది స్థాయి ఉద్యోగుల విషయంలో అదే పరిస్థితి నెలకొంది. ఇలా అడుగడుగునా కుక్కల నిధులను బొక్కేస్తుండడంతో కుక్కల నియంత్రణ కష్టతరంగా మారి, ప్రజల ప్రాణాలపైకి తెస్తుంది. ఈ విషయంలో ఉన్నతస్థాయి అధికారులు కార్యాలయాల్లో సమీక్ష నిర్వహించకుండా క్షేత్రస్థాయిలో పర్యటన చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా వీధి కుక్కల నియంత్రణ విషయంలో చర్యలు తీసుకోకపోతే ప్రజలకు ప్రాణసంకటంగా మారే ప్రమాదం ఉంది. ●

---

మహారాష్ట్ర

# మారిన గురి!

**ఎ.వి.వి ప్రసాద్**

శివసేనలో వర్గపోరు పరాకాష్ఠకు చేరుకొంది. మహారాష్ట్రలో అసలైన శివసేన ఏది?అనే తర్జనభర్జనలో అటు నాయకులు, ఇటు కార్యకర్తలు తలలు పట్టుకొంటున్న దశలో షిండేకు అనుకూలంగా ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా పెద్ద సంచలనాన్నే సృష్టించింది. బాలాసాహెబ్ థాకరే నాయకత్వంలో అయిదున్నర దశాబ్దాల క్రితం ఆవిర్భవించిన శివసేన అస్తిత్వాన్ని కోల్పోయే దశకు చేరుకోవడం, చీలిక రావడం శివసైనికుల ఆత్మస్థైర్యాన్ని చాలావరకు దెబ్బ తీశాయి. అటువంటి తరుణంలో పార్టీ మరొకరి పరం కావడం ఉద్ధవ్‌థాకరేకు మింగుడుపడని వ్యవహారంలా మారింది.గత సంవత్సరం జూన్‌లో సంభవించిన పరిణామం శివసేనలో మౌలిక మార్పును తెస్తే గత శుక్రవారం (17,ఫిబ్రవరి) ఎన్నికలసంఘం ఇచ్చిన తీర్పు ఆ పార్టీ చరిత్రనే కొత్త మలుపు తిప్పింది. పార్టీకి చెందిన 55 మంది ఎమ్మెల్యేలలో 40 మంది ఒక్కసారిగా ప్లేటు ఫిరాయించడం గత సంవత్సరంలో పార్టీకి పెద్ద దెబ్బఅనుకుంటే, పార్టీ పేరు, ఎన్నికల గుర్తు అయిన 'విల్లు-బాణం' ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని చీలికవర్గానికే చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం తీర్పుఇవ్వడం మరింత పెద్ద దెబ్బేనని చెప్పాలి.తిరుగుబాటు నేత షిండేకు మూడు వంతుల మంది పార్టీఎమ్మెల్యేల మద్దతు లభించడంతో ఉద్ధవ్‌థాకరే నాయకత్వంలోని మహావికాస్‌ఆఘాడీ ప్రభుత్వం కూలిపోయింది. ఆతర్వాత బిజెపి ఎమ్మెల్యేల మద్దతుతో షిండే ముఖ్యమంత్రి అయ్యారు.అప్పటి నుంచి శివసేన పార్టీ, ఎన్నికల గుర్తు కోసం రెండు వర్గాలు ఉధృతమైన పోరాటాన్నే సాగించాయి.చివరికి షిండేకు అనుకూలంగా ఇసి తీర్పునిచ్చింది. అయితే సమస్యకు అది పరిష్కారం చూపలేకపోయిందనే చెప్పాలి.ఆ తర్వాత నుంచి పోరుమరింత ఉధృతమైంది. ఒక్కమాటలో చెప్పాలంటే మహారాష్ట్రలో రాజకీయంగా పూర్తి అశాంతి వాతావరణం నెలకొంది. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని ఉద్ధవ్‌థాకరే సుప్రీం కోర్టులో సవాల్ చేశారు కానీ ప్రజారంగంలో ఎంత వరకు మద్దతు సాధించగలిగారన్నది ఇప్పటికీ సందేహమే. పార్టీని జనబాహుళ్యంలోకి తీసుకువెళ్లడంలో ఉద్ధవ్ సఫలీకృతులు కాలేదనే విమర్శలు ఉన్నాయి. నిజమైన శివసేన తనదేనని ప్రకటించాలని కోరుతూ ఆరు నెలలక్రితం షిండే ఇసికి ఒక పిటిషన్ సమర్పించారు. మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది ఆయనకు అనుకూలించే విషయం. బాలాసాహెబ్ కుమారునిగా ఉద్ధవ్‌థాకరే వారసత్వాన్నిప్రకటించుకోగలిగారు కానీ పార్టీపై తనదైన ముద్ర వేయలేకపోతున్నా రు. ఈ రోజున శివసేన ఇంతటి సంక్షోభాన్ని ఎదుర్కొవడానికి ప్రధాన కారణం అదే. బాలాసాహెబ్ థాకరే 2012 నవంబర్‌లో మరణించిన తరువాత శివసేనలో వారసత్వ పోరు మొదలైనా, ఉద్ధవ్ అధికారంలోకి రావడంతో కొంతవరకు సద్దుమణిగింది. బిజెపితో పొత్తుకుదుర్చుకుని





విల్లు-బాణం

ముందు కు నడిచినథాకరే తరువాత ఆ పార్టీతో విభేదించడం, తరువాతి పరిణామాలలో శివసేనలో చీలికరావడం,చివరికి పార్టీపేరు, ఎన్నికలగుర్తు ఉద్ధవ్ చేతుల్లోంచి జారిపోవడం జరిగాయి.కాంగ్రెస్‌తోశివసేన చేతులు కలపడం సహజంగానే బిజెపి ఆగ్రహానికి కారణమైంది. అప్పటిదాకా షిండే ఎవరనేది కూడా పెద్దగా ఎవరికీ తెలియదనే చెప్పాలి. ఆయన మంత్రి అయింది కూడా ఉద్ధవ్ చలువవల్లనే. అటువంటి పరిస్థితిలో ఆయన నాయకత్వంలో ఏర్పడిన చీలిక వర్గానికే శివసేనపేరు,ఎన్నికల గుర్తు లభింపచేయడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. లెజిస్లేచర్ పార్టీలో షిండేకు మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది కనిపిస్తూనే ఉంది.అయితే అదే మద్దతు ఆయనకు పార్టీలో కూడా ఉన్నదని చెప్పడానికివీలులేదు.చీలిక వర్గం సాధారణంగా కొత్తపేరు పెట్టుకుంటుంది. లేదా అసలు పేరుకు అదనంగా మరో అక్షరం చేర్చుతుంది. కానీ షిండే చీలికవర్గానికే శివసేన పార్టీపేరు, ఎన్నికల గుర్తుపై పూర్తి హక్కు లభింపచేయడం ఒకకొత్త సంప్రదాయమనే చెప్పాలి.శివసేనలో చీలికఎలావచ్చిందో,ఎందుకు వచ్చిందో బహిరంగ రహస్యమే. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనకు కొండంతఅండ అని షిండే తరచుగా అనడాన్నిబట్టి ఆయనకు ఎవరి అభయముద్ర ఉన్నదో స్పష్టంగా తెలుస్తుంది. అంతమాత్రంచేత సహజ న్యాయానికి విరుద్ధంగానిర్ణయాలు వెలువడడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది.ఉద్ధవ్‌వర్గం 21వ తేదీన సుప్రీం కోర్టులో మరో పిటిషన్ వేసింది. షిండే గ్రూపులో ఉన్న ఎమ్మెల్యేలపై పెండింగ్‌లోఉన్న అనర్హత ప్రొసీడింగ్స్‌కు సంబంధించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఉద్ధవ్‌వర్గం సుప్రీంకోర్టునుకోరింది.షిండే, ఆయన వర్గం ఎమ్మెల్యేలపై ఉన్న అనర్హత ప్రొసీడింగ్స్‌పై నిర్ణయం తీసుకునేలా అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించాలని కూడా ఉద్ధవ్‌వర్గం కోరింది. షిండే వర్గం ఎమ్మెల్యేల అనర్హత అంశం పెండింగ్‌లో ఉండగానే, షిండే చేత సిఎంగా ప్రమాణం చేయించడానికి గత సంవత్సరం అప్పటిగవర్నర్ బిఎస్ కోశ్యారీముందుకు వచ్చారు.ఇది ఎంతవరకు సమంజసమో న్యాయనిపుణులే తేల్చాలి. గవర్నర్ చర్యే వివాదాస్పదమైనప్పుడు ఈలోగా ఇసి కూడా అటువంటి నిర్ణయమే తీసుకోవడంతో అది కూడా ఇప్పుడు వివాదాస్పదంగామారింది. సమస్య వచ్చిన ప్రతిసారి ఉద్ధవ్‌వర్గంవేసే ఎత్తుగడలు బలమైనవి కాకపోవడంవల్లనే పార్టీఆయన చేతిలోంచి జారిపోవడానికి ప్రధాన కారణమనిపిస్తుంది. సుప్రీం కోర్టు చివరికి ఏంతేల్చినా,ఈలోగా జరగవలసినపరిణామాలు జరిగిపోతున్నాయి. పార్లమెంటులోని శివసేన ఆఫీసు కూడా షిండే వర్గం చేతుల్లోకి వెళ్లిపోయింది. షిండేకు బిజెపి మద్దతు సడలితే అప్పుడుఎలాంటి పరిణామాలు సంభవిస్తాయోమరి! శివసేనపై తనకు వారసత్వంగావచ్చిన హక్కును నిలబెట్టుకోవడానికి ఉద్ధవ్‌ఎలాంటి వ్యూహాలు రూపొందిస్తారో చూడాలి. ఏదిఏమైనా శివసేన భవిష్యత్తు అగమ్యగోచరమే! అనిపిస్తుంది.●

---

అమెరికా

# ప్రపంచ బ్యాంకు వేదికపై తొలిభారతీయుడు!

**గన్ని మోహన్**

ప్రపంచంలోని అత్యున్నతస్థాయి వ్యవస్థల్లో భారతీయులు లేదా భారత మూలాలున్న ప్రముఖులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అగ్రరాజ్యం అమెరికా పాలనలో ఇపుడు భారతీయులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గూగుల్ సుందర్‌పిచాయ్, మైక్రోసాఫ్ట్ సత్యానాదెళ్ల ఇలా చెప్పుకుంటూపోతే ప్రపంచదేశాల్లో ప్రముఖ స్థానాల్లో ఉన్న భారతీయుల సంఖ్య వందల్లోనే ఉంది. అమెరికాలో ప్రత్యేకించి డెమొక్రాట్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవాస భారతీయులకు పదవులు పెరిగాయి. సాక్షాత్తూ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, రానున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగుతున్న నిక్కీ హేలీ వంటి వారు భారతీయ మూలాలున్నవారే. ఇపుడు అత్యున్నత స్థాయి అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ప్రపంచ బ్యాంకుకు ప్రస్తుతం పనిచేస్తున్న అధ్యక్షుడు డేవిడ్‌మల్పాస్ స్థానంలో ప్రవాసభారతీయుడినే అగ్రరాజ్యం ఎంపిక చేసింది. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడుగా మాస్టర్ కార్డ్ సిఇఒగా పనిచేసిన అజయ్‌పాల్‌సింగ్ బంగాను నామినేట్ చేస్తున్నట్లు బైడెన్ స్వయంగా ప్రకటించారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన బంగా అంచలంచెలుగా ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి మాస్టర్ కార్డ్ సిఇఒగా ఎదిగారు. పూణె స్వస్థలం అయినప్పటికీ బంగా తండ్రి హర్భజన్‌సింగ్ ఆర్మీలో లెఫ్టినెంట్ జనరల్ హోదాలో పనిచేసారు. పలుచోట్లకు బదలీల కారణంగా బంగా కూడా విద్యాభ్యాసం ఆ విధంగానే కొనసాగించారు. ప్రపంచబ్యాంకులో అత్యధిక నిధుల వాటా ఉన్న అమెరికాకు ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ చేసే అధికారం ఉంది. అయితే ఈ పదవి నియామ కానికి ముందు డైరెక్టర్లబోర్డు ఆమోదించాల్సి ఉంది. మార్చి నెలాఖరు నాటికి బంగా నామినేషన్ అధికారికంగా వెలువడుతుందని అంచనా. ప్రపంచ బ్యాంకు పాలకవర్గ అధ్యక్షునిగా ఆర్థికరంగంలో అత్యంత అనుభవం ఉన్న బంగా తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకునేందుకు ఇదొక వేదిక అవుతుందనే చెప్పాలి. జనరల్ అట్లాంటిక్ కంపెనీ వైస్‌ఛైర్మన్‌గా కొనసాగుతున్న బంగా మాస్టర్‌కార్డ్ సిఇఒగా ప్రపంచం దృష్టిలో పడ్డారు. ఐదేళ్ల క్రితమే భారతప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. మూడు దశాబ్దాలపాటు బహుళజాతి సంస్థలను నడిపించిన బంగాకు ఆర్థికరంగపరంగా విశేష అనుభవం ఉంది. నెస్లే, సిటీ గ్రూప్ వంటి అంతర్జాతీయ సంస్థలను నడిపించిన సామర్థ్యం ఉంది. ఈ నమ్మకంతోనే అమెరికా అధ్యక్షుడు స్వయంగా బైడెన్‌పేరును



అజయ్‌పాల్‌సింగ్ బంగా

పరిగణనలోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ మార్పుల అంశంతోసహా ప్రపంచం ముందున్న ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని అంతర్జాతీయ ఆర్థికసంస్థను బంగా ముందుకు నడిపించగలరన్న విశ్వాసం అమెరికా పాలకుల్లో ఉంది. మాస్టర్‌కార్డు, జనరల్ అట్లాంటిక్ వంటి సంస్థల్లో పనిచేసిన బంగా వాతావరణ మార్పులను అధిగమించడం, హరిత పరివర్తనను శక్తివంతం చేయడంలో ప్రైవేటు మూలధనాన్ని సమీకరించేందుకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారని, ఇవే ప్రపంచ బ్యాంకులో రానున్న కాలంలో అతడి సామర్థ్యం నిరూపించగలవని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అలాగే ప్రపంచ బ్యాంకులో నామినీలుగా మహిళలను కూడా ప్రోత్సహించేందుకు ప్రస్తుత పాలకవర్గం కసరత్తులు చేస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి జన్నెట్ యల్లెన్ గతంలో ఆదేశ సెంట్రల్ బ్యాంకు ఫెడ్ రిజర్వు ఛైర్మన్‌గా కూడా వ్యవహరించారు. ఆమె సైతం బంగా నియామకాన్ని సమర్థించారు. అమెరికా పౌరుడైన బంగా తన వృత్తి నైపుణ్యంతో ఎదిగినందున ప్రస్తుత సవాళ్లకు అనుగుణంగా పనిచేయగలరన్న నమ్మకం వ్యక్తం చేసారు. అయితే బ్యాంకు అధ్యక్షుడిగా ఎవరు ముందుకు వచ్చినా అల్పాదాయ దేశాల ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చగలిగే వారయి ఉండాలని అల్ప, మధ్యాదాయ దేశాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని చాలా దేశాలు రుణభారంతో సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఈ జాబితాలో ముందు పాకిస్థాన్, శ్రీలంక వంటి దేశాలు ఎక్కువ ఉన్నాయి. ఈ దిశగా కొత్త అధ్యక్షుడు పని చేయాలని ఆదేశాలు నమ్మకంతో ఉన్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు పదవి నుంచి ముందే దిపోవడానికి కారణాలు కూడా ఆలోచింపచేసేవిగా ఉన్నాయి. వాతావరణ మార్పులను పరిష్కరించడం కోసం బ్యాంక్ వనరులకు సరైన దిశానిర్దేశం చేయలేకపోయారని ఆ రంగంలో ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మల్పాస్ నెమ్మదించారని వైట్‌హౌస్ భావించింది. శిలాజ ఇంధనాలు వాతా వరణ మార్పులపై ప్రభావం చూపిస్తున్నాయో లేదో కూడా తనకు తెలిదని డేవిడ్ మల్పాస్ చేసిన వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలంగా మారాయి. ఆయనను శ్వేతసౌధం బహిరంగంగానే మందలించింది. ఆపై డేవిడ్ మల్పాస్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పారు. అదీ కాకుండా మల్పాస్ ను గత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేసారు. సహజంగానే రాజకీయ వ్యూహాల చట్రంలో ఇలాంటి ప్రముఖులకు ప్రతికూలత ఎక్కువ ఎదురవుతుంది. లోటుపాట్లను ఎత్తిచూపి స్థానభ్రంశం చేసేందుకు ఇవే దోహదం చేస్తాయి. ఆదిశగానే ఇపుడు డేవిడ్ మల్పాస్ ఏడాదిన్నర పదవీకాలం ఉండగానే తాను దిగిపోతున్నట్లు ప్రకటించారంటే శ్వేతసౌధం ఒత్తిడి లేకపోలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో భారతీయులు ప్రకాశిస్తున్న విధంగానే ఇపుడు ప్రపంచ బ్యాంకును కూడా నడిపించే సామర్థ్యం ఒక ప్రవాస భారతీయుడికి లభించడంలో ఎలాంటి సందేహంలేదు. ●

---

# మానవ అంతరంగంలో అపశ్రుతులు- ఒక విశ్లేషణ

**సుంకవల్లి సత్తిరాజు**

ఎన్నో కోరికల చుట్టూ మానవ జీవితం అనునిత్యం పరిభ్రమిస్తున్నది. ఈ కోరికల సాధనలో కొంత మంది సఫలీకృతులై ఆనందంగా జీవించే అరుదైన అవకాశాలు కలగవచ్చు. అయితే ఎలాంటి ఆశలు లేకుండా ఇతరుల కోసమే తమ జీవితమన్నట్లు అలాంటి జీవితంలోనే ఆనందాన్ని అన్వేషించుకుని బతికే వారెంతో మంది ఉన్నారు. ఎంతో మంది తమ జీవితాలను సమస్తం త్యాగం చేసి, తుదకు ఆర్థికంగాను, ఆరోగ్యపరంగాను కష్టాలు ఎదురైతే ఎవరి వద్దా ఆసరా దొరకక, భద్రత లేక, అప్పటివరకు ఎవరికోసమైతే తమ జీవితాలను పణంగా పెట్టి, సర్వసుఖాలను త్యజించారో, వారంతా తప్పించుకు తిరిగే ధోరణి కనబరిస్తే సలహాలతో సరిపెడితే అవసరం లేనది వదిలేస్తే, ఆ పరిస్థితుల్లో బాధిత హృదయాల్లో చెలరేగే మానసిక సంఘర్షణ ఒక్కసారి ఊహించుకోవాలి. ఆ పరిస్థితి ఎంత భయానకమైన క్రుంగుబాటుకు కారణమవుతుందో వర్ణింప నలవికాదు. జీవించడానికి ఎలాంటి ఆధారం లేక, ఒంటరితనం ఆవహించి, చివరికి తినడానికి తిండిపెట్టే వారే కరవైతే చేసిన త్యాగాలు, బరువైతే దిక్కుతోచని ధైన్యస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు ఉచితసలహాలు, ఖాళీ కంచాలు కడుపు నింపగలవా?తమ త్యాగాలు అర్థం లేనివై, తమ తలరాతలు తిరగబడి, తామునెత్తికెక్కించుకున్న వారే గతం మరిచి నరకానికి నిచ్చెనవేస్తుంటే, అలాంటి పరిస్థితులను తట్టుకోలేక, వారిలో చెలరేగిన మానసిక సంక్షోభం, సంఘర్షణ అల్లకల్లోల సాగరంలో చెలరేగిన బలమైన తుఫానులా మనసును ఆవహిస్తే కన్నీటి అలలు కకావికలం చేస్తుంటే, తట్టుకోలేక, ఏమాత్రం జీవించే మార్గం లేక, అనివార్యమైన పరిస్థితుల్లో తనువు చాలించే ఒక తీవ్రమైన మానసిక దౌర్బల్యం ఆత్మహత్య రూపంలో బహిర్గతం కావడం నడుస్తున్న చరిత్రలో జరుగుతున్న ఒక అవాంఛనీయ పరిణామం. నిరాశానిస్పృహలు నింగినంటిన తరుణంలో ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కూడా బరువైన సమయంలో బలవంతంగా అంతిమ శ్వాస వదిలే అత్యంత మానసిక దుర్బలమైన స్థితి దాపురించి, ఊపిరి వదిలేయడానికి సాహసించడం వంటి అనేక సంఘటనలు నేటి సమాజంలో చూస్తున్నాం. ఎన్నో కారణాలు ఎంతోమంది జీవితాలను బలితీసుకుంటున్నాయి. సునాయాసంగా ఊపిరి తీసుకునే సంఘటనలు ఏర్పడుతున్నాయి. ఆర్థిక బాధలతో కొందరు, ఆకలి బాధలతో కొందరు అవమానభారంతో మరికొందరు, ఆత్మాభిమానంతో ఇంకొందరు, వయోభారంతో, అనారోగ్య కారణాలతో మరికొందరు ఆత్మహత్యలవైపు మళ్లింపబడుతున్నారు. ఎవరెన్ని ఉపన్యాసాలిచ్చినా కృత్రిమ కన్నీళ్లు కార్చినా, ఆత్మహత్యల పరంపర అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. భరింపశక్యం కాని మనో క్లేశాలు సంభ వించడం వలనో, జీవించడానికున్న అన్నిమార్గాలు మూతబడి, ఎలాంటి సహాయం అందని అత్యంత దయ నీయమైన పరిస్థితులు ఏర్పడడం వలనో, క్షణికావేశం వలనో అర్థాంతరంగా తుదిశ్వాస విడిచే తీవ్రమైన మాన సిక రుగ్మతను క్లుప్తంగా ఆత్మహత్య అని నిర్వచించ వచ్చు. ప్రతీ మనిషి జీవితంలో ఎన్నో సంఘటనలు జరు గుతుంటాయి. జీవితమంటే సుఖదుఃఖాల సమ్మేళనం. కష్టాలు కన్నీళ్లు, మన వెంటే నీడలా అనుసరిస్తాయి. ఆనందం, విషాదం అన్నీ మన శరీరంలో ప్రాణమున్నం తవరకే. మనమున్నంతవరకే ఈ ఆవేదనలు, ఆక్రందనలు. ప్రాణం పోయిన తర్వాత ఏంజరుగుతుందో ఎవరికీ అంతుబట్టని వింత రహస్యం. మనశరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేసినంతవరకే మన వీరత్వం. ఒక్కసారి మన ఆరోగ్యం దెబ్బతిని, మంచానికి పరిమితమైన నాడు అప్పటి వరకు మనం అనుభవించిన భోగభాగ్యాలు కల మాదిరిగా కనుమరుగు కాక తప్పవు. బతికున్నంత కాలం ఈర్ష్యాద్వేషాలతో, ధనమదంతో, అహంకారంతో ఆధిక్యతా భావజాలంతో విర్రవీగిన గొంతులన్నీ మూగబోక తప్పవు. చేసిన మోసాలకు,ఘోరాలకు, తప్పిదాలకు ప్రాయశ్చిత్తం చెల్లించక తప్పదు. ఆకాశ హర్మ్యాల్లో విహరించినా, పట్టుపరుపులపై పవళించినా, పూరి గుడిసెలో కటిక నేలపై పరుండినా, పంచభక్ష్య పరమాన్నాలు భుజించినా, నోట్లకట్టల మధ్య,బంగారు ఆభరణాల మధ్య ఆడంబరంగా, దర్పంగా జీవించినా చివరకు మిగిలేది శూన్యం. ఎలా పుట్టామో అలాగే కన్నుమూయక తప్పదు. బతికున్నంత వరకు మన సంపదను చూసి, కాకుల్లా మూగిన వారంతా శవం పక్కన క్షణమైనా నిలవజాలరు. అందుకే మన జీవితాన్ని గురించి అంతరంగ మథనం సాగాలి.



ఎందుకు జన్మించామో ఆ జన్మకు సార్థకత ఎలా సమకూరుతుందో, ఒక్కసారి ఆలోచించుకోవాలి. విజ్ఞానం పెరిగింది. సౌకర్యాలు పెరిగాయి. విలాసవంతమైన జీవితం మానవ జీవితాలను మలుపు తిప్పింది. వైద్యసదుపాయాలు పెరిగాయి. సగటుమానవ ఆయుఃప్రమాణం పెరిగిందని భ్రమిస్తున్నాం. విలాసవంతమైన జీవితం గడుపుతున్నాం అనే భ్రమలో మనమున్నాం. కాని విలాసాలతో పాటుగా వికటించిన ఆరోగ్యం గురించి మరచిపోతున్నాం. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. రోగాలకు సగటు జీవుల జీవితాలు తలకిందులైపోతున్నాయి. విలాసవంతమైన జీవితం గడుపుతూ కరెన్సీ పాన్పులమీద శయనిస్తూ, అదే జీవితమని భ్రమించడం తాత్కాలికం. పలు రోగాలతో ప్రతినిత్యం చస్తూ బతుకుతూ, బతుకు జీవుడా అనుకుంటూ జీవశ్చవాల్లా బతుకీడ్చడం కంటే నరకం మరొకటుండదు. ప్రతినిత్యం బతుకు కోసం పోరాటమే.ఏదో సాధించాలని ఆరాటమే.తినడానికి తిండి లేక ఆకలితో అలమటించే జనం కొందరు. అన్నీ ఉన్నా తినలేని అసహాయ పరిస్థితుల్లో మరికొందరు. ఎన్నిపోరాటాలు చేసినా తలకిందులుగా తపస్సు చేసినా 50 ఏళ్లకంటే ఎక్కువగా ఆరోగ్యంగా జీవించలేని దుస్థితి ఏర్పడింది. అంతకంటే పైబడి జీవించినా, అనా రోగ్య పీడితులుగా కాలం వెళ్లబుచ్చాలి.ఆరోగ్యం కోసం ఎంత తపించినా కాలుష్య కారకాల మధ్య జీవించడం, కల్తీ పదార్థాలు భుజించడం వంటి పలు కారణాల వలన మానవ ఆయుః ప్రమాణం హారతి కర్పూరంలా హరించుకుపోతు న్నది. ఈ మాత్రం జీవితానికి ఇతరులను వేధిం చుకుతినడం ఎందుకు? పీడించుకుతిని, జీవించ డమెందుకు?గాలిలో దీపాల్లా ఎప్పుడు ఆరిపో తామో తెలియని భద్రత లేని బతుకుల కోసం ఇంతటి స్వార్థం ఎందుకు? డబ్బు సంపాదన పేరుతో ఇతరుల పొట్ట కొట్టడం దేనికి? అహంకారంతో విర్రవిగి, అసూయతో చెలరేగి ఇతరుల జీవితాలను శాసించి వారి స్వేచ్ఛను హరించి, మనోవేదనకు గురిచేసి, ఆత్మహత్యలవైపు పురిగొల్పడం దేనికి సంకేతం? మనిషిలో మానవత్వం నశించిపోవడం వల్ల, మంచి చెడుల మధ్య విచక్షణ గుర్తించకపోవడం వల్ల ఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. సమాజంలో చోటు చేసుకుంటున్న పలు కారణాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక,ఆరోగ్య సమస్యలు, ఇతరులు పెట్టే క్షోభ ఆత్మహత్యలకు దోహదం చేస్తున్నాయి. కొంత మంది ప్రేమల పేరుతో తీవ్రంగా వంచించబడి మనోవ్యాకులతకు గురవుతున్నారు. అమాయకులను ప్రేమపాశంలో బంధించి చల్లగా జారుకుంటూ, తప్పించుకునే వారిని చూస్తున్నాం. ఎన్నో ప్రేమ బంధాలు కృత్రిమ ప్రేమ బంధాలని తెలుసుకుని, మనసు వికలమై, తీరని ఆవేదనతో తల్లడిల్లిన హృదయాలకు నచ్చచెప్పుకునే స్థాయి దాటిపోయి, భరించలేని హృదయ భారంతో ఆత్మహత్యలకుపాల్పడుతున్న వారెందరో? ఆయువు తీరకుండానే అర్థాంతరంగా ఊపిరి తీసుకునే పరిస్థితులు ఎందుకు దాపురిస్తున్నాయి? మనిషికి మనిషి ఎందుకు బరువైపోతున్నాడు? మానవత్వం ఎందుకు కరవైపోతున్నది? ఆర్థిక సంబంధాలకు తప్ప మానవ సంబంధాలకు విలువ లేకుండాపోతున్నది. బతికున్నంత కాలం మనిషిని వేధించుకు తిని, అందులోనే పైశాచికానందంపొందుతూ విగత జీవిగా మారిన తర్వాత బతకడం చేతగాకపోయాడంటూ పోయిన వ్యక్తులపై కూడా రాళ్లేసే రాక్షసత్వం ప్రబలిపోయింది. ఆర్థికపరమైన వేధింపులు, మానసిక పరమైన ఒత్తిళ్లు, జీవించలేని దుర్భర పరిస్థితుల నేపథ్యంలో ఆత్మహత్యలకు ఒడిగట్టే అసహాయుల ఆవేదనలు వినాలి. ఆత్మహత్యలపై అన్ని కోణాల్లో కూలంకషమైన అధ్యయనం జరగాలి.అర్థవంతమైన జీవితాలను అర్థాంతరంగా ముగించాలని ఏ వ్యక్తి కోరుకోడు. బతుకు బరువై, భద్రత కరవై, జీవించడానికి కడవరకూ పోరాటం చేసే గత్యంతరం లేని పరిస్థితుల్లో తనువు చాలించాలని నిర్ణయించుకునే నిస్సహాయ వ్యక్తుల గురించి కూలంకుషంగా తెలుసుకోవాలి. వారి అంతరంగంలో చెలరేగిన అపశృతులను, అల్లకల్లోల పరిస్థితులను అర్థం చేసుకుని,అండగా నిలబడితే ఆత్మహత్యలను నివారించడం సాధ్యపడుతుంది. ఎలాంటి భద్రత, భరోసా కల్పించకుండా మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించడం వలన ప్రయోజనం శూన్యం. కాలే కడుపుకు అన్నంకావాలి కానీ ఉచిత సలహాల వలన కడుపు నిండదు. అలాగే బరువెక్కిన హృదయాలకు స్వాంతన కావాలి. ఆత్మహత్యలకు గల కారణాలపై కూలంకషంగా అధ్యయనం జరగాలి. ప్రాణం చాలావిలువైనది. అలాంటి ప్రాణాలను అతి సునాయాసంగా త్యజించడం దేనికి సంకేతం? ఇకనైనా మారాలి. ఇతరుల ప్రాణాలను ఆత్మహత్యల రూపంలో బలిగొంటున్న వారి నైజంమారాలి. మానవీయ కోణంలో ఆలోచించి ఆత్మహత్యల నిరోధానికి కుటుంబాలు, సమాజం, ప్రభుత్వాలు ధీటైన పరిష్కార మార్గాలు అన్వేషించవలసిన అవసరం ఏర్పడింది. ●

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# సమస్యలను పరిష్కరించాలి

- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు నిలదీత



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) :** గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు నిలదీశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారే సుధ అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీరాంపురం సర్పంచి రావి రమేష్ సమస్యలను అధికారుల దృష్టికి

- తరువాయి 6లో..



# గృహ సారథులు కన్వీనర్లకు దిశానిర్దేశం

- కష్టపడి పనిచేసి సీఎం జగన్ ఆశయం నెరవేర్చాలి
- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**రాజమహేంద్రవరం (మండపేట) ప్రభాతవార్త బ్యూరో :**

ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి సచివాలయ వ్యవస్థతో పాటు గృహ సారథులు సచివాలయ కన్వీనర్ వ్యవస్థను తీసుకొచ్చారని శాసన మండలి సభ్యుడు తోట త్రిమూర్తులు అన్నారు. శనివారం ద్వారపూడి అయ్యప్ప స్వామి గుడి సమీపంలో ఉన్న ఫంక్షన్ హాలులో గృహ సారథులు సచివాలయ కన్వీనర్ల సమావేశం జరిగింది. ద్వారపూడి కేశవరం జెడ్ మేడపాడు గ్రామాల నూతన గృహ సారథులు సచివాలయ కన్వీనర్ల సమావేశానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిస్తే పాలనలో మరింత పారదర్శకత తీసుకురావడానికి గృహ సారథులు సచివాలయ కన్వీనర్ వ్యవస్థ దోహద పడుతుందన్నారు.

- మిగతా 6 లో..

# గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కృషి..

▶▶ మంత్రి విశ్వరూప్



**అల్లవరం, పిబ్రవరి 25, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామీణ రోడ్లు అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. అల్లవరం మండలంలోని సామంతకుర్రు గ్రామంలో చేపట్టిన రోడ్డు పనలును మంత్రి విశ్వరూప్ పరిశీలించారు. రూ.3.98 కోట్లుతో నిర్మిస్తున్న సామంతకుర్రు - వాసాలతిప్ప బీటీ రోడ్డు పనులను మంత్రి విశ్వరూప్ పరిశీలించి త్వరితగతిన రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.

▶▶ తరువాయి 6లో..



# ప్రజా సమస్యలపై జనసేన పార్టీ నిరంతరం పోరాటం

**పంతం నానాజీ**

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో పాతుకుపోయిన ప్రజా సమస్యలపై జనసేన పార్టీ నిరంతరం పోరాటం చేస్తూ ఉంటుందని రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పంతం నానాజీ పేర్కొన్నారు . రూరల్ మండలం వాకలపూడి గ్రామం వినాయక నగర్, రామకృష్ణ నగర్ కోలనీ లో శనివారం జనసేన పార్టీ నాయకులు పేదిరెడ్ల ప్రసాద రావు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో మహిళలు, పెద్దలు, యువత జనసేన పార్టీలో చేరారు. పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి వచ్చామని తెలిపారు. అనంతరం కాలనీలో పంతం నానాజీ పర్యటించారు డ్రైనేజీ, మంచినీటి సమస్య కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. కాలనీలో ఉన్న సామాజిక స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా పిఎసి సభ్యులు నానాజీ మాట్లాడుతూ ఆత్మహత్య లు చేసుకున్న రైతు కుటుంబాలకు చేయూత అందించిన ఘనత జనసేన పార్టీ కే దక్కుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్థానిక 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ పక్షాన నిలిచి పవన్ కళ్యాణ్ కు మద్దతు ఇవ్వాలని కోరారు.

▶▶ తరువాయి 6లో..



# ఎరువులు దుకాణాలపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు..

**రెండు షాపుల పై 6ఏ కేసులు నమోదు..**

**రాజమహేంద్రవరం, పిబ్రవరి 25, ప్రభాత వార్త బ్యూరో:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు ఎరువుల దుకాణాలపై శనివారం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేశారు. విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ డా. ఎస్. బి. బాగ్చి ఆదేశాల మేరకు ఎస్పీ పి.వి.రవి కుమార్ ఆద్వర్యంలో విజిలెన్స్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజి అధికారులతో కలిసి సంయుక్తముగా కాకినాడ,

▶▶ తరువాయి 6లో..

# కోరుకొండ ప్రధాన కేంద్రంలో ప్రయాణ ఆటంకాలు





**కోరుకొండ ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)** కోరుకొండ మండల ప్రధాన కేంద్రం బస్టాండ్ సమీపం నుండి మార్కెట్ మీదుగా ప్రయాణం చేయాలంటే నానా అవస్థలు పడవలసిందే. స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆర్చి నుండి లోపలికి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఆనుకొని షాపులు ఉండడంతో షాపుల్లో క్రయ విక్రయాలుజరుపుకునేందుకు వచ్చిన ప్రజలు, షాపులకు సామాన్లు తెచ్చిన వాహనాలు, షాపుల ముందు పెట్టడంతో రోడ్డుఇరుకుగాతయారవుతుంది. అదే మార్గం నుండి ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు, కాలేజీ బస్సులు, గడ్డి ట్రాక్టర్లు, ఊక లారీలు, క్వారీ లారీలు, మట్టి లారీలు, ప్రొక్లెన్లు, ట్రాక్టర్లు, ఇవే కాకుండా రోడ్డుపైనే పశువులు గుంపులుగా చేరి ఉండటంతో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేవారు, ప్రయాణికులు ప్రమాదాలకు గురై, నానాఅవస్తలు పడాల్సి వస్తుంది. ఈ రోడ్డులో భారీ వాహనాలను, గడ్డి ట్రాక్టర్లు, ఊకలారీలు,క్వారీలారీలను జన సంచారం ఉన్న సమయాల్లో తిరగకుండా నిలుపుదల చేయాలని పలువురు వాపోతున్నారు. భారీ వాహనాలను నిర్మూలించి, వాటిని వేరే మార్గాల ద్వారా వెళ్లే విధంగా సంబంధిత పోలీస్, ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలి.

- మిగతా 6లో..



# చెరువు ఆక్రమణదారుల పై చర్యలకు సిపార్సులు

- పత్రికా కథనం లకు స్పందించిన అధికారులు
- కృతజ్ఞతలు తెలిపిన మీడియా

6 లో..

# పిఠాపురం మున్సిపాల్టీలో అవినీతి దుమారం..

- నేనే ఒకరికి రూ.65 వేలు ఇచ్చా..
- అందరి లెక్కలు తేలుస్తా
- కౌన్సిల్ సమావేశం సాక్షిగా మున్సిపల్ డీఈ ఆరోపణలతో కలవరం



**పిఠాపురం,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** పిఠాపురం మున్సిపాల్టీలో అవినీతి దుమారం రేగింది. మున్సిపాల్టీలో కౌన్సిల్ సమావేశం సాక్షిగా మున్సిపల్ డీఈ భవానీ శంకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పట్టణంలో పాత స్క్రాబ్ వేలం పాట వ్యవహారం ఎవరిని అడిగి చేశారని, ఇందులో అధికారులు ఎంత తీసుకున్నారని కౌన్సిలర్లు నిలదీశారు. దీంతో

▶▶ తరువాయి 6లో..

# ప్రభుత్వ ఆశయానికి తూట్లు

- ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపయోగంగా వాటర్ ఫిల్టర్స్
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు..



**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 25,( ప్రభాతవార్త):** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ఆశయానికి విద్యాశాఖ అధికారులే తూట్లు పొడుస్తున్నారు. అందుకు నిలువెత్తు సాక్ష్యం నాడు- నేడు పథకం ద్వారా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం సమకూర్చిన లక్షలాది రూపాయల విలువ చేసే భారీ వాటర్ ఫిల్టర్స్ నిరుపయోగంగా కనిపించడమే

- మిగతా 6లో..



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని ఇస్తాయి

**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 25,ప్రభాత వార్త:** క్రీడలు శారీరక దురదత్వాన్ని పెంచడంతోపాటు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు.రామేశ్వరం గ్రామములో కాలనీ అగ్రహారం యూత్ ఏర్పాటుచేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్,ఎంపిపి వీరా మల్లిబాబు,సర్పంచ్ కట్టా ఉమామహేశ్వర రావు,జెడ్పీటీసీ అన్నపూర్ణ,నాయకులు కుసుమ చంద్రశేఖర్,వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యార్థి మృతి



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త) :** పాఠశాల భవనం పై విద్యార్థి ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కు క్రవారం పై నుండి పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది.మండలంలోని ఉప్పాడ శివారు కొత్తపట్నానికి చెందిన మైల భూలోకం కుమారుడు మహేంద్ర(12) కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. రెండు రోజులుగా అనారోగ్యంతో ఉండడంతో పాఠశాలకు వెళ్లలేదు. సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం పై ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కిందకి పడిపోయాడు. గాయపడిన మహేంద్రను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. దీనిపై కొత్తపల్లి పోలీసులను వివరణ కోరగా తమకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

## గృహ సారథులు కన్వీనర్లకు దిశానిర్దేశం

మొదటి పేజీ తరువాయి

వలంటీర్లను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. గతంలో పనుల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి వచ్చాక ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే వచ్చి చేరుతున్నాయన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ప్రజలకు చేరువ కావాలని, ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం నెరవేర్చాలని పిలుపు ఇచ్చారు. అనంతరం వారి బాధ్యతలు, విధులు గుర్చి గృహసారధులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రనేతలు కర్రి పాపారాయుడు, రెడ్డి రాజబాబు, దూలం వెంకన్నబాబు తదితరులు మాట్లాడుతూ గృహసారథులు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కుడిపూడి భవాని, ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, సర్పంచులు ఈతకోట కిన్నెర, బూరిగ ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్లు అభివృద్ధికి కృషి..

గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పంచాయతీ భవనాన్ని మంత్రి పరిశీలించారు. రూ.5 లక్షల ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులను కేటాయించి పంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నక్కా దానలక్ష్మి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. బాధిత కుటుంబాన్ని ప్ర భుత్వపరంగా కూడా ఆదుకుంటామని మంత్రి విశ్వరూప్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, సర్పంచ్ సుందరనీడి సాయిబాబు, ఎంపీటీసీ కర్రి శ్రీను, తిక్కా ప్రసాద్, మెరికెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జనసేన పార్టీ నిరంతరం పోరాటం

ఈ కార్యక్రమంలో సలాది శీను బాబు,గురునాథ్, వెంకటేశ్వరరావు, వల్లి ,సుగుణ రమణమ్మ, వరలక్ష్మి, జ్యోతి ప్రసాదు, మహేంద్ర ,రాజబాబు, నరేష్, రంగారావు ,వెంకటేష్ అధిక సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చెరువు ఆక్రమణదారుల పై చర్యలకు సిఫార్సులు

**బిక్కవోలు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం కెనాల్ రోడ్ ఆనుకుని ఉన్న రామరాజు చెరువు ఆక్రమణకు గురి కావడంతో పాటు ఆర్ అండ్ బి స్థలం కూడా ఆక్రమణకు గురవుతుందంటూ పత్రిక లలో వార్తలు ప్రచురించడం విధితమే దానికి సంబంధించి ఆక్రమణదారుల్లో ఒకరైన సబ్బెళ్ళ లక్ష్మీనారాయణ రెడ్డి విలేకరులను వ్యంగ్యంగా మాట్లాడుతూ మా ఊరి వార్తలు వెయ్యొద్దు అంటూ హెచ్చరించిన అతనిపై మరియు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదుకు స్పందిస్తూ మండల అభివృద్ధి అధికారి వారు పంచాయతీ కార్యదర్శి కి చర్య నిమిత్తం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మండల తహసీల్దార్ వారు పెద్దాపురం ఇరిగేషన్ అధికారులకు, ఆర్ అండ్ బి అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచిస్తూ లేఖను పంపించడం జరిగింది దాని తాలూకా పత్రాలను బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ వారికి అందించారు ఈ సందర్భంగా మీడియా అధ్యక్షుడు ఎం.వి.వి.ఎస్.ఎన్. రెడ్డి మాట్లాడుతూ ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి ఉన్నత అధికారులకు లేఖ రూపంలో సమాచారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా వెంటనే స్పందించి అధికారులు ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూములను కాపాడతారని ఆశిస్తున్నామన్నారు.

## ఏపీఆర్ కళాశాల విద్యార్థినులకు
# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ ఆర్ విజయ మోహన్ రావు అధ్యక్షతన రాజవొమ్మంగి ఎస్ ఐ తోర్లపాటి గోపినరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశంపై సచివాలయ మహిళా కానిస్టేబుల్ విజయకుమారి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మగవారు ఆడవారితో ఏవిధంగా ఎలా ప్రవర్తించాలనే అంశంపై విజయకుమారి వివరించారు. ఫోక్సో చట్టంపై ఎస్ ఐ గోపి నరేంద్రప్రసాద్ అవగాహన కల్పించారు. మైనర్ బాలికలు జరిగే నేరాలపై పరిశీలన జరిపిన పిదప ఫోక్సో చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తోర్లపాటి గోపి నరేంద్ర ప్రసాద్, ఏఎస్ఐ చిన్నబ్బాయిరెడ్డి ప్రిన్సిపాల్ విజయ్ మోహన్ రావు , వైస్ ప్రిన్సిపాల్ సంతోషికుమారి, పాల్గొన్నారు. అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలోప్రధానోపాధ్యాయురాలు కొప్పు విక్టోరియా ప్రమీలారాణి అధ్యక్షతన జడ్డంగి ఎస్ఐ కె షరీఫ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై మహిళా కానిస్టేబుల్ ఎం శివరామలింగేశ్వరి అవగాహన కల్పించారు. పోక్సో చట్టంపై ఎస్సై వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

## కోరుకొండ ప్రధాన కేంద్రంలో ప్రయాణ ఆటంకాలు





ఇదిలా ఉండగారోడ్డుకి ఇరువైపులా ఒక్కొక్క ప్రధానషాపు కాకుండా..దాని ముందుఒక షాపు, దాని ముందు ఇంకొక షాపు, రోజువారీ దైలకుఇన్నూరోడ్డుపైకిషాపుల నుపెంచుకొన్నారు. దానితో ట్రాఫిక్ అంతరాయం ఉదయం, సాయంత్రం, ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ రోడ్డు నుండి వచ్చిన వాహనాలు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిలో కలుస్తాయి.రాజమహేంద్రవరం నుండి గోకవరం వెళ్లే జాతీయ రహదారి ఇక్కడే ప్రధాన కూడలి కావడంతో ఈ సమస్య సాయంత్రం అయితే మరీ ఎక్కువగా ఉంటుంది.ఈ సమస్య పరిష్కారానికై ప్రస్తుత ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి భక్తులు ఇబ్బందులు పడకుండా వెళ్లే విధంగా రోడ్డు విస్తరణ చేసేందుకు గతంలో చర్యలు తీసుకున్నారు. కాని రోడ్డు విస్తరణ మార్కింగ్ వేసిన తర్వాత నిలిచిపోవడానికి కారణాలేమిటో తెలియడం లేదని పలువురు అంటున్నారు. ఈ సమస్య ఎప్పటికి,ఎవరు తీరుస్తారో అని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎరువులు దుకాణాలపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు..

తూర్పు గోదావరి, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో ఎరువుల దుకాణాలపై ఈ ఆకస్మిక దాడులు నిర్వహించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో మామిడికుదురు గ్రామంలోని జయలక్ష్మి ఎరువుల దుకాణాంను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు అక్కడ నిల్వల్లో స్వల్ప వ్యత్యాసములు వున్నందున అదేవిధంగా గరిష్ట అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరకు అమ్మడం గుర్తించారు. మండల వ్యవసాయ అధికారి ద్వారా షాపు పై 6-ఎ క్రింద కేసు నమోదు చేసి రూ. 8,98,923 విలువ గల సుమారు 51.04 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. ఇదే షాపులో భారత్ యూరియాను గరిష్ట అమ్మకపు ధర రూ.266.50 వుండగా రూ. 290 అమ్మకం చేయడాన్ని గుర్తించిన లీగల్ మెట్రాలజి అధికారులు మరో కేసు నమోదు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని గోకవరం గ్రామంలోని అనంత అగ్రో ఏజెన్సీస్ ఎరువుల దుకాణంను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు షాపు నందు ఎరువులను గరిష్ట అమ్మకపు ధర కన్నా ఎక్కువ ధరకు అమ్మడాన్ని గుర్తించారు. మండల వ్యవసాయ అధికారి ద్వారా సుమారు రూ. 86,879 విలువ గల 14.67 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. ఇదే షాపులో భారత్ యూరియాను గరిష్ట అమ్మకపు ధర రూ. 266.50వుండగా రూ. 280కు అమ్మడాన్ని గుర్తించిన లీగల్ మెట్రాలజి అధికారులు మరో కేసు నమోదు చేశారు. కాకినాడ జిల్లాలోని కరప గ్రామంలో శ్రీ కార్తికేయ ఏజెన్సీస్ ఎరువుల దుకాణంను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. షాపులో అన్ని వివరాలు సరిగా ఉన్నాయని నిర్ధారించారు. ఈ తనిఖీలలో డి.ఎస్.పి ముత్యాలు నాయుడు, కార్యాలయ ఇన్స్పెక్టర్లు సత్యకిషోర్, శ్రీనివాసరెడ్డి, రమేష్, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, తహశీల్దార్ విజయకుమార్, జియాలజిస్ట్ లక్ష్మినారాయణ, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## పిఠాపురం మున్సిపాల్టీలో అవినీతి దుమారం..

కోపాద్రేకుడైన డీఈ భవాని శంకర్, ఎవరు ఎంత తీసుకున్నారో త్వరలో తేలుస్తా.. ఓ వ్యక్తికి నేనే స్వయంగా 65 వేలు ఇచ్చా.. అన్ని ప్రెస్ మీట్ పెట్టి చెబుతా అంటూ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. మీ వద్ద డబ్బులు తీసుకున్న వ్యక్తి పేరు చెప్పండంటూ వైసీపీ కౌన్సిలర్లు పట్టుబట్టారు. దీంతో వైసీపీ కౌన్సిలర్లకు, డీఈకి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఎవరికి డబ్బులు ఇచ్చారో తేల్చాలని కౌన్సిలర్లు మరింతగా పట్టుబట్టడంతో డీఈ అందరి జాతకాలు బయటకొస్తాయి. ఉద్యోగులంటే ఆషా మాషీగా ఉందా..భయపెట్టాలని చూస్తారా..ఇక్కడెవరు భయపడిలేరు. ఛైర్మన్ ఛాంబర్లోకి వస్తే ఎవరికి ఎంతిచ్చామో చెబుతానంటూ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేయడంతో అంతా కంగుతిన్నారు. ఇదిలా ఉండగా పిఠాపురం పట్టణంలో మున్సిపాల్టీ ట్రాక్టర్లు, ఇంజన్లతోపాటు, ఇతర ఐరన్ స్క్రాప్ విషయంలో భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో కొంత మంది వైసీపీ కౌన్సిలర్లు తమను డిమాండ్ చేసి డబ్బులు తీసుకున్నారని డీఈ ఆరోపించడం ఇపుడు సంచలనంగా మారింది.

**ఏం జరుగుతోంది..!**

పిఠాపురం మున్సిపాల్టీలో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు 24 మంది వరకూ ఉన్నారు. ఇక్కడ వైసీపీకి చెందిన గండేపల్లిసూర్యావతి ఛైర్పర్సన్. అయితే మొత్తం కౌన్సిల్ వ్యవహారాలన్ని ఆమె భర్త గండేపల్లి బాబి చూస్తారు. ఆయన కూడా కౌన్సిల్ లో కో-ఆప్షన్ మెంబర్గా కూడా ఉన్నారు. కొంత మంది వైసీపీకి చెందిన కౌన్సిలర్లు అధికారులను అభివృద్ది పనులు, వేలం పాటల వ్యవహారంలో తమకు అనుకూలంగా అధికారులు వ్యవహరించకపోతే బ్లాక్మెయిల్ చేస్తున్నట్లు తెలుస్తోంది. డీఈ భవాని శంకర్ కౌన్సిల్లో బహిరంగంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయి. పనిచేస్తే ఒకలా, చేయకపోతే ఒకలా అధికార పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక చివర వరకూ ఏలాగూ వచ్చింది. అందరి జాతకాలు తేలుస్తానంటూ డీఈ వ్యాఖ్యలు ఇప్పుడు సదరు వ్యక్తుల జాతకాలు ఎక్కడ బయటపడతాయోనన్న ఆందోళన మొదలైంది.ఇదిలా ఉంటే అసలు మున్సిపాల్టీలో పాత ఐరన్ స్క్రాప్ వ్యవహారం తమకు తెలియదని ఛైర్పర్సన్ వర్గం అంటోంది. ఎవరికి ఎవరు డబ్బులిచ్చారో తేలితే బాగుంటుందని చెబుతోంది. మొత్తం మీద పిఠాపురం కౌన్సిల్లో అవినీతి మాత్రం రచ్చ రచ్చగా మారింది. భవిష్యత్తులో ఇంకెన్ని విషయాలు బయటకొస్తాయోనేది చర్చనీయాంశమైంది.

## ప్రభుత్వ ఆశయానికి తూట్లు

మొదటి పేజీ తరువాయి

నిదర్శనం. లక్షలు విలువ చేసే వాటర్ ఫిల్టర్స్ ను గత రెండు సంవత్సరాలుగా పలు పాఠశాలల యాజమాన్యాలు మూలన పెట్టేసినా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వారి పనితీరు అర్థమవుతుంది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు కేంద్ర బిందువైన అమలాపురం మండలంలోనే ఇటువంటి పరిస్థితులు కనిపిస్తున్నాయంటే అధికారుల పర్యవేక్షణ స్పష్టంగా అర్థమవుతుంది. పూర్తి వివరాల్లో వెళితే... ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు- నేడు పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకము ద్వారా ప్రభుత్వ పాఠశాలలను నిర్మించేందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశారు. అందులో భాగంగానే నాడు నేడు పథకం ఫేజ్-1 ద్వారా అమలాపురం మండలంలో 38 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి 2020-21 సంవత్సరంలో కోట్లాది రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పించుకునేలా ఉత్తర్వులు జారీ చేసింది. పేరూరు, బండారులంక, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, పాలగుమ్మి, ఏ వేమవరం, వన్నెచింతలపూడి, సమనస గురుకుల పాఠశాలలతోపాటు పలు ఉన్నత పాఠశాలలకు అక్కడ పరిస్థితులను బట్టి నిధులు మంజూరు అయ్యాయి. ఒక్కొక్క పాఠశాలకు సుమారు రూ 40 లక్షలు పైబడి నిధులు విడుదలయ్యాయి. విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ నిధుల్లో ఒక్కొక్క ఉన్నత పాఠశాలకు రూ 5.80 లక్షలు విలువ చేసే భారీ వాటర్ ఫిల్టర్స్ సమకూర్చింది. ప్రభుత్వం సూచించిన కంపెనీయే వచ్చి వాటర్ ఫిల్టర్స్ బిగించేస్తే మనకే లాభం అనుకున్నారో ఏమోగాని వాటి పనితీరుపై పాఠశాలల యాజమాన్యాలు కాని, విద్యాశాఖ అధికారులుగాని అంతగా శ్రద్ధ చూపించలేదు.దాంతో వందలాది లీటర్ల నీటిని ఫిల్టర్ చేసి స్టోరేజ్ చేసుకునే భారీ వాటర్ ఫిల్టర్స్ ను మూలన పడేశారు. ఆ వాటర్ ఫిల్టర్స్ ను ఇనుప సామాన్ల తో బంధించి తాళాలు వేసేశారు. నాడు నేడు పథకం ఫేజ్-1 ద్వారా సమకూర్చిన భారీ వాటర్ ఫిల్టర్స్ ద్వారా నేటి వరకు విద్యార్థులు చుక్క మంచినీరు కూడా త్రాగలేదు. గత రెండు సంవత్సరాల నుండి ఆ వాటర్ ఫిల్టర్స్ మూలన పడి మూలుగుతున్నాయి తప్ప వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు ఇటు పాఠశాలల యాజమాన్యాలు గాని, అటు విద్యాశాఖ అధికారులు గాని ప్రయత్నాలు చెయ్యడం లేదు. జిల్లాకు కేంద్ర బిందువుగా ఉన్న అమలాపురంలోనే జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులు కూడా విధులు నిర్వర్తిస్తున్నారు. అయినా సరే అమలాపురం మండలంలో గల ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం సమకూర్చిన లక్షలాది రూపాయల విలువ చేసే భారీ వాటర్ ఫిల్టర్స్ విద్యార్థులకు ఉపయోగపడటం లేదు. దీంతో ప్రభుత్వ ఆశయానికి తూట్లు పడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా స్పందించి చేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని మూలనపడ్డ వాటర్ ఫిల్టర్స్ వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## కొండబాబు కుమార్తె వినూష మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన శాసనసభ్యులు



**అనపర్తి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** అనపర్తి జిబిఆర్ విద్య సంస్థల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) తృతీయ కుమార్తె కొవ్వూరి వినూష (గోమ) ఇటీవల స్వర్గస్తులైన కారణంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మరియు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా , అమ్మిరెడ్డి ఆయిల్స్ అధినేత సబ్బెళ్ల అమ్మిరెడ్డి , డి.ఆర్.కె రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ఇంచార్జి గా: మాజీమంత్రి గొల్లపల్లి



**మలికిపురం ఫిబ్రవరి 25 ప్రభాత వార్త :** మాదు గుల. ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు ఇంచార్జ్ గా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు గారిని నారా చంద్రబాబు నాయుడు గారు నియమించినట్లు గా మాజీమంత్రి గొల్లపల్లి తెలియజేసినారు. పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల సన్నాహక సమావేశాన్ని మాడుగుల లో ఫిబ్రవరి25, సాయంత్రం 7 గంటలకు నిర్వహిస్తాం అని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. గొల్లపల్లి వెంట రుద్రరాజు బంగార్రాజు, కట్టా భగవాన్ లు ఉన్నారు

## ఘనంగా దీప్తి కళాశాల వార్షికోత్సవం



**మలికిపురం,ఫిబ్రవరి 25,ప్రభాత వార్త:** మహిళలు అన్నిరంగా లలోను ముందుకు వెళ్లాలని ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సి హెచ్ నరసింహ రాజు అన్నారు. శనివారం మలికిపురం లోని శ్రీ దీప్తి మహిళా కళాశాల వార్షికోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలకు విద్య ఆయుధం లాగా పనిచేస్తుందని అన్నారు.విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డా. గేదెల రమేష్,డైరెక్టర్ డా. గేదెల వరలక్ష్మి,విజయవాడ మున్సిపల్ సహ కమిషనర్ ఎమ్ శ్యామల,ప్రిన్సిపాల్ ఎమ్ శ్రీనువ్,అధ్యాపకులు హరీష్ కుమార్,కరుణ, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

తీసుకువచ్చారు. ఎస్ఇజెడ్ మినహాయింపు గ్రామాల్లో ఉన్న ఇళ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు చేపట్టాలని అలాగే విద్యుత్ స్తంభాలు, ఇళ్లకు కొంతు మీటర్లు ఏర్పాటు చేయాలన్నారు. పాత ఇసుకపల్లి లోని ఒక అంగన్వాడి కేంద్రంలో అవకతవకలు జరుగుతున్నాయి అంటూ సర్పంచి సన్ని బోయిన రిబ్కా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కొండెవరంలో గృహాల పై నుండి వెళుతున్న 11 కెవి విద్యుత్ వైర్లను మార్చాలని ప్రజా ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, సొంత స్థలాలు కలిగి ఇళ్లు నిర్మించుకునేందుకు లోన్లు వెంటనే మంజూరు చేయించాలని పలువురు ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ కారే సుధా మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిని సురేష్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, ఇంచార్జి ఎంపీడీవో భాస్కర రావు, తహసీల్దార్ ప్రసాద్, పలువురు మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రుంగ్త యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**యానాం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం సిఐటియు ఆధ్వర్యంలో యానాం అడవిపాలెం లో ఉన్న రుంగ్త ఇరిగేషన్ లిమిటెడ్ కార్మికులు విధులకు వెళ్లే ముందు గేటు వద్ద ధర్నా చేశారు. తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ హాజరయ్యి వారు మాట్లాడుతూ మూడుసార్లు రుంగ్త యాజమాన్యం వారికి కార్మిక సమస్యలు విన్నవించుకున్నప్పటికీ పరిష్కారం జరగలేదన్నారు అందువలనే ఈనెల 15వ తేదీన సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. సమ్మె నోటీసు ఇచ్చి 11 రోజులు గడిచినప్పటికీ యాజమాన్యం స్పందించక పోవడంతోవివిధ రూపాల్లో నిరసన కార్యక్రమం చేయాలని కార్మికులంతా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు .ఎక్కడైతే కార్మికులు తమ సమస్యల మీద పోరాడుతారో ఆ కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని తెలియజేశారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మిక సంఘం నాయకుల్ని పిలిచి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మిక సమస్యపై చర్చించాలని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులందరూ సమ్మెకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింత సూర్యనారాయణ,%చీ% రాజబాబు, కె సుబ్బరాజు ,టి మధుబాబు, పి మాణిక్యం, పి శ్రీను, సతీష్ కుమార్, బి ఆదినారాయణ, ఎస్ మనోజ్ బాబు ,తదితరులు పాల్గొన్నారు.



## సారా బట్టీపై పోలీసులు దాడి..

**• 50 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం... • 15 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు**

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం ఉర్లాకులపాడు అటవీ ప్రాంతంలో సారాబట్టీపై శనివారం జడ్డంగి ఎస్ ఐ కె.షరీఫ్ సిబ్బందితో కలిసి దాడులను చేశారు. సారా తయారీకి సిద్ధం చేసిన 50 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసారు.15 లీటర్ల సారాతో ఓ వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కె. షరీఫ్, కానిస్టేబుల్ లు ప్రసాద్ రెడ్డి, దుర్గారావు, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## 27న పురపాలక సంఘ సాధారణ సమావేశం

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** అమలాపురం పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు ఈ నెల అనగా ఫిబ్రవరి 27 తేదీ సోమవారం నాడు సాధారణ సమావేశం జరుగునని, సదరు సమావేశం నకు సభ్యులు యావన్మంది హాజరు కావలసిందిగా కోరడమైనదని తెలియజేస్తూ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ప్రతి సోమవారం స్పందన

**అయినవిల్లి, ఫిబ్రవరి 25 ( ప్రభాత వార్త ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఇక నుంచి ప్రతీ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ తాడి శ్రీ ఆచార్యులు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ సోమవారం ( సెలవు దినం మినహా) స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.ఈ స్పందన - గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎంపిడిఓ,తాహశీల్దార్, వ్యవసాయ అధికారి, స్టేషన్ అధికారి, అయినవిల్లి,వీరవల్లిపాలెం పిహెచ్ సీల్ వైద్యాధికారులు , అయినవిల్లి విస్తరణ అధికారి,మత్స్య శాఖ, మండల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,ఆర్డబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్, ఇరిగేషన్,ఏపిఓ, ఏపిఎం, హౌసింగ్,డ్రైన్స్ శాఖ అధికారులు తప్పని సరిగా విధిగా స్పందన - గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరుకావాలని ఆదేశాలు జారీచేశారు.ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా మెహర్ బాబా జన్మదిన వేడుకలు

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త.** స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో వానపల్లి వారి వీధిలో అవతార్ మెహర్ బాబా సెంటర్ నందు వానపల్లి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో అవతార్ పురుషుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవతార్ మెహర్ బాబా యొక్క ప్రత్యేకమైన విశిష్టతను వారు భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు కట్టోజు సన్నాయి దాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుపాటి వేణుగోపాల్, కొల్లు జ్ఞానేశ్వర్, కొవ్వూరి శేషారెడ్డి, కొర్లపు రాజు బ్రదర్స్ ,కోసూరి చిదంబర ఆచారి ,బొల్లోజు మని శ్రీకాంత్, ఓడూరి సాయికిరణ్ మరియు పెదపూడి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి గుడ్ సీడ్ ఫౌండేషన్ సాయం..



**అల్లవరం, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:** ఇటీవల చోటు చేసు కున్న అగ్ని ప్రమా దంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సిపి నాయకుడు కుంచే రమణారావు వంట సామాగ్రి, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. శుక్రవారం అల్లవరం మండలం సామంతకుర్రు అంబేద్కర్ నగర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమై సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన నక్కా ధనలక్ష్మి రమణారావు పరామర్శించి ఈ సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ముత్తాబత్తుల శ్రీనివాసరావు, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పరమట రాజేష్, కుంచే అర్జునరావు, పోతమూడి రాజేష్ , అభి, తోకల రాజ్ కుమార్, కుంచే అర్జున్, పరమట జాన్, గుత్తాల పండు, పరమట సన్నీ, నాగాబత్తుల రాజ్ కుమార్, పరమట మురళి, నేరేడుమల్లి నాగు పాల్గొన్నారు.

**బాపట్ల ఎంపీ నందిగం సురేష్ దంపతులను సన్మానించిన**

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఇజ్రాయేల్

**అల్లవరం, పిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ దంపతులను ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మి ఇజ్రాయేల్ దంపతులు, తూర్పుగోదావరి జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన ఇజ్రాయేల్ ను ఎంపీ సురేష్ దంపతులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇజ్రాయేల్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 75 సంవత్సరాల మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం జగన్ తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న మాదిగల ఆకాంక్షను అర్థం చేసుకున్న సీఎం జగన్ అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో ఎమ్మెల్యేల కోటా క్రింద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన బొమ్మి ఇజ్రాయేలును ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి నందిగం సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థి దశలోనే హక్కులపై అవగాహన పెంచుకోవాలి

**• మాజీ ఎమ్మెల్యే బండారు**



**రావులపాలెం, ఫిబ్రవరి (ప్రభాతవార్త) :** బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం పారా సంస్థలో శనివారం బాలల హక్కుల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం పారా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. హక్కులపై ఆలోచన రేకెత్తిస్తేనే పోరాడే తత్వం వస్తుందన్నారు. బాలల హక్కులు ఏమిటి, వాటికి భంగం కలిగితే ఏ విధంగా కాపాడుకోవాలి అనేది తల్లిదండ్రులు కూడా తెలుసుకోవాలన్నారు. బాల్య వివాహాలు, బాల్యంలో విద్యకు దూరమవుతున్న పిల్లలు, పాఠశాలల్లో బాలలకు మౌళిక సదుపాయాలు లేకపోవడం తదితర అంశాల్లో మార్పు రావాలన్నారు. చిన్న వయసులోనే హక్కుల పట్ల అవగాహన పెంచుకోవాలని, ఆ దిశగా పారా చేస్తున్న ప్రయత్నం స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ సదస్సులో బాలలు తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. జిల్లా బాలల హక్కుల పరిరక్షణ అధికారి (డి.సి.పి.ఓ) వెంకట్, ప్రభాకర్, మార్టిన్ సుధాకర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సూచనలతో పారా సంస్థ పాఠశాలల్లో మానవ హక్కుల క్లబ్బులు ఏర్పాటు చేసి బాలలను భాగస్వాములను చేసామన్నారు. నియోజకవర్గంలో ఈ విధంగా 40 పాఠశాలల్లో క్లబ్బులు ఏర్పాటు చేసామని, చదువు మధ్యలో ఆపేసిన 62 మంది పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించామన్నారు. మంచి సమాజం నిర్మాణం కోసం బాలల హక్కుల పరిరక్షణ అత్యవసరం అన్నారు. చదువు, క్రమశిక్షణతో పాటు హక్కులపై అవగాహన కూడా ఉండాలని సూచించారు. దాని కోసం పారా సంస్థ ఆంధ్ర ప్రదేశ్ లో ఏడు, తెలంగాణాలో ఐదు జిల్లాల్లో ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాలికల సమస్యలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అందరినీ ఆలోచింపజేసింది. అలాగే పలువురు బాలలు తమ దృష్టికి వచ్చిన, ఎదుర్కొంటున్న సమస్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి, సి.డబ్ల్యూ.సి మెంబర్ సంతోషి కుమారి, బడుగు సుబ్బాయమ్మ, హెచ్.ఆర్.సి కో ఆర్డినేటర్లు రమేష్ , దుర్గ, జగదీష్, రవికుమార్ పాల్గొన్నారు.

**గోకవరం ఆర్అండ్ఆర్ కాలనీలో క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు**

# ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గోకవరం ఫిబ్రవరి 25 ప్రభాత వార్త :** గోకవరం మండలం కృష్ణుని పాలెం పంచాయతీ ఆర్ అండ్ ఆర్ కాలనీలో జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు పసలపూడి సుబ్బారావు జాన్ వెస్లీ ఆధ్వర్యంలో క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ సంకర శ్రీవల్లి వీరబాబు జెడ్పీటిసి దాసరి శ్రీరంగ రమేష్ ప్రారంభించారు ఈ వైద్య శిబిరం క్యాన్సర్ సంబంధించిన పరీక్షలను ఉచితంగా చేసి మందులు ఇవ్వడం జరిగింది మేజర్ ప్రాబ్లం అయితే పెద్ద ఆసుపత్రి సంప్రదించాలని వ్యాధి వచ్చే సూచనల గురించి రోగులకు అవగాహన చేశారు తగు సమయంలో మందులను సకాలంలో వాడాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు పేషెంట్లకు వివరించారు ఈ కార్యక్రమానికి వైయస్సార్సీపి మండల పార్టీ కన్వీనర్ పాటి రాంబాబు వైయస్సార్సీపి రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ చైర్మన్ వరసాల ప్రసాద్ 4వ ఎంపిటిసి యేసు మచ్చ మోహన్ బుజ్జి రాజు మందపాటి సతీష్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# పోలీసులకు ప్రశంసా పత్రాలు





**యు కొత్తపల్లి ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) :** విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి నేరస్తులను సకాలంలో గుర్తించిన స్థానిక పోలీసు సిబ్బంది యు.పాపారావు, వి సత్తిబాబులు శనివారం జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నట్లు ఎస్ఐ రామలింగేశ్వరరావు తెలియజేశారు. విధులు ముగించుకుని పిఠాపురం -ఉప్పాడ రోడ్డులో ఇంటికి వెళుతున్న సమయంలో కొండవరం సమీపంలో ఆగి ఉన్న మోటార్ సైకిల్ ను మరో మోటార్ సైకిల్ పై వెళుతున్న ముగ్గురు వ్యక్తులు ఢీ కొట్టడం జరిగింది. ఇరువురికి గాయాల అవడంతో మూడో వ్యక్తి అక్కడ నుండి వెళ్లిపోయాడు.

గాయపడిన ఇరువురిని స్థానిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించారు. అనంతరం వివరాలు సేకరణలో భాగంగా వారిపై అప్పటికే కాకినాడ పరిసర ప్రాంతాలలో దొంగతనం కేసులు నమోదైనట్లు గుర్తించారు. విధి నిర్వహణలో సమయస్ఫూర్తిగా వ్యవహరించిన పాపారావు, సత్తిబాబులను ఎస్పీ రవీంద్రనాథ్ బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

# సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని

**ముమ్మిడివరం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** సహకార ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పీవీ సత్యనారాయణ రాజు డిమాండ్ చేశారు ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లి సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద సంఘ అధ్యక్షులు కే ఆదినారాయణ అధ్యక్షతన శనివారం జరిగిన జిల్లా సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ సమావేశంలో సత్యనారాయణ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు సహకారం ఉద్యోగులకు హెచ్ఆర్సి పాలసీ అందజేయాలని పదవి విరమణ వయసు 62 సంవత్సరాల పెంచాలని



2019 వేతన సవరణ వెంటనే అమలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు విషయాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వరరావు పి సత్యనారాయణ టీ గంగరాజు జై దుర్గా ప్రసాద్ నూకల బలరామ్ పాల్గొన్నారు అనంతరం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది జిల్లా అధ్యక్షులుగా ఎర్రంశెట్టి రామచంద్రరావు ప్రధాన కార్యదర్శిగా పీ సత్యనారాయణ కోశాధికారిగా బొబ్బ సుబ్రహ్మణ్య చౌదరి ఉపాధ్యక్షులుగా తోట వెంకటరామయ్య మేడిచర్ల రామలింగేశ్వర రావు ఉప ప్రధాన కార్యదర్శిగా కే వీర వెంకట సత్యనారాయణ మట్టపర్తి గౌరవ అధ్యక్షులుగా నూకల బలరామ్ లతో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.


## విద్యార్థులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**ఎస్సై శ్రీను నాయక్**



**అల్లవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** విద్యార్థులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అల్లవరం ఎస్సై శ్రీను నాయక్ సూచించారు. జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్పీ మాధవరెడ్డి, సిఐ వీరబాబు సూచనలతోఅల్లవరంలోని రవితేజ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, పోక్సో చట్టం గురించి చిన్నపిల్లల్లో లైంగిక వేధింపులు ఆన్ లైన్ లో అశ్లీలమైన దృశ్యాలు,బలవంతంగా లైంగిక వేధింపులు, అత్యాచారం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా అశ్లీల దృశ్యాల చిత్రీకరించి వాటిని ఎలక్ట్రానిక్ రూపంలో ప్రచురించిన లేదా ప్రచారం చేయడం చేసిన వారి కోసం ఎటువంటి శిక్షలు ఉంటాయి వాటి గురించి అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ఎప్పటికప్పుడు ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సేవలకు గాను డయల్ 100 ద్వారా లేదా దిశా యాప్ ద్వారా అత్యవసర సహాయాన్ని పొందవచ్చు అని ఎస్ఐ తెలిపారు.

## సమర్థ సద్గురు సాయినాథ ఆలయంలో వార్షికోత్సవ ఏర్పాట్లు.



**శంఖవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** శంఖవరం గ్రామంలో శ్రీ వాణీ నవదుర్గ ఆలయం ఎదురుగా గల శ్రీ సమర్థ సద్గురు సాయినాథ స్వామి ఆలయం 14వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త అంకం శ్రీను శ్రీమతి ప్రభాకుమారి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా అంకం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయం 14వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ నెల 28 నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు సాయినాథ స్వామి సన్నిధిలో దుగ్గుదుర్రు ఆచార్య శ్రీ పూజ్యం నాగేశ్వర శర్మ చే విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అందరూ పాల్గొనాలని తెలిపారు. మార్చి 1వ తేదీన ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం నిర్వహిస్తామని, ఆలయం కు నూతన నిర్మాణ పనులు జరుగుతున్నాయని విరాళాలు ఇచ్చు దాతలు ఆలయ కమిటీని సంప్రదించవలసినదిగా అంకం శ్రీను ప్రభాకుమారి తెలిపారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి ఇజ్రాయేల్ అభినందనలు..

**అల్లవరం, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:** శాసన సభ్యుల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి గా ఎన్నికైన బొమ్మి ఇజ్రాయిల్ ను అల్లవరం మండలం గోడి గ్రామంలో ఆయన స్వగృహమునందు పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అమలాపురం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చెల్లుబోయిన శ్రీనివాసరావు, కౌన్సిలర్ గొవ్వాల రాజేష్, దొమ్మేటి రాము, సూదా గణపతి, అడపా బాబులు, కర్రి రాఘవులు తదితర నాయకులు కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన చతుర్ధ సప్తాహ దీక్షా మహోత్సవాలు

**మామిడికుదురు.ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలం లోని పెదపట్నంలంక బొక్కావారిపాలెం లో వేంచేసి ఉన్న శ్రీ సీతాసమేత పట్టాభిరామ అఖండ శ్రీరామ నామ సర్వనామ చతుర్ధ సప్తాహ దీక్షా మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో కంచి లక్ష్మీ నరసింహారావు, రమాదేవి దంపతులచే సప్తాహ మహోత్సవ కలశ స్థాపన జరిగింది.సప్తాహ కార్యక్రమాలు మార్చి4వ.తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.దీనిలో భాగంగా ప్రతీరోజూ కలశస్థాపన,కళ్యాణము,శ్రీ పుష్ప యాగం,మంగళవారం ఆంజనేయ స్వామికి గంధసింధూర పూజలు గాడేపల్లి సీతారామశాస్త్రి ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు.ఈ సప్తాహ మహోత్సవ భజన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

## గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**రాజానగరం ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త)** గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.డి. ధనరాజు శిబిరాన్ని ప్రారంభించారు స్మార్ట్ విజన్ ఐ లేజర్ సెంటర్ వారి సహకారంతో నిర్వహించడం జరిగింది అని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ షేక్ మీరా తెలియజేశారు ఈ కంటి పరీక్షలను సుమారు 600 మంది కంటి పరీక్షలు చేయించుకున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి, విద్యార్థినిలు,అధ్యాపకులు సంబంధిత డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇక నుండి మండలాల్లోనే స్పందన

**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 25, (ప్రభాత వార్త):** స్పందనకు పూర్వ వైభవం వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు గతంలో మాదిరిగానే ఇకనుండి ఆయా మండలాల్లోనే ప్రతీ సోమవారం స్పందన నిర్వహించనున్నారు. ఈ మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలు జారీచేశారు. ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఉదయం 10 గంటల నుండి స్పందన నిర్వహించాలని, ఈ స్పందనకు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సిందే నంటూ ఆయన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేయనున్న స్పందనకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కె విజయ ప్రసాద్ కోరారు. అలాగే మండలంలోని ప్రజలంతా వారి సమస్యలను వ్రాతపూర్వకంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగే స్పందనలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇదిలా ఉంటే గతంలో మండల పరిషత్ కార్యాలయాల్లో గ్రీవెన్స్ ఆ తర్వాత స్పందన నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తు స్వీకరించేవారు. అయితే నూతన జిల్లా ఏర్పడిన తర్వాత కలెక్టరేట్ లోనే జిల్లాస్థాయి స్పందన జరుగుతూ వచ్చింది. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు కలెక్టరేట్ లో జరిగే స్పందనకు హాజరయ్యేవారు. దాంతో మండల స్థాయి స్పందనకు ఫుల్ స్టాప్ పడింది. కలెక్టరేట్లో జరిగే స్పందనకు అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడం,అవి పరిష్కారాన్ని తిరిగి క్రింది స్థాయి అధికారుల వద్దకే రావడం జరుగుతుంది. దాంతో సమస్యల పరిష్కారానికి క్రింది స్థాయి నుండే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో మాదిరిగానే మండలాల్లోనే స్పందన నిర్వహించాలని, ఆ స్పందనను ఆయా మండలాల ప్రజలు సద్విని చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మండల స్థాయి స్పందనలో సమస్యలు పరిష్కారం కాకపోతే అప్పుడు జిల్లాస్థాయి స్పందనకు కలెక్టరేట్ కు రావాలని ఆయన సూచించారు. ఏదేమైనా ఇకనుండి మండల స్థాయిలో జరిగే స్పందనకు పూర్వ వైభవం వచ్చిందని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే ఇంతవరకు జిల్లా కలెక్టరేట్ లో జరిగిన స్పందనలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం కనిపించలేదు. అయితే గతంలో మండల స్థాయిలో జరిగే స్పందనలో మండల స్థాయి ప్రజా ప్రతినిధులు తల దూర్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపిస్తాయో లేదో వేచి చూద్దాం.

## జగ్గంపేట ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఉచిత శిక్షణ



**జగ్గంపేట ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** జగ్గంపేట ప్రభుత్వ ఐ టి ఐ కళాశాలలో ఉపాధి కల్పన ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ప్రధానమంత్రి కౌశల్ వికాస పథకం ద్వారా ఎలక్ట్రికల్ అసిస్టెంట్ గా ఉచిత శిక్షణనిస్తున్నారని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. 5 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుకొని పాసైనా లేదా పాసు కాకపోయినా 15 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన వారికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నారని ఆయన చెప్పారు. ఈ శిక్షణ రోజుకు 3 గంటల పాటు నాలుగు నెలలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జగ్గంపేట పరిసర ప్రాంత ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ ఉచిత శిక్షణను ఉపయోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని తెలియజేసారు.

## వనచర్ల కుటుంబ సభ్యులను పరామర్శించిన జన సైనికులు..



**అంబాజీపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మండలంలోని పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు వనచర్ల వెంకటరావు మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మండల జనసైనికులు శనివారం పరామర్శించారు. జనసేన పార్టీ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన వనచర్ల లేని లోటు జనసేన పార్టీకి పూడ్చలేనిదన్నారు.జన సైనికులకి ఏ కష్టంవచ్చినా పార్టీ అండగా ఉంటుందని ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు తెలిపారు. అంతకుముందు వెంకట్రావుకు మనశ్శాంతి కలగాలంటూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ, ఉప సర్పంచ్ వీరా రవి, పితాని రామకృష్ణ, మేడిది నాగు,కుడుపూడి సత్యనారాయణ ,వీరా సత్తిబాబు, బీర సూర్య ప్రకాష్ రావు,బొరుసు రాజా, బండారు అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**మామిడికుదురు. ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** అప్పనపల్లి, శ్రీ బాల బాలాజీ స్వామి వారిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,50,861లు మరియు నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.70,261లు. వెరశి మొత్తం రూ.2,21,122లు ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.కె.టి.నాగవరప్రసాద్ తెలిపారు. శ్రీ స్వామి వారిని 3,196మంది దర్శించుకోగా వీరిలో 2,475మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి మరియు, ఆలయ ఛైర్మన్ శ్రీ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## స్పెషల్ ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి : ఎంపిడిఓ

**మామిడికుదురు.ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మామిడికుదురు గ్రామ సచివాలయం నందు ఈనెల 27,28 తేదీల్లో స్పెషల్ ఆధార్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి కె.వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. ఈ ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరారు.

## సై అంటే సై అంటున్న టిడిపి వైసిపి బహిరంగ చర్చకు బ్రేకులు వేసిన మండపేట పట్టణ పోలీసులు



**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మండపేట పోలీస్ స్టేషన్లో జరిగిన మీడియా సమావేశంలో డిఎస్పీ బాలచంద్రారెడ్డి సిఐ శివ గణేష్ తో కలసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మండపేట టిడిపి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండపేట టిట్కో అపార్ట్మెంట్లపై అధికార ప్రతిపక్ష పార్టీ నేతలుగా బహిరంగంగా చర్చకు రేపు ఆదివారం ఉదయం 10 గంటలకు బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించిన నేపథ్యంలో ఎటువంటి గొడవలు జరగకుండా ఉండడానికి ముందస్తుగా సభకు అనుమతులు నిరాకరించామని ఈ సభకు వెళ్లడానికి ఎవరైనా నాయకులు ప్రయత్నిస్తే వారిని అదుపులోనికి తీసుకుంటామని గొల్లపుంత కాలనీలోని టిట్కో అపార్ట్మెంట్ల వద్ద 144 సెక్షన్ విధించామని ఎట్టి పరిస్థితిలోనైనా ఈ సభకు హాజరు అవ్వాలని ప్రయత్నిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మందేశ్వరుడికి తైలాభిషేకములు

**కొత్తపేట ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** స్థానిక మందేశ్వర శనీశ్వర స్వామివారికి శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు తెల్లవారుజామున 4 గంటలనుండి స్వామికి భక్తులు తైలాభిషేకములు నిర్వహించారు టికెట్స్ మరియు అన్ని మార్గాల నుండి 14300 రూ ఆదాయం సమకూరాయి అని ఆలయ ఈఓ సింగం రాధ తెలిపారు.



## యానాం వెంకటేశ్వర స్వామి బంగారం, వెండి ఆభరణాలను బహిర్గతం చేయాలి

**పరిపాల అధికారి మునిస్వామి, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణతో సమావేశం ఆయన ఎమ్మెల్యే గొల్లపల్లి**



**యానం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాంలో కొలువైన శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామివారికి పూర్వం నుంచి ఉన్న ఆభరణాల వివరాలను భక్తుల కోరిక మేరకు బహిర్గతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. శనివారం యానాం వెంకన్న ఆభరణాలు, వాటి భద్రత అవి ఎక్కడ ఉన్నాయి తదితర అంశాలు గూర్చి స్థానిక భక్తులు, వివిధ సంఘాల ప్రజలు ఆందోళన నేపథ్యంలో వాటి గూర్చి తెలపాలంటూ పరిపాలన అధికారి కార్యాలయంలో పరిపాలన అధికారి మునిస్వామి, డిప్యూటీ తహిశీల్దార్ సత్యనారాయణన్ తదితరులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600 ఏళ్ల చరిత్ర కలిగిన యానాం వెంకటేశ్వరస్వామికి అనేక ఏళ్లుగా రెడ్డి రాజుల కాలం నుంచి భక్తులు బంగారు, వెండి వస్తువులు, ఆభరణాలును ఇస్తున్నారని అయితే ఎంతో విలువైన ఆభరణాల వివరాలను మాత్రం వెల్లడించకుండా గోప్యం ప్రదర్శిస్తుండటంతో భక్తుల నుంచి ఆందోళన వ్యక్తమవుతుందన్నారు. విలువైన ఆభరణాలు గూర్చి గతంలో దేవస్థానం కమీటీ సైతం వెల్లడించలేదని ప్రస్తుతం దేవస్థానం కమీటీ రద్దు అయిన నేపథ్యంలో కల్యాణ ఉత్సవ కమిటీనీ అధికారులు నిర్వహిస్తున్నారని కావున ఆభరణాల వివరాలను వెల్లడించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఆభరణాలు ఏమయ్యేయో అనే భక్తులు అడుగుతున్న నేపథ్యంలో పాత దేవస్థానం కమీటీ దీనికి బాధ్యతవహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎల్ఎడి సెక్రటరీ గిడ్డి బలరాం, ఎస్ఆర్ఎంటి మూర్తి, చింత వెంకట్, పండు సిద్ధార్థకుమార్, మాగాపు సుబ్బారావు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా మద్దాల



**అయినవిల్లి, ఫిబ్రవరి 25 ( ప్రభాత వార్త ) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామానికి చెందిన మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు ( సుబ్బారావు ) నియమితులైన తయారు.ఈమేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నుంచి సుబ్బారావుకు నియామక ఉత్తర్వులు అందినట్లు ఆయన శనివారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. తొత్తరమూడి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా, అయినవిల్లి మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షునిగా, అయినవిల్లి మండల జడ్పీటీసీగా, అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గా సుబ్బారావు అంచెలంచెలుగా ఎదుగుతూ తెదేపాలో అనేక పదవులు సమర్థవంతంగా నిర్వహించారు.అంతేకాకుండా 2021లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తొత్తరమూడి గ్రామ ఎంపిటిసి -1 ఎంపిటిసి అభ్యర్థిగా సుబ్బారావు సతీమణి మద్దాల విజయలక్ష్మిని బరిలో నిలిపారు.ఈ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన ప్రత్యర్థి అభ్యర్థి పై సుబ్బారావు సతీమణి విజయలక్ష్మి విజయం సాధించింది.ఈ స్థానంలో విజయలక్ష్మి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు కేవలం 50మంది లోపే.అయితే ఆ గ్రామంలో సుబ్బారావు చేసిన అభివృద్ధి , మంచి పనులే ఆయన సతీమణికి ఎంపిటిసి పీఠం వరించేలా చేసాయి.ఈనేపథ్యంలో సుబ్బారావు పార్టీకి చేసిన సేవలను గుర్తించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అదినేత నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సుబ్బారావును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడానికి సహకరించిన చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చేంనాయుడుకు, రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యంకు ,గంటి హరీష్ మాధుర్ కి, నిమ్మకాయల చినరాజప్పకు, అయినవిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్ కు, మండల తెలుగుదేశం పార్టీ పెద్దలందరికీ, మండల పార్టీ కార్యకర్తలకు, పార్టీ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా సుబ్బారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ఆదాయం 12 లక్షల 66వేల 761 రూపాయలు**





**ఆత్రేయపురం, ఫిబ్రవరి 25( ప్రభాతవార్త ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం స్వామి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. కాగా ఈ ఒక్కరోజే స్వామివారికి 12 లక్షల 66 వేల 761 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమి గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ , రొట్టె రాజబాబు, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆలయానికి విచ్చేసిన పెద్ద సంఖ్యలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఉచిత అన్నదానం పంపిణీ, త్రాగునీరు సరఫరా తదితర వసతులు కల్పించారు. ఈ సందర్భంగా ఆత్రేయ పురం ఎస్సై సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాడపల్లిలో ట్రాఫిక్ నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతలు అదుపు చేశారు.

## ఎమ్మెల్యే పర్వతను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ పద్మశ్రీ



**శంకవరం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పొందిన కర్రిబిపద్మశ్రీ ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వతబిప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు మండల కేంద్రమైన శంకవరంలో గల ఎమ్మెల్యే స్వగృహానికి శనివారం వచ్చి స్థానిక ఎమ్మెల్యేను కలవగా, వారిని మహిళలతో కలిసి సత్కరించి, అభినందనలు తెలియజేశారు అదేవిధంగా కత్తిపూడి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ కంటికి శాస్త్ర చికిత్స చేయించుకోవడంతో శనివారం సాయంత్రం కత్తిపూడిలో గల ఆయన స్వగృహానికి వెళ్ల ఆయన్ని పలకరించారు ఆయన వెంట మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దడాల బాబ్జి జీలకర్ర లక్ష్మణరావు మాదేపల్లి మహేష్ ఆకుల కన్నబాబు తదితరులు ఉన్నారు

## వసతి గృహాలను పరిశీలించిన మెజిస్ట్రేట్



**ముమ్మిడివరం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శనివారం ముమ్మిడివరం మండలం తానే లంక గురుకుల బాలికల, కళాశాల వసతి గృహాలను పరిశీలించారు విద్యార్థులకు కల్పించిన వసతులు పరిశీలించి వారికి పెడుతున్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు మంచినీరు ఎలా ఉంది మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అనే విషయాలను ఆయన పరిశీలించారు విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయని ఆయన ఆరా తీశారు ఆయన వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధార్థ కుమార్ న్యాయవాదులు కే ఎల్ వి ప్రసాద్ పోలీస్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల హక్కులపై అవగాహన



**ముమ్మిడివరం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** విద్యార్థులకు కల్పించిన ప్రత్యేక హక్కులపై పూర్తి అవగాహన ఏర్పరచుకుని అవసరమైనప్పుడు వాటిని వినియోగించుకోవచ్చని ముమ్మిడివరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి భైరవ స్వామి తెలిపారు ముమ్మిడివరం శ్రీకృష్ణదేవరాయ మహిళా జూనియర్ కళాశాల, రావు బహదూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళా కళాశాలలో విద్యార్థులకు ఫోస్కో చట్టం, ఉమెన్ ట్రాపింగ్ యాక్ట్ ఐటి యాక్ట్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గణేశుల బ్రహ్మానందం, జి శ్రీ రామ్ మూర్తి ,మహిళా పోలీస్ డి సంధ్య అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆదివారం విద్యుత్ బిల్లులు చెల్లించాలి

**ముమ్మిడివరం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** విద్యుత్ బిల్లులు ఆదివారం సెలవు రోజైనా కట్టించుకోవడం జరుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ టీవీఎస్ఎన్ మూర్తి తెలిపారు విద్యుత్ రెవిన్యూ కార్యాలయంలో 26వ తేదీ ఆదివారం కౌంటర్లు తెరిచి ఉంటాయని జిల్లాలోని విద్యుత్ వినియోగదారులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యుత్ బిల్లులు చెల్లించాలని విద్యుత్ రెవిన్యూ కార్యాలయం తో పాటు సెక్షన్ ఆఫీస్ కలెక్షన్ సెంటర్, ఏటిపి, సెంటర్లలో కూడా ఆదివారం విద్యుత్ బిల్లు చెల్లించవచ్చన్నారు.

## వివేక హత్యలో సూత్రధారులను సిబిఐ కోర్టు బోన్‌లో నిలబడాలి



**జగ్గంపేట ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** వివేక హత్య లో సూత్రదారులను సిబిఐ కోర్టు బోనులో నిలబెట్టాలని మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం అన్నారు. శనివారం స్థానిక రావులమ్మ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర బహిరంగం పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు తో కలిసి ఈ పుస్తకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్యలో సూత్రధారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వారైనా శిక్ష పడకపోతే నరహంతకులు విచ్చలవిడిగా రెచ్చిపోతారని ఆయన చెప్పారు.రాష్ట్రంలో ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ ఉండదని, అందుకే హత్య కేసులో సూత్రధారుల ను జాప్యం లేకుండా సీబీఐ కోర్టు బోనులో నిలబెట్టాలని మారిశెట్టి భద్రం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగిరాంబాబు, జగ్గంపేట మండల టిడిపి కార్మిక విభాగం అధ్యక్షులు నేదురి గణేష్, యువ నేత రాయి సాయి, టౌన్ టిడిపి సెక్రెటరీ కోడూరి రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, జగ్గంపేట టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొండ్రోతు శ్రీను, నలమాటి ఆనంద్, బండారు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై మండల పరిషత్ కార్యాలయంలో స్పందన

**అల్లవరం, పిబ్రవరి 25, ప్రభాతవార్త :** ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ఇకపై మండల స్థాయిలో అల్లవరం మండల పరిషత్తు కార్యాలయం వద్ద జరుగుతుందని ఎంపీడీవో జి.సరోవర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఇకపై ఆయా మండలాల పరిధిలో ఎంపీడీవో కార్యాలయాల వద్ద జరిగే స్పందన కార్యక్రమంలో అర్జీలు, ఫిర్యాదులు చేయవచ్చని, ప్రతీ సోమవారం మండల స్థాయిలో జరిగే ఈ స్పందన కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమానికి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు హాజరు అవుతారని ఎంపీడీవో తెలిపారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# ఎండాకాలం వస్తోంది.. మొక్కలు జాగ్రత్త

**చలిగాలులు కాస్త తగ్గాయో లేదో.. భానుడు తన ప్రతాపం చూపించేస్తున్నాడు. రాబోయే నెలల్లో మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే ఇప్పుడే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**

- సక్యులెంట్లు, కాక్టస్, పద్దుతిరుగుడూ, ప్యాన్సీ, ఎడినియం వంటి మొక్కలు సూర్యుడిని ఎక్కువగా ప్రేమిస్తాయి. కాబట్టి ఎండ వల్ల వీటికి పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. అయినా సరే, నేరుగా తగిలే ఎండ నుంచి కాస్తయినా రక్షణ కావాలి. మిగిలినవాటిని పెద్ద చెట్ల నీడలోకి లేదా, కాంతి ఎక్కువగా వచ్చే నీడలోకి ఇప్పుడే మార్చుకోవాలి.
- కుండీలు మార్చడం, మట్టిని వదులు చేయడం వంటివన్నీ వేసవి రాకుండానే చేసుకోవాల్సిన పనులు. ఎరువులు, మందులూ వంటివి వేయడానికి కూడా ఇదే అనువైన సమయం. ఈ కాలంలో ప్రూనింగ్ చేయకపోవడమే మంచిది. ఒకవేళ ఆకులు వేడికి వాడిపోయి గోధుమ రంగులోకి మారుతుంటే.. చనిపోతున్న సూచన అనుకుని కత్తిరించే యొద్దు. చినుకులు పడే వరకూ వేచి చూడండి.
- ఒకవేళ మట్టి సారంగా లేదంటే.. పేడ, కుళ్లిన ఆకుల ఎరువూ వంటివి మట్టిలో కలిపి.. కొన్నాళ్లపాటు అంటే చినుకు పడే కాలం వరకూ అలానే వదిలేయండి. అప్పటికి కొత్త మొక్కలు నాటుకునేందుకు అనువుగా మారుతుంది. అయితే, మధ్యలో ఆ కుండీని నీళ్లతో తడపడం మాత్రం మానేయొద్దు.
- ఫెర్న్, పిటోనియా, మాన్‌స్టెరాస్, కలాథియా వంటి మొక్కలు వాతావరణంలోనూ, మట్టిలోనూ ఎక్కువగా తేమను కోరుకుంటాయి. అందుకే ప్లాంటర్ బేస్ ప్లేట్‌ని గులకరాళ్లతో నింపి నీళ్లుపోసి ఆపై కుండీని పెడితే సరి. లేదా.. మొక్క చుట్టూ పీచుని ఉంచి నీళ్లు పోస్తే సరి.. ఎక్కువ సమయం తేమగా ఉంటాయి.
- ఈ కాలంలో మొక్కలకు నీళ్లెన్ని పోసినా త్వరగా ఆవిరైపోతాయి. లేదా డ్రెయిన్ ద్వారా బయటకు వచ్చేస్తాయి. అందుకే ఒకేసారి కాకుండా తరచూ కొద్దికొద్దిగా నీళ్లు పోయండి. అప్పుడు మొక్కలు కావలసిన తడి అందిస్తాయి. ❑

# తొలి తెలుగు మహిళా శిల్పి..

**ఎన్నో అరుదైన రంగాల్లోకి మహిళలు ఇప్పుడు అడుగుపెడు తున్నారు. కానీ దశాబ్దాల క్రితమే ఆ సాహసం చేశారు దేవగుప్తపు దేవికారాణి ఉడయార్! మగవారే ఎక్కువగా ఉండే శిల్పకళా రంగంలో అడుగుపెట్టి తొలి తెలుగు మహిళా శిల్పిగా నిలిచారు. అంతర్జాతీయ గుర్తింపుతోపాటు ఎన్నో పురస్కారాలూ అందుకున్నారు. 'శిల్ప కళ నాకు జీవనాధారం కాదు.. జీవన విధాన'మంటోన్న ఆవిడని గూర్చి తెలుసుకుందాం..**

శిల్పి సమాధి స్థితిలోకి వెళితేగానీ శిల్పం తయారవదు. అంత ఏకాగ్రత కావాలి. దానిలో నా ప్రయాణం నాలుగు దశాబ్దాలుగా సాగుతోంది. నాన్నకు శిష్యురాలిగా మొదలుపెట్టి, సొంత గుర్తింపు తెచ్చుకునే స్థాయికి ఎదిగా. మాది పశ్చిమగోదావరి జిల్లాలోని నత్తారామేశ్వరం. 30 ఏళ్ల క్రితమే తాడేపల్లిగూడెంలో స్థిరపడ్డాం. నాన్న ఆచార్య శ్రీనాథరత్న శిల్పి ఉడయార్ విదేశాల్లోనూ ఖ్యాతి గడించారు. ఆయన్ని చూసే నాకూ ఆసక్తి కలిగింది. అయిదో తరగతిలో ఉన్నప్పుడు తనిఖీకి స్కూల్ ఇన్‌స్పెక్టర్ వచ్చారు. ఆయనకు బహుమతిగా ఇవ్వడానికని ప్రధానోపాధ్యాయులు నన్నో బొమ్మ గీయమన్నారు. పెన్సిల్‌తో రామానుజాచార్యుల చిత్రం గీస్తే.. అధికారి మెచ్చుకొని బహుమతిగా రూ.5 ఇచ్చారు. అప్పట్లో అది పెద్దమొత్తమే! ఆ ప్రోత్సాహం ఈ రంగంలో కొనసాగడానికి కారణమైంది. పదేళ్లలోపే వినాయకుడు, శివుడి విగ్రహాలు తయారు చేశా. నాకు 13 ఏళ్లకే వివాహమైంది. బాబు పుట్టాక నాన్న వద్ద శిష్యరికం చేస్తూనే ప్రైవేటుగా బ్యాచిలర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ చదివా.

**ఎన్టీఆర్ మెచ్చుకున్నారు....**

ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఉంచడానికి విగ్రహాల తయారీ అవకాశమొచ్చింది. అప్పుడు అన్నమాచార్య, మొల్ల విగ్రహాల తయారీలో నాన్నకు సహాయకురాలిగా ఉన్నా. వాటిని చూసి, ఎన్టీఆర్ ఎంతో మెచ్చుకున్నారు. నాన్న 60 ఏళ్లు వచ్చేవరకూ శిల్పాలు చేశారు. ఆయనకు సహాయకురాలిగా ఉంటూనే సొంతంగానూ తయారుచేశా. అమెరికా, యూకె, సింగపూర్ దేశాల్లోని దేవాలయాల్లో నేను చేసిన విగ్రహాలున్నాయి. మైఖేల్ జాక్సన్ శిల్పాన్ని తయారుచేసి నృత్యదర్శకుడు ప్రభుదేవా, కవి సి.నారాయణరెడ్డిల ద్వారా అమెరికా పంపా. ఢిల్లీ ఆంధ్రాభవన్‌లో ప్రతిష్ఠించిన 8 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహం తయారుచేయడం గొప్పగా భావిస్తా. ఫైబర్, బంగారం, వెండి, కాంస్యం, రాగి, పంచ లోహాలన్నింటితో దాదాపు 7వేల విగ్రహాలు చేశా. సముద్రాల రాఘవాచార్యులు, ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరారావు, ప్రభాకరరెడ్డి, దగుబాటి రామానాయుడు, సల్మాన్‌ఖాన్, దాసరి నారాయణరావు, బాపు, డివిఎస్ రాజు, ఎస్వీ రంగారావు, ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతోపాటు వైఎస్ రాజశేఖరరెడ్డి, కోట్లవిజయభాస్కరరెడ్డి వంటి ఎందరో సినీ, రాజకీయ ప్రముఖుల కాంస్య విగ్రహాలు రూపొందించా. సినీనటి విజయనిర్మల బంగారు పాదాలను తయారు చేసిచ్చా.

**అవే వరించాయి....** పని చేసుకుంటూ వెళ్లడమే నా విధి. పురస్కారాలే వెతుక్కుంటూ వచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఎన్టీ రామారావు. నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి నుంచి పురస్కారాలు అందుకున్నా. ఎపి శిల్ప కళారత్న తదితరాలెన్నో వచ్చాయి. నా సంపాదనలో కొంత కళాసంఘాలు, వృద్ధాశ్రమాల నిర్మాణం, నిర్వహణకు అందిస్తున్నా. శిల్ప కళ మరుగున పడకూడదని ఆసక్తి ఉన్నవారికి నేర్పిస్తున్నా. కోల్‌కతా, మహారాష్ట్ర నుంచి 30 మందికిపైగా నా దగ్గర శిక్షణ తీసుకున్నారు. మనవాళ్లకీ నేర్పిస్తుంటా. నేర్చుకుంటూ నా వద్ద పనిచేస్తుంటారు. వాళ్లకి జీతాలూ ఇస్తా. నాకు వాస్తు, జ్యోతిషాల్లోనూ ప్రావీణ్యం ఉంది దేవత, మానవ మూర్తుల విగ్రహాలను చేసేప్పుడు నిష్ఠ తప్పక పాటిస్తా. రోజూ తలస్నానం. ఇంట్లో పూజతోపాటు ఒంటిపూట భోజనం చేస్తా. ఒకసారి తయారీ మొదలుపెడితే చుట్టూ ఏం జరుగుతోందో తెలియని సమాధి స్థితిలోకి వెళ్లిపోతా. తాతలు, నాన్న అంతా పేరు మోసిన శిల్పులే కాబట్టి, ఇబ్బందులేమీ ఎదుర్కోలేదు. అయిదో తరంగా మా బాబు శ్రీనివాస శిల్పి కూడా ఈ రంగంలోకి రావడం ఆనందంగా ఉంది. ❑





## చెలీ చిట్కా

గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నానబెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑



# చికెన్‌తో చిరుతిళ్లు !

**ఆదివారం మెనూలో చికెన్ తప్పనిసరి.. ఈ సారి కూరకు బదులు.. చికెన్‌తో ఈ చిరుతిళ్లు చేసి చూడండి. మీ పిల్లల ముఖాలు వెలిగిపోకపోతే అడగండి.**



## నగ్గెట్స్..

**కావలసినవి:** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, వెల్లుల్లి పేస్ట్-చెంచా, మిరియాల పొడి-అరచెంచా, మైదా-కప్పు, కారం- చెంచాన్నర, బ్రెడ్‌క్రంబ్స్- కప్పున్నర, పెరుగు-అరకప్పు, అల్లంపేస్ట్- చెంచా, ఉప్పు- తగినంత, గుడ్లు-రెండు, మిక్స్‌ హెర్బ్ పౌడర్-చెంచా, నూనె- వేయించడానికి తగినంత, గార్లిక్ పౌడర్- అరచెంచా.

**తయారీ :** ఒక గిన్నెలో పెరుగు తీసుకుని అందులో ఉప్పు, మిరియాలపొడి, అల్లం, వెల్లుల్లిపేస్ట్,చెంచా కారం వేసి బాగా కలిపి, శుభ్రం చేసిన చికెన్‌ని వేసి ఫ్రిజ్‌లో గంటన్నంపాటు ఉం చాలి. ఈలోపు మూడు వేర్వేరు పాత్రలు తీసుకుని ఒకదానిలో గిల క్కొట్టిన గుడ్లసొన తీసు కోవాలి. మరొకదానిలో మైదా తీసుకుని దానిలో ఉప్పు, గార్లిక్ తీసుకుని కదానిలో గిలక్కొట్టిన గుడ్లసొన తీసుకోవాలి. మరొకదానిలో మైదా తీసుకుని దానిలో ఉప్పు, గార్లిక్ పౌడర్, అరచెంచా కారం, మిక్స్ హెర్బ్ పౌడర్ వేసి కొద్ది నీళ్లతో కలిపిపెట్టుకోవాలి. మరొక గిన్నెలో బ్రెడ్ క్రంబ్స్ పొడి వేసుకోవాలి. చికెన్ ముక్కలని ముందుగా గిలక్కొట్టిన గుడ్డు సొనలో ముంచి తర్వాత మైదాలో ఆ తర్వాత బ్రెడ్‌పొడిలో దొర్లించాలి. వీటిని నూనెలో వేయించుకోవాలి. కరకరలాడే చికెన్ నగ్గెట్స్‌ని పిల్లలు ఇష్టంగా తింటారు.



## స్ప్రింగ్‌రోల్స్..

**కావాల్సినవి :** చిన్న ముక్కలుగా తరిగిన చికెన్- అర కప్పు, స్ప్రింగ్‌రోల్ ర్యాపర్లు-ఆరు, నూనె- తగినంత, సన్నగా తరిగిన అల్లం-చెంచా, వెల్లుల్లి పలుకులు-చెంచా, సన్నగా తరిగిన అల్లం-చెంచా, వెల్లుల్లి పలుకులు-చెంచా, సన్నగా తరిగిన క్యాబేజీ-పావుకప్పు, క్యారెట్ తురుము-పావుకప్పు, సోయాసాస్-చెంచా, ఉప్పు-రుచికి తగినంత మిరియాలపొడి-చెంచా, ఉల్లికాడలు-రెండు, వెనిగర్ చెంచా, చిల్లీఫ్లేక్స్-చెంచా, రోల్స్‌ని అతికించడానికి-కొద్దిగా కార్న్‌ఫ్లోర్ నీళ్లు కలిపినది.

**తయారీ :** నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో కొద్దిగా నూనెపోసి.. క్యారెట్, క్యాబేజీ తరుగు వేసి వేయించుకోవాలి. తర్వాత చికెన్ ముక్కలు, సోయాసాస్, ఉప్పు, మిరియాలపొడి, చిల్లీఫ్లేక్స్ కూడా వేసి బాగా వేయించుకోవాలి. చివరిగా ఉల్లిపొరక కూడా వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్ప్రింగ్‌రోల్ షీట్లు తీసుకుని వాటిల్లో వేయించిన మిశ్చర్‌ని ఉంచి రోల్ మాదిరిగా చుట్టి కార్న్‌ఫ్లోర్ పేస్ట్‌తో అన్నివైపులా గట్టిగా అతికించుకోవాలి. ఇప్పుడు వాటిని నూనెలో వేయించుకుంటే స్ప్రింగ్‌రోల్స్ సిద్ధం.



## పకోడి ..

బోన్‌లెస్ చికెన్-అరకిలో, అల్లం తరుగు-చెంచా, పచ్చిమిర్చి-రెండు, జీలకర్ర పొడి-చెంచా, ధనియాలపొడి-చెంచా, కొత్తిమీర తరుగు - చెంచా, కారం-చెంచా, నూనె-వేయించడానికి సరిపడ, ఉప్పు తగినంత, శనగపిండి-100గ్రా. మొక్కజొన్నపిండి-చెంచా, వంట సోడా- పావుచెంచా, నీళ్లు-సరిపడ.

**తయారీ :** ఒకపాత్రలో తగిన పరిమాణంలో తరిగిన చికెన్ ముక్కలు, అల్లం తరుగు, పచ్చిమిర్చి, ముక్కలు, ఉప్పు, జీలకర్రపొడి, ధనియాలపొడి, కారం వేసి బాగా కలిపి అరగంట ఫ్రిజ్‌లో ఉంచాలి. ఆ తర్వాత దీనిపై తగినంత ఉప్పు, శనగపిండి, మొక్కజొన్నపిండి, వంటసోడా వేసి తగినన్ని నీళ్లు వేసి కలుపుకోవాలి. ఒక కడాయిలో తగినంత నూనె తీసుకుని పకోడీలా మాదిరిగా వేయించుకోవడమే.



## కబాబ్స్..

**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, పెరుగు-మూడు చెంచాలు, నూనె-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నిమ్మరసం-చెంచాన్నర అల్లంవెల్లుల్లి పేస్ట్-ఒకటిన్నర చెంచా, గరంమసాలా-చెంచా, కారం-చెంచా, ఉల్లిపాయ- ఒకటి, క్యాప్సికం-ఒకటి.

**తయారీ:** ఉల్లిపాయ, క్యాప్సికమ్‌ని పెద్ద ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. వీటితోపాటు ఒక పాత్రలో పైన చెప్పిన అన్నింటిని కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో కనీసం నాలుగు గంటలపాటైనా ఉంచాలి. తర్వాత కబాబ్స్ న్యూయర్స్‌కి చికెన్, ఉల్లిపాయముక్కలు, క్యాప్సికం ముక్కల్ని ఒకదాని తర్వాత ఒకటి గుచ్చి గ్రిల్‌పై అన్ని వైపులా కాల్చు కోవాలి. ఇష్టమున్నవారు పైన బటర్ రాసుకుంటే బాగుంటుంది. సన్నసెగమీద పావుగంట పాటు కాలిస్తే ముక్క ఉడికి రుచిగా ఉంటుంది.



## మోమో ..

**కావాల్సినవి:** మైదా-400 గ్రా, నూనె-చెంచా, ఉల్లిపాయ-ఒకటి, అల్లం - చిన్నముక్క, నీళ్లు- తగినన్ని, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉడికించిన బోన్‌లెస్ చికెన్-300 గ్రా, పచ్చిమిర్చి-ఆరు, ఉప్పు-తగినంత, సోయాసాస్-రెండు చెంచాలు, మిరియాలపొడి-అరచెంచా, కారం - చెంచా.

**తయారీ :** బోన్‌లెస్ చికెన్‌ని కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసుకుని ఉడికించి. చిన్నముక్కలుగా చేసుకోవాలి. అలాగే మైదాలో నూనె, ఉప్పు వేసుకుని చపాతీపిండిలా కలుపుకోవాలి. ఈ పిండిని మోమోల సైజ్‌ని బట్టి చిన్న చిన్న చపాతీల్లా చేసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో ఉడికించిన చికెన్ తీసుకుని దీనిలో ఉల్లిపాయముక్కలు, అల్లం తరుగు, పచ్చిమర్చి తరుగు, కారం, తగినంత ఉప్పు, సోయాసాస్, మిగిలిన మిరియాలపొడి, అల్లంవెల్లుల్లిపేస్ట్ కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడీ మిశ్రమాన్ని..చపాతీల్లా ఒత్తుకున్న వాటిల్లో కొద్దిగా ఉంచి అంచులని మూసేయాలి. వీటిని ఇడ్లీ పాత్రలో పెట్టి 20 నిమిషాలు ఉడికిస్తే వేడివేడి మోమోలు సిద్ధమవుతాయి. ❑


# తరచూ పారాసిటమాల్ వాడవద్దు

చాలా మంది వెన్నునొప్పికీ, నడుమునొప్పికి లాంటి నొప్పులకు పారాసిటమాల్ (అసిటమైనోఫెన్) తీసుకుంటూ ఉంటారు. హానిలేని మందుగా చాలామంది వైద్యులూ దీన్ని ఫస్ట్‌లైన్ ఆఫ్ ట్రీట్‌మెంట్‌గా ఇస్తూ ఉంటారు. నిజానికి తరచూ పారాసిటమాల్ వాడటం కూడా అంత మంచిది



కాదంటున్నారు. ఆస్ట్రేలియా అధ్యయనవేత్తలు. దాదాపు 1500 మంది వ్యక్తులపై నిర్వహించిన అధ్యయనంలో ఆ విషయం తేటతెల్లమైంది. నడుము వెన్నునొప్పితో బాధపడుతూ ఉన్న ఆ గ్రూపు లోని కొందరికి పాఆసిటమాల్ ఇచ్చారు. ఇంకొందరికి కూడా పారాసిటమాల్ మాత్రం ఇచ్చారు కానీ నిజానికి అందులో ఏ మందూ లేదు. అంటే అసిట మైనోఫెన్ మందు లేకుండా జాగ్రత్త తీసుకున్నారన్నమాట. పదిహేడు రోజుల తర్వాత పరీక్షించి చూడగా.. నిజానికి మందు తీసుకున్న వారిలోనూ, మందుతీసుకోకుండా కేవలం 'ప్లాసెబో' ఎఫెక్ట్‌తో ఉపశమనం పొందినవారిలోనూ పెద్దగా తేడా ఏదీ లేదని అధ్యయనవేత్తలు గుర్తించారు. అందుకే నడుము, వెన్ను నొప్పి వచ్చినప్పుడు పైపూత మందులు లేదా ఫిజియో వ్యాయామాలే మంచి వంటున్నారు నిపుణులు. ఈ అధ్యయన ఫలితాలు 'ల్యాన్సెట్' అనే జర్నల్‌లో ప్రచురిత మయ్యాయి. ❑

## అంతర్వాణి



# మంచి మార్గంలో పయనించు..

"Enjoy every moment death is an unexpected" 'మరణం ఊహించనిది ప్రతి క్షణాన్ని ఆస్వాదించండి' మరోవిధంగా చెప్పాలంటే చావు ఎప్పుడొస్తుందో తెలియదు కాబట్టి జీవితాన్ని ఎంజాయ్ చేయండి. నిజమే 2020 సంవత్సరం నుంచి మరణం మనకు ఎప్పుడు ఎంత త్వరగా సంభవిస్తుందో తెలియదు. కరోనా మొదటి, రెండవ వేవ్‌లలో ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది మరణించారు. సంవత్సరం నుంచి రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం జరుగుతూనే వుంది. ఈరెండు దేశాల్లో సైనికులతో సహా, అనేకు లు మరణించారు. ఇటీవల టర్కీ, సిరియా దేశాల్లో భూకంపంతో వేలాది మంది చనిపోయారు. ఇంకా ఆ దేశాల్లో భూకంపం భయం వెంటాడుతూనే వుంది. భారతదేశానికి కూడా భూకంపం ప్రమాదం పొంచివుందని వార్తలొస్తున్నాయి. రోగాలు, ప్రమాదాలు, ఆత్మహత్యలు, హత్యలు వెరసి ఎప్పుడూ ఊహించనివిధంగా ఇటీవల ప్రజలు మరణిస్తున్నారు.

'యెహోవాయందు భయభక్తులు కలిగియుం డుట జీవపు ఊట, అది మరణపాశములలో నుండి విడిపించును' (సామె 14:27), 'అపాయము రాగా భక్తిహీనుడు నశించును మరణకాలమందు నీతిమంతునికి ఆశ్రయము కలదు' (సామె 14:32). దేవుడిని నిజమైన విశ్వాసంతో వెంబడించేవారికి ఇదొక్కటే ఆదరణ, ఆశ్రయం, ధైర్యం, ఒక గొప్ప నిరీక్షణ. చావు ఎప్పుడొస్తుందో తెలియదని 'నా ప్రాణమా తినుము, తాగుము, సుఖించుము' అనేవిధంగా పాపంలో మునిగితేలిపోతున్న వారెందరో ఉన్నారు. మత్తుపదార్థాలు, దోపిడీ, మితిమీరిన లైంగిక వాంఛలతో నేడు పాపం విషసర్పంలా చిమ్ముతున్నది. హ్యాపీ, జాలీ, ఎంజాయ్ ముసుగులో ఏం చేస్తున్నారో తెలియని మత్తులో జోగుతున్నవారెందరో ఉన్నారు. అయితే దేవుడియందు భయభక్తులు గలవారు దేవుడి నీతిలో జీవించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈలోకం మాలిన్యం అంటకుండా, ఆకర్షించే చెడువ్యసనాల జోలికి వెళ్లకుండా తమనుతాము కాపాడుకుంటున్నారు. అయితే ఆధునిక టెక్నాలజీ సౌకర్యాలతో వయసుతో బేధం లేకుండా అనేకులు పాపంవైపు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. మనకు ఒక తీర్పు ఉందనే సంగతి మర్చిపోకూడదు. మనం ఏవిధంగా జీవించినా ఈలోకంలో ప్రశ్నించేవారు లేరు. కానీ చనిపోయిన తర్వాత వాటి ఫలాన్ని అనుభవించాలి. నిజదేవుడైన యేసుక్రీస్తును సొంతరక్షకుడిగా అంగీకరించి, ఆయనను వెంబడించేవారు నిత్యరాజ్యానికి చేరుకుంటారు. ఆయనే మార్గం, సత్యం, జీవం. యేసుక్రీస్తు నామంలో తప్ప మరొక నామంలో రక్షణ లేదు. కాబట్టి మనసులో దేవుడిని సొంత రక్షకుడిగా అంగీకరించి, ఇకనుంచైనా నీతిమంతులుగా జీవించేందుకు ఒక మంచి నిర్ణయం తీసుకుంటే నిత్యరాజ్యం మనకోసం ఎదురుచూస్తోంది.

-పి.వాణిపుష్ప

# ఇంటి పనే వ్యాయామంగా..

**ఇల్లాలిగా.. ఇంటిపనులు చేయడంతోనే తీరిక ఉండటం లేదు. ఇక వ్యాయామానికి సమయం ఎక్కడ కేటాయిస్తారు అంటారు చాలామంది మహిళలు. అలాంటప్పుడు ఇంటినే జిమ్‌గా మార్చేసెకోండి. అదెలాగంటారా..**

- ఉదయం లేచిన వెంటనే పని మొదలు పెట్టేయొద్దు. శరీరం మొత్తం సాగేలా స్ట్రెచ్ చేయండి. కనీసం నాలుగైదు సార్లు ప్రశాంతంగా మేడమెట్లు ఎక్కిదిగండి. టెర్రస్‌పైనె, పెరట్లోనో ఉన్న మొక్కలకు నీళ్లుపట్టండి. కాస్త శరీరానికి శ్రమ అందుతుంది. ఆపై చక్కగా ఓ గ్రీన్‌టీ ఆస్వాదించి మీ రొటీన్‌లోకి వెళ్లిపోండి.



- రోజులో కనీసం నలభైఐదు నిమిషాలు కసరత్తులకు కేటాయించుకుంటే చాలు. ప్రతి పది నుంచి ఇరవై సెకన్ల సమయం విరామం తీసుకుంటూ ఒక్కో తరహా వ్యాయామానికి ఒక్కో ఇంటిపనిని ఎంచుకోండి. ఒత్తిడిని వదిలపెట్టి వీటిని పూర్తి చేయండి. వేగంగా నడవడం, నడుము వంచి పనిచేయడం వంటవన్నీ మేలు చేసేవే.
- కింద నున్న వస్తు వుని పైన పెట్టాలన్నా.. పైన ఉన్న వస్తువుని కిందకు దింపాలన్నా కూడా వేగంగా ఒకటికి రెండు సార్లు ఆ పని చేయండి. స్క్వాట్ చేసిన ఫలితం అందుతుంది. మునివేళ్లపై నిలబడి పైనున్న వస్తువుల్ని అందుకోవడానికి ప్రయత్నించండి. దీనివల్ల శరీరాన్ని బ్యాలెన్స్ చేసుకోగలరు. ఇలా చేయంల్ల కాలి కండరాలతో పాటు పొట్ట కండరాలూ చురుగ్గా స్పందిస్తాయి. అదనంగా పేరుకున కొవ్వు కరిగిపోతుంది. ❑

## రచనలకు ఆహ్వానం

మార్చినెల 8వ తేదీన 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా మహిళల సమస్యలు, వాటి పరిష్కారాలు, మహిళలు సాధిస్తున్న విజయాలు, ప్రస్తుత మహిళల స్థితిగతులపై వ్యాసాలు రాసి పంపించగలరు. పేపర్‌కు ఒకసైడు మాత్రమే, నాలుగు పేజీలకు మించకుండా రాయగలరు. వీటిని 'చెలి'పేజీలో ప్రచురిస్తాం.

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com




# విశ్వవ్యాప్త సంచలనం

**మన తెలుగు సినిమా 'ఆర్‌ఆర్‌ఆర్'కు హాలీవుడ్ క్రిటిక్స్ ప్రతిష్టాత్మక అవార్డులు..**
**ఉత్తమ యాక్షన్, ఉత్తమ స్టంట్స్, ఉత్తమ సాంగ్, బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌గా గౌరవం..**



మన టాలీవుడ్‌కు గర్వకారమైన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్' ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే..ఈచిత్రం విజయవిహార యాత్ర ఇపుడు వరల్డ్‌వైడ్‌గా కొనసాగుతూనే ఉంది.. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోలుగా దర్శక శిఖరం ఎస్‌ఎస్ రాజమౌళి తెరకెక్కించారు. ఈచిత్రం ప్రమఖ హాలీవుడ్ క్రిటిక్స్ అవార్డుల్లో కూడ మురిసి మెరిసింది.. బెస్ట్ యాక్షన్ చిత్రంగా, బెస్ట్ స్టంట్స్, అలాగే బెస్ట్ సాంగ్ విభాగాల్లో అవార్డులు అందుకుంది.. ఇపుడు మరో ప్రెస్టీజియస్ అవార్డును యూనిట్ అందుకుంది.. బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ కేటగిరీలో మొదటిస్థానంలో నిలిచి తెలుగు చిత్రసీమ ఖ్యాతిని 'ఆర్‌ఆర్‌ఆర్' ప్రపంచంలోనే అందరగొట్టింది.. దీంతో యూనిట్ అనందం వ్యక్తంచేసింది.. అవార్డుల వేడుకలో చిత్ర దర్శకుడు రాజమౌళి, రామ్‌చరణ్ మాట్లాడుతూ, తమ నుంచి మంచి మంచి చిత్రాలు వస్తాయన్నారు. ఈ విజయంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.



## నా బ్రదర్ ఎన్టీఆర్... చెర్రీ పోస్ట్



తాజాగా పాన్ వరల్డ్ స్థాయిలో మన తెలుగు చిత్రం 'ఆర్‌ఆర్ ఆర్' పేరు మార్మోగుతోంది.. శనివారం ఉదయం నుంచి ప్రముఖ హాలీవుడ్ అవార్డుల్లో మొత్తం నాలుగు కేటగిరీల్లో ఈ చిత్రం అవార్డులు గెలుచుకున్న సంగతి విదితమే.. అంతేకాదు మరో ప్రముఖ హాలీవుడ్ అవార్డ్స్ క్రిటిక్స్ చాయిస్ అవార్డుల్లో బెస్ట్ యాక్టర్ ఇన్ యాక్షన్ మూవీ విభాగంలో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్‌ల పేర్లు కూడ ఆర్‌ఆర్‌ఆర్ నుంచి పలు హాలీవుడ్ స్టార్స్‌తో కలిసి కన్పిస్తున్నాయి. ఈ నామినేషన్‌కు సంబంధించి చరణ్ తాజాగా చేసిన పోస్ట్ ఆసక్తి గా మారింది. బ్రాడ్ పిట్, నికోలస్ కేజ్, తాం క్రూయిజ్ వంటి దిగ్గజ నటులతో నా బ్రదర్ ఎన్టీఆర్ పేరు , నా పేరు కలిపి చూడటం అనేది చాలా ఆనందంగా ఉంది..అంటూ పోస్ట్ చేశారాయన.. దీంతో ఈ హ్యాపీ మూమెంట్‌తోపాటు తన నుంచి ఈ పోస్ట్ రావటంతో అభిమానులు మరింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రామ్‌చరణ్ పోస్ట్‌చేసిన కొద్దిక్షణాల్లోనే వైరల్ అయ్యింది.

## చరణ్ ఒక గ్లోబల్ స్టార్: ఆనంద్ మహీంద్ర



దర్శకధీరుడు ఎస్‌ఎస్ రాజమౌళి తెరకెక్కించిన హిస్టారికల్ బ్లాక్‌బస్టర్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్..తో ఇందులోనటించిన హీరోలు, సంగీత దర్శకుడు అంతా గ్లోబల్‌గా భారీ రీచ్‌ను సొంతం చేసుకున్నారు. తాజాగా రామ్‌చరణ్ పేరు అంతర్జాతీయ స్థాయిలో మూడు, నాలుగు రోజులుగా సెన్సేషన్ అవుతోంది.. దిగ్గజ ఇంటర్నేషనల్ మీడియాసంస్థల నుంచి పిలుపురావటం, పలు హాలీవుడ్ అవార్డుల వేడుకల్లో చరణ్‌ను ప్రెజెంటర్‌గా ఆహ్వానించటం తెలిసిందే.. దీంతో అభిమానులు గ్లోబల్ స్టార్‌గా పిలుస్తున్నారు. కాగా దేశ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర రామ్‌చరణ్‌పై తాజాగా పెట్టిన పోస్ట్ వైలర్ అవుతోంది. ఆయన హాజరైన ఇంటర్వ్యూపై మాట్లాడుతూ, ' ఈ మనిషి ఒక గ్లోబల్ స్టార్ ఇది పీరియడ్' అంటూ సింగిల్‌లైన్‌లో భారీ హైని అయితే మెగాఫ్యాన్స్‌కు అందించారు. దీంతో ఈ పోస్ట్ మరింత క్రేజీగా మారింది.. చెర్రీ అభిమానులైతే దీన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు.

## మిథున్ చక్రవరి తనయుడు హీరోగా 'నేనెక్కడున్నా'

బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగు చిత్రసీమకు హీరోగా పరిచయం అవుతున్నారు. మాధవ్ కోదాడ దర్శకత్వంలో ఆయనకు తొలిచిత్రమిది.. ఇందులో ఎయిర్‌టెల్ ఫేమ్ సశాచెత్రి హీరోయిన్‌గా నటిస్తోంది..కెవిఆర్ సమర్పనసలో మారుతి






శ్యాం ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు ఈచిత్రం టైటిల్‌ను వెల్లడించటంతోపాటు పోస్టర్, టీజర్‌ను విడుదల చేశారు. నేనెక్కడున్నా ..టైటిల్, టీజర్ విడుదల అనంతరం సురేష్‌బాబు మాట్లాడారు.. టీజర్ చాలా ఆసక్తికరంగాఉందన్నారు. కథ బాగుంటే కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలకు, ఇలాంటి కొత్త ప్రయత్నాలుకు ప్రేక్షకుల ఆదరణ లభిస్తుంద న్నారు. సినిమా విజయం సాధించాలని కోరుకుం టున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు మాధవ్ కోదాడ మాట్లాడుతూ, జర్నలిజం, రాజకీయం నేపథ్యంలో వస్తున్న థ్రిల్లర్ మూవీ అన్నారు. ఊహించని మలుపులతో సినిమా ఉంటుందన్నారు. చిత్ర నిర్మాత మారుతి శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లా డుతూ, సినిమా చిత్రీకరణపూర్తయిందని, ప్రస్తు తం సెన్సార్ సన్నాహాల్లో ఉన్నామని త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

## 'మారుతినగర్ సుబ్రహ్మణ్యం'

కథలో ముందుండి, కథను ముందుకు నడిపించే నాయకుడిని కథానాయకుడు అంటారు. విలక్షణ నటుడు రావు రమేష్ తొలిసారి ఆయన నాయకుడిగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఆయన పోషించబోయేది రెగ్యులర్ హీరో రోల్ మాత్రం కాదు. కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమా చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మధ్యకాంలో ప్రేక్షకులుకంటెంట్ బేస్డ్ సినిమాలను ఆదరిసు





న్నారు. హిందీలో ఆయుష్మాన్ ఖురానా, రాజ్‌కుమార్ రావు, నవాజుద్దీన్ సిద్ధిఖీ వంటి నటులు చేసే సినిమాల తరహాలో ఈసినిమా ఉండబోతోంది.. రావు రమేష్ టైటిల్ పాత్రలో పీబిఆర్ సినిమాస్ సంస్థ ప్రొడక్షన్ నెం.2గా రూపొందుతోంది.. ఈచిత్రానికి మారుతినగర్ సుబ్రహ్మణ్యం టైటిల్ పెట్టారు. పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ మూవీస్ పుష్ప, కేజీఎఫ్ , ధమాకా తర్వాత ఆయన ఫుల్ లెంగ్త్ రోల్ చేస్తున్న చిత్రమిది.. ఇందులో నటి ఇంద్రజ కీలకపాత్రలో నటిస్తున్నారు.లక్ష్మణ్ కార్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. దర్శకుడు లక్ష్మణ్ కార్య మాట్లాడుతూ, వినోదాత్మక కుటుంబ కథాచిత్రమన్నారు. రావు రమేష్‌గారు లీడ్‌రోల్ చేయటానికి అంగీకరించటం మా ఫస్ట్ సక్సెస్ అన్నారు. కథ నచ్చి ఆయన ఒకే చేశారన్నారు. నడి వయసులో ఉన్న మధ్యతరగతి నిరుద్యోగ జీవితంలో క్షణక్షణం జరిగే ట్విస్టులతో రెండు గంటల పాటు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందన్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## సినిమా పూర్తయ్యే వరకూ తలస్నానం చేయలేదు: రితిక సింగ్

జాతీయ అవార్డు గ్రహీత, 'గురు' సినిమా ఫేమ్ రితిక సింగ్ ప్రధానపాత్రలో రూపందిన సర్వైవల్ క్రైమ్‌థ్రిల్లర్ డ్రామా 'ఇన్ కార్'.. ఇన్‌బాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై అంజుమ్ ఖురేషీ, సాజిద్ ఖురేషి నిర్మిస్తున్న ఈచిత్రానికి హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో రూపొందిన ఈచిత్రంలో సందీప్ గోయత్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ కీలకపాత్రల్లో నటిస్తుననఆనరు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రాన్ని మార్చి 3న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా రితికసింగ్ మీడియాతో మాట్లాడారు. చాలా సీరియస్, కంప్లీట్ రాఫిల్మ్ అన్నారు. ఈసినిమా షూటింగ్ చాలా డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు. ఈపాత్ర చేసే అవకాశం ఇచ్చిన దర్శకుడు




హర్షకు ధన్యవాదాలు అని తెలిపారు. చాలా భావోద్వేగానికి గురిచేసిన చిత్రమన్నారు. చివరి క్షణం వరకు పోరాడే పాత్ర చేశానని వివరించారు. కొన్ని సీన్లు చేస్తున్నపుడు టీం అంతా ఏడ్చేసిందన్నారు. అందరూ చూడా ల్సిన సినిమా అని అన్నారు. దాదాపు షూటింగ్ కార్‌లో చేశామని, ఈ కథకు కంటిన్యూటీ చాలా ముఖ్యవని, ఈసినిమా పూర్తయ్యే వరకూ తలస్నానం చేయలేదన్నారు. దర్శకుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ, యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమన్నారు. సమాజంలో కొందరు మహిళలు మానసికంగా, శారీరకంగా ఎలా హింసకు గురవుతున్నారో చూపించామన్నారు. రితిక సింగ్ అద్భుతంగా నటించారని, ఇది ఒక సవాల్‌తో కూడుకున్న పాత్ర అన్నారు. ఈసినిమా కోసం దాదాపు 32 రోజులపాటు ఆమె తలస్నానం చేయకుండా ఒకే డ్రెస్‌తో ఉన్నారని అన్నారు. చాలా అంకితభావంతో నటించారని అన్నారు. ఈసినిమాతో తప్పకుండా ఆమెకు మరో జాతీయ అవార్డు వస్తుందనే నమ్మకం ఉందన్నారు ఈచిత్రంలో రితిక సింగ్‌తోపాటు సందీప్ గోయర్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ తదితరులు నటిస్తున్నారు.

## 'భీమదేవరపల్లి బ్రాంచి' టీజర్


ఎబి సినిమాస్ మరియు నిహాల్ ప్రొడక్షన్స్ పతాకంపై అంజి వల్లుమాన్, రాజవ్వ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కీర్తి లత గౌడ్, అభిరామ్ , రూప శ్రీనివాస్, సాయిప్రసన్న నటీనటులుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజానరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఇంతకుముందు ఎంతో మంది దర్శకులు, నిర్మాతలు



స్వయంగా రామ్‌గోపాల్‌వర్మ తన సినిమాలో నటించమని అడిగినా నో చెప్పిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్‌నాగేశ్వర్ , సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ , నేతలు అద్దంకి దయాకర్ ఈ చిత్రంలో నటిస్తుండటం విశేషం.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌నుతాజాగా తెలంగాణ మంత్రి కెటిఆర్ చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడారు.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం టీజర్‌ను చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అన్నారు. అలాగే మంచి మెసేజ్ ఉన్న సినిమా అని తెలుస్తోందన్నారు. పూర్తిసినిమాను తప్పకుండా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత డాక్టర్ బత్తిని కీర్తి లత గౌడ్ మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకులకు ఎంతగానో రీచ్ అవుతుందన్నారు.

## 'దాస్ కా ధమ్కీ' షూటింగ్ కంప్లీట్

డైనమిక్ హీరోవిశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ' అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. విశ్వక్ ఈచిత్రానికి కథానాయకుడు, దర్శకుడు, నిర్మాత కూడా.. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తున్నారు. శనివారంతో ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. త్వరలో రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయనున్నామని మేకర్స్ తెలిపారు. ఇప్పటి వరకూ విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచిస్పందన వచ్చింది. పాటలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి.. ట్రైలర్ నేషనల్ వైడ్‌గా ట్రెండన అవుతోంది.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్నఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ నటిస్తున్నారు.



## 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు' రిలీజ్ డేట్



ఫ్యామిలీ కథాచిత్రాలకు కేరాఫ్ గా నిలిచిన స్టార్ డైరెక్టర్ ఎస్వీ.కృష్ణారెడ్డి. తాజాగా తెరకెక్కించిన చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు'.. కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్మ క్రియేషన్స్ , ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసినిమా మార్చి 3న ప్రేక్షకుల ముందకు రాబోతోంది.. ఇతర పాత్ర ల్లో ఇండస్ట్రీలోని ప్రముఖ నటీనటులు కన్పించనున్నారు.. తన చిత్రాలకు కథ,స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం వహించే ఎస్వీకృష్ణారెడ్డి ఈచిత్రానికి మాటలు కూడ రాయటం విశేషం.. సునీల్, కృష్ణ భగవాన్, సన, ప్రవీణ్, సప్త గిరి, అజయ్‌ఘోష్, రాజా రవీంద్ర, సురేఖవాణి, పృధ్వీ,చలాకీ చంటి, సూర్య నటిస్తున్నారు.



# వణికిస్తున్న మరో వైరస్

## అడెనో వైరస్‌తో బెంగాల్‌లో ఆందోళన



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** కరోనా వైరస్ మహమ్మారినుంచి బయటపడుతున్నామని సంతోషించేలోపే ప్రపంచాన్ని మరో వైరస్ చుట్టుముడుతోంది. అదికూడా భారత్‌లోనే వెలుగులోకి వస్తున్నదని చెపుతుంటే మరింత ఆందోళన కలుగుతోంది. కొద్దిరోజులుగా పశ్చిమబెంగాల్‌ను అడెనో వైరస్ టెన్షన్ పుట్టిస్తోంది. కొంతకాలంగా ఈవైరస్ బారిన పడిన చిన్నారులు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. అడెనోతో పెద్దలు కూడా అనారోగ్యం బారినపడుతున్నారు. ఇంచుమించు జనవరి నుంచి ఈకేసులు పెరుగుతున్నాయి. వీరిలో ఎక్కువగా జలుబు, జ్వరం, గొంతు నొప్పి, ఊపిరితిత్తుల సమస్యలతోపాటు న్యుమోనియా వంటి లక్షణాలున్నాయి. ఈ రోగులు దగ్గడం, తుమ్మడంతోపాటు ఒకరిని తాకడం వల్లకూడా మరొకరికి సోకే ప్రమాదం ఉంది. అడెనోవైరస్‌ను అంత తేలికగా తీసుకోకూడదని చెపుతున్నారు. గుండెసంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు రోగనిరోధకశక్తి తక్కువ ఉన్నవాళ్లు శ్వాస సంబంధిత వ్యాధులున్నవారిపై ఈ వైరస్‌ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని చెపుతున్నారు. ఈ వైరస్‌సోకిన వారికి ఎలాంటిప్రత్యేక చికిత్సలులేవు. లక్షణాలను బట్టి వైద్యం చేస్తున్నారు. కొంతమంది పిల్లల్ని ఐసియులో ఉంచి చికిత్స చేస్తున్నారు. మరికొందరికి ఆక్సిజన్‌కూడా ఏర్పాటుచేయాల్సి వస్తోంది. స్వాబ్‌టెస్ట్‌ద్వారా ఈ వైరస్‌ను గుర్తిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే మేలని అంటున్నారు. ఈ వైరస్ వ్యాప్తినిముందు అత్యవసరంగా అరికట్టాలని చెపుతున్నారు.కరోనా మార్గదర్శకాల తరహాలోనే తరచూ చేతులను సబ్బునీళ్లతో కనీసం 20 సెకన్లపాటు శుభ్రంచేసుకోవాలి. మాస్కులు ధరించాలని, ముక్కునోరు కర్చీఫ్ అడ్డుపెట్టుకోవాలని, షేక్‌హ్యాండ్ మానుకోవాలని చెపుతున్నారు. ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే ఈకేసులు క్రమేపీ పెరుగుతున్నాయి.అడెనోవైరస్ లక్షణాలుంటే వైద్యుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు. చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. పెద్దవారికి కూడాసోకే అవకాశం ఉంది. కాబట్టి అప్రమత్తత అవసరం అంటున్నారు. అడెనోవైరస్ భయం పశ్చిమబెంగాల్ చుట్టుపక్కల రాష్ట్రాలను వెంటాడుతోంది. ఒకరినుంచి మరొకరికి సోకే ప్రమాదం ఉండటంతో అందరిలో టెన్షన్ మొదలైంది.బెంగాల్‌లో ఇప్పటికే ఒకటిరెండు మరణాలు సంభవించాయి.అయితే ప్రభుత్వంనుంచి మాత్రం అధికారికంగా నిర్ధారణ కాలెదు.

## భారత గగనతలంపైనా గతేడాది ఓ బెలూన్..
## అది నిఘా బెలూనా.? కాదా..?
## తేల్చలేకపోయామన్న రక్షణవర్గాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత గగనతలంపైనా అనుమానాస్పద బెలూన్ ఒకటి యేడాది క్రితం కనిపించిన ఉదంతాన్ని రక్షణవర్గాలు గుర్తు చేశాయి. అయితే, అది నిఘా బెలూన్‌గా ఆ సమయంలో భావించలేదని ఆ వర్గాలు పేర్కొన్నాయి. అప్పట్లో దానిని వాతావరణ పరిశీలన కోసం పొరుగు దేశం ఏదైనా వదిలితే దారి తప్పి వచ్చినట్లుగా భావించామని ఆ వర్గాలు తెలిపాయి. అంతేగాక ఆ బెలూన్ చైనా నుంచి వచ్చిందా లేదా మయన్మార్ నుంచి వచ్చిందా స్పష్టంగా చెప్పలేమన్నారు. తాజా పరిణామాల్లో అమెరికా గగనతలంపై చైనా నిఘా బెలూన్ల వ్యవహారం వెలుగు చూడటం, వాటిలో కొన్నింటిని అమెరికా రక్షణశాఖ కూల్చి వేయడంతో భారత రక్షణశాఖ అలర్టయింది. గతేడాది భారత్‌లోని అండమాన్,నికోబార్ దీవులపై ఆకాశంలో ఓ పెద్ద బెలూన్‌లాంటి వస్తువును స్థానికులతోపాటు రక్షణశాఖ అధికారులు గుర్తించారు. అది భారత్‌లోని పలు రాడార్ వ్యవస్థలను తప్పించుకొని వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, ఆ సమయంలో అది ఎక్కడి నుంచి వచ్చింది..? దానిని ఏ ఉద్దేశంతో ప్రయోగించారు..? కూల్చేయాల్నా..? వద్దా..? అనేది నిర్ణయించేలోపే అది సముద్ర గగనతలంలోకి వెళ్లిపోయిందని అధికారులు పేర్కొన్నారు. ముమ్ముందు అలాంటి బెలూన్లు కనిపిస్తే..వాటిని వెంటనే పసిగట్టి..అవి నిఘా బెలూన్లా..? కాదా..? అనేది వేగంగా గుర్తించి చర్యలు తీసుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి. వాటిని కూల్చేందుకు అమెరికా మాదిరిగా ఖరీదైన సైడ్‌విండర్ క్షిపణులు కాకుండా..యుద్ధ విమానాలు లేదా భారీ మెషిన్ గన్‌లు అమర్చిన రవాణా విమానాలను వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి.

## సిద్ధి జిల్లాలో ఘోర ప్రమాదం

# 15 మంది మృతి, 61 మందికి గాయాలు



**భోపాల్, ఫిబ్రవరి 25:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సిద్ధిజిల్లాలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 15 మంది చనిపోయారు. వీరిలో ఎక్కువమంది కోల్ గిరిజనులు కావడం గమనార్హం. కోల్‌మహాకుంభ్‌మేళాను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సాత్నా జిల్లాలో ప్రారంభించారు. చుర్హత్ రేవా హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదుపు తప్పిన ఒక ట్రక్కు మూడు బస్సులను ఢీకొనడంతో ఈప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా. ఈ మూడు బస్సుల్లోను సిద్ధి, సింగ్రౌలి జిల్లాలకు చెందిన గిరిజనులే మహాకుంభ్‌లో పాల్గొనేందుకు వెళుతున్నారు. ఈ మూడు బస్సులను ఒక టర్నింగ్ పాయింట్‌కు అతిసమీపంలో పార్కుచేసి ఉంచారు. మోహానియా టన్నెల్‌కు సమీపంలో ఉన్న టర్నింగ్ పాయింట్‌వద్ద నిలిపి ఉన్న ఈ బస్సులను ట్రక్కు అదుపు తప్పి ఢీకొన్నది. ఎనిమిది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరో ఏడుగురు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుసైడు షాపులనుంచి తినుబండారాలు కొనుగోలు చేసుకునేవారు ఎక్కువగా మృతిచెందినట్లు తేలింది. మొత్తంగా చూస్తే 15 మంది చనిపోయారు. 61 మంది తీవ్రంగా గాయపడినట్లు తేలింది. వీరిని రేవా, సిద్ధి జిల్లా ఆసుపత్రుల్లో చేర్చారు. సాత్నా జిల్లాలోనే ఉన్న శివరాజ్‌సింగ్ చౌహాన్ కేంద్రహోంమంత్రి అమిత్‌షాలు వెంటనే స్పాట్‌కు తరలివెళ్లారు. బిజెపి అధ్యక్షుడు విడిశర్మ, ఇతరులు కూడా ఆప్రాంతానికి తరలివెళ్లారు. మృతులు కుటుంబాలకు ఒక్కొక్కరికి పదిలక్షల పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలపాలయినవారికి రెండు లక్షల రూపాయలు, స్వల్పగాయాలయిన వారికి లక్షరూపాయలు పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, వారి విద్యార్హతల ఆధారంగా ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ పథకాల పరిధిలో ఉచిత పక్కాగృహాన్ని మంజూరు చేస్తామన్నారు. ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, రోడ్ల పరిస్థితులను అధ్వాన్నంగా మార్చిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

మృతుల కుటుంబాలకు 50 లక్షలు పరిహారం ఇవ్వాలని, తీవ్రంగా గాయపడిన వారికి 25 లక్షలు, స్వల్పగాయా లయిన వారికి పదిలక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు.

# కోర్టుల్లో పెండింగ్ కేసులపై కిరెణ్ రిజిజు ఆందోళన

## అది జడ్జీల తప్పుకాదు, వ్యవస్థలోనే లోపమని వ్యాఖ్య



**ఉదయ్‌పూర్, ఫిబ్రవరి 25:** దేశంలోని కోర్టుల్లో భారీగా పేరుకుపోయిన పెండింగ్ కేసులపై కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెణ్‌రిజీజు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో న్యాయమూర్తుల తప్పేమీ లేదని, వ్యవస్థలోనే లోపాలున్నాయని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఉదయ్‌పూర్‌లోని మోహన్‌లాల్ సుఖాడియా యూనివర్సిటీలో శనివారం 'సస్టెయినెబుల్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా: ఎవల్యూషన్ అండ్ లీగల్ పర్‌స్పెక్టివ్' అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో రిజీజు ప్రసంగించారు.

'దేశంలో పెండింగ్ కేసులు 4.90 కోట్లు దాటాయి. ఈ స్థాయిలో పెండింగ్ కేసులుండటం దేశానికీ, సమాజానికీ ఏమాత్రం మంచిది కాదు. న్యాయమూర్తుల పరిస్థితి కూడా ఏమంత బాగాలేదు. రోజుకు ఒక్కో న్యాయమూర్తి 50..60 కేసులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పాత కేసులు పరిష్కరిస్తున్నప్పటికీ..కొత్త కేసులు రెట్టింపు సంఖ్యలో వస్తున్నాయ్' అని ఆయన పేర్కొన్నారు.' కోర్టుల్లో పెండింగ్ కేసులు ఈస్థాయిలో ఎందుకు పెరుగుతున్నాయని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి న్యాయమూర్తులు ఎంత కష్టపడ్తారో వారికి తెలియదు. ఇందుకు జడ్జిలను నిందించకూడదు. వ్యవస్థలోనే లోపాలున్నాయి. పెండింగ్ కేసులు తగ్గాలంటే దేశవ్యాప్తంగా న్యాయస్థానాల్లో సాంకేతికతను విరివిగా వాడాల్సి ఉంది. హైకోర్టులు, దిగువ కోర్టులు, ట్రిబ్యునళ్లలో సాంకేతికతను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటికే కొన్ని హైకోర్టులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల విచారణ చేపడుతున్నాయి. ఇది శుభ పరిణామం' అని రిజీజు అన్నారు. పెండింగ్ కేసుల కొండను తగ్గించడానికి సాంకేతికతను వాడటం అతిపెద్ద ఆయుధమని ఆయన అన్నారు. న్యాయ వ్యవస్థను కాగితరహితంగా మార్చడమూ..ఇందులో భాగమని ఆయన పేర్కొన్నారు. పర్యావరణపరంగానూ ఇది మేలు చేస్తుందన్నారు. గ్రీన్ ఎనర్జీ విషయంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉన్నదన్నారు.

# అఖిలేష్‌పై అసెంబ్లీలో సిఎం యోగి ఫైర్



**లక్నో, ఫిబ్రవరి 25:** అసెంబ్లీలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాది చీఫ్ అఃలేష్‌యాదవ్ మధ్య మాటల యుద్ధం నడిచింది. ఓ హత్యకేసులో సాక్షిగా ఉన్న వ్యక్తిని బహిరంగంగా చంపడంపై సభలో వీరిద్దరిమధ్య మాటల తూటాలుపేలాయి. ఈ సందర్భంగా సీఎం యోగి మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తేలేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసారు. రాజుపాల్ హత్యకేసులోప్రధాన సాక్షి అయిన ఉమేష్‌పాల్ దారుణ హత్యకు గురయ్యాడు. తన నివాసంలో ఉండగానే కొందరు గుర్తు తెలీని వ్యక్తులు పెట్రోలు బాంబులతో దాడిచేసి కాల్పులుజరపడంతో ఆయన మృతిచెందారు. అయితే యుపి అసెంబ్లీ సమా వేశాల్లో భాగంగా ఈ దారుణఘటనపై యోగి సర్కార్‌పై మాజీ సిఎం అఃలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఈ ఘటనలోయుపి ప్రభుత్వం పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని సభలో ఫైర్ అయ్యారు. ఉమేష్ హత్యలో గ్యాంగ్ వార్ వంటిపరిస్థితి కనిపించదన్నారు. ఈ క్రమంలోనే అఃలేష్‌కు సిఎం యోగి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ బాధితుల కుటుంబం ఆరోపించిన అతిక్ అహ్మద్ సమాజ్‌వాది పార్టీకి చెందిన వ్యక్తి. చమాజీ ఎంపి అన్నారు. మీరు నేరస్తులకు మద్ద తిస్తున్నారు. వారికి పూలమాలలువేసి స్వాగతిస్తున్నారు. తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలగురించి నాటకాలు ఆడుతున్నారంటూ ఘాటుగా స్పందించారు. మాఫియాలో అతిక్ అహ్మద్‌కూడా భాగమేనని ఇలాంటి చర్యలు అసలు సహించబోమన్నారు. మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మాఫియాకు గాడ్‌పాదర్ అఃలేష్‌యాదవ్ అంటూ ఆయనవైపు వేలుచూపిస్తూ యోగి వ్యాఖ్యలు చేసారు. దీనితోసభలో గందరగోళం నెలకొంది. అఃలేష్ సైతం నేరస్తులు మీవాళ్లే అంటూ ఎదురుదాడికి దిగారు. రామరాజ్యంలోపోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు. పట్టపగలే కాల్పులు జరుగుతున్నాయని, బాంబులు విసురుతున్నారని సాక్షిని చంపారని పోలీసులు ఏంచేస్తున్నట్లని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్లు ఎక్కడున్నాయి. ఇది సినిమా షూటింగా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. 2015లో రాజుపాల్ హత్య జరిగింది. రాజుపాల్ అలహాబాద్ పశ్చిమ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. విజయం సాధించిన కొద్దినెలల్లోనే ఈ దారుణం జరిగింది. ఇక ఎన్నికల్లో మాజీ ఎంపి అతిక్ అహ్మద్ సోదరుడు ఖలీద్ అజీంను రాజుపాల్ ఓడించాడు. మరోవైపు ఈ కేసులో అతిక్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అష్రఫ్‌లు నిందితులుగా ఉన్నారు.

# థాకరేతో కేజ్రీవాల్ భేటీ

## ముంబయి రాజకీయాల్లో వేడి



**ముంబయి, ఫిబ్రవరి 25:** ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మహా రాష్ట్రలో శివసేన బాలాసాహెబ్‌ఠాక్రే అధినేత ఉద్ధవ్ థాక్రేను కలిసారు. ముంబయిలోని బాంద్రాలో ఉద్ధవ్ నివాసంలో జరిగిన ఈ సమా వేశంలో పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఎంపిలు రాఘవ్ ఛద్దా, సంజయ్‌రౌత్‌లు కూడా పాల్గొన్నారు. కేజ్రీవాల్‌కు ఉద్ధవ్ ఆయన తనయుడు ఆదిత్యథాక్రే, భగ వంత్ మాన్‌లను స్వయంగా స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి మాతోశ్రీకి వచ్చినందుకు ట్విట్టర్‌లో ఆదిత్య ధన్యవా దాలు తెలిపారు. ఉద్ధవ్ మాట్లాడుతూ దేశాన్ని బలోపేతంచేసే మార్గాలపై నేతలంతా చర్చించినట్లు తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లోఅనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. మోడీ నేతృత్వంలోని బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు విపక్షాలన్నీ ఐక్యంగా పోరాటంచేయాలనినిర్ణయించుకున్నట్లు తెలిపారు. మూడేళ్లుగదా ఉద్ధవ్‌ను కలవాలనుకుంటున్నా కోవిడ్ ఇతర కారణాలవల్ల కలవలేకపోయానని కేజ్రీవాల్ తెలిపారు. శివసేన పార్టీపేరు, గుర్తును మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే వర్గం లాక్కున్నదని విమర్శించారు. థాకరేకు మద్దతిస్తూ భవిష్య త్తులోజరిగే ఎన్నికల్లో ఉద్ధవ్ గెలుస్తారని ధీమాప్రకటించారు. హటాత్తుగా థాకరేతో కేజ్రీవాల్ భేటీకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది బృహన్‌ముంబయి మున్సిపల్‌కార్పొరేషన్ ఎన్నికలు జరగను న్నాయి. ఢిల్లీమున్సిపల్‌ఎన్నికల్లో గెలిచి జోష్‌లో ఉన్న ఆప్‌బిఎంసి ఎన్నికలపై సైతం దృష్టిపెట్టే యోచనలో ఉంది. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో ఆప్ ఉద్ధవ్‌శివసేన రెండూకలిసి పోటీచేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి స్పష్టతమాత్రం రాలేదు. ఇదేవిషయమై కేజ్రీవాల్ వివరణను కూడా దాటవేసారు. ఎన్నికలొస్తే మీకే తెలుస్తుందన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 180, మృతులు జీరో

## దేశంలో మొత్తం బాధితులు 4,46,85,799

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 180 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,799కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,945 మందికోలుకోగా 2090 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,764కుచేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,516కి చేరగా,79,88,953 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,570కి చేరింది. అందులో 67,57,713మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,616చేరింది.అందులో 40,33,073మంది కోలుకున్నారు.40,311 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,826కి చేరింది. అందులో 35,56,709 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచదేశాలను వీడని మహమ్మారి

## 67.95 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు, 67.97 లక్షలకు చేరిన మృతులు




**జెనీవా, ఫిబ్రవరి 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. శనివారం నాటికి ప్రపంచంలో మొత్తం 67.95 కోట్లమందికిపైగా వైరస్‌బారినపడి 67.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,558 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.61 కోట్లమందికి కరోనాసోకి 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6468 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమంది చనిపోయారు. మరో 7754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42 కోట్లకుపైగా బాధితులుంటేవారిలో 15.36 లక్షలమందిచనిపోయారు. మరో 15,530 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.80 కోట్లకుపైగా నమోదుకాగా 13.50 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.62కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.10 లక్షలమంది చనిపోయారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికికరోనాసోకి 2,58,576 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,077 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరా డుతు న్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 26,076 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ నమోదుకాగా మరో 1,34,831 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి.

## అమెరికాలో తుపాకీతో కాల్చుకుని
# బిలియనీర్ ఆత్మహత్య!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల సంస్థ లీ ఈక్విటీ అధినేత, బిలియనీర్ థామస్ లీ (78) ఆత్మహత్య చేసుకున్నారు. తన ఆఫీసులోనే తుపాకీతో కాల్చు కుని ఆయన చనిపోయినట్లు న్యూయార్క్ పోస్ట్ కథనం వెల్లడించింది. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియ రాలేదు. అమెరికా కాలమానం ప్రకారం, గురువారం ఉదయం మన్‌హట్టన్‌లోని తన కార్యాలయానికి వచ్చిన థామస్ లీ చాలా సేపటి వరకు గది నుంచి బయ టకు రాలేదు. దీంతో ఆయన వ్యక్తిగత సిబ్బంది లోపలికి వెళ్లి చూడగా లీ బాత్రూమ్‌లో రక్తపు మడుగులో కనిపించారు. దీంతో వెంటనే ఆమె 911కు కాల్ చేసింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకునేలోపే ఆయన మరణించారు. ఆయన తలకు బులెట్ గాయమైమంది. లీ తనను తాను కాల్చుకుని మరణించి ఉంటారని పోలీసులు వెల్లడించినట్లు అమెరికా మీడియా కథనాలు తెలిపాయి. ఆయన మరణంపై కుటుంబసభ్యులు ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే అందులో మృతికి గత కారణాలను వారు పేర్కొనలేదు. 78యేళ్ల లీ అమెరికాలో ప్రముఖఇన్వెస్టర్, ఫైనాన్షియర్.ప్రైవేట్‌ఈక్విటీ మార్కెట్, పెట్టుబడి వ్యాపారాలకు ఆయనను మార్గదర్శకుడిగా భావిస్తారు. 1974లో థామస్ హెచ్ లీ పార్ట్నర్స్ పేరుతో ఒసంస్థ స్థాపించారు. ఆ తర్వాత 2006లో లీ ఈక్విటీని ప్రారంభించారు. దాదాపు 5 దశాబ్దాలుగా వందలాది సంస్థల్లో ఆయన 15 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టారు. వ్యాపారవేత్తగానే కాకుండా, దాతగా ఆయనకు మంచి పేరుంది. దిలింక్లన్ సెంటర్, మ్యూజియం అండ్‌మోడ్రన్ ఆర్ట్, బ్రాండీస్ యూనివర్సిటీ,హార్వర్డ్ యూనివర్శిటీ, మ్యూజియం ఆఫ్ జెవిష్ హెరిటేజ్‌వంటి సంస్థల్లో ఆయన ట్రస్టీహోదాలో బోర్డు సభ్యుడిగా వ్యవహరించారు.

## ట్రంప్‌ను అంతమొందిస్తాం: ఇరాన్ తీవ్ర హెచ్చరిక



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికా, పశ్చిమ దేశాల ఆంక్షలతో సతమతమవుతోన్న ఇరాన్ ఆయుధ సంపత్తిని పెంచుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ క్రమం లోనే తాజాగా ఓ క్రూజ్ క్షిపణిని అభివృద్ధి చేసింది. ఈ సందర్భంగా ఆ దేశ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఒకరు మాట్లాడుతూ తమ టాప్ కమాండర్‌ను చంపినందుకు అగ్రరాజ్యంపై ప్రతీకారం తీర్చుకుంటామని అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను అంతమొందిస్తామంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. 1చ650 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించే క్రూజ్ క్షిపణిని ఇరాన్ అభివృద్ధి చేసిందని రెవల్యూషనరీ గార్డ్స్ ఏరోస్పేస్ ఫోర్స్ అధినేత అమిరాలి హాజీజాదే వెల్లడించారు. ఈ సందర్భంగా ఇరాన్ అధికారిక టివి ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన అమెరికాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2020లో బాగ్దాద్‌లో అమెరికా జరిపిన డ్రోన్ దాడిలో ఇరాన్ మిలిటరీ కమాండ్ ఖాసీమ్ సులేమాని మరణించారు. దానికి ప్రతీకారంగా ఇరాక్‌లోని అమెరికా దళాలపై మాబలగాలు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించాయి. అయితే అమా యక సైనికులను చంపాలన్నది మా ఉద్దేశంకాదు. మా లక్ష్యం ట్రంప్. ఆయనను అంతమొందించేందుకు ఎదురుచూస్తున్నాం. సులేమాని హత్యకు ఆదేశాలు జారీచేసిన మైక్ పాంపియో, ఆ దేశమిలిటరీ కమాండర్లు కూడా ప్రాణాలతో ఉండ కూడదు అని హాజీజాదే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సులేమానీ మరణం తర్వాత అమెరికా, ఇరాన్‌మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్న విషయం విదితమే. అగ్రరాజ్యంపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ పదేపదే హెచ్చరిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే రష్యాతో మిత్రబంధాన్ని పెంచుకుంటున్న ఇరాన్, మాస్కోకు డ్రోన్లనుకూడా సరఫరా చేసింది.ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా ఆ డ్రోన్లనుఉపయోగించడంపై అమెరికా సహా పశ్చిమదేశాలు ఆందోళనవ్యక్తం చేశాయి.

# బర్డ్‌ఫ్లూతో 11 యేళ్ల బాలిక మృతి

## అప్రమత్తంగా ఉండాలని డబ్ల్యూహెచ్ఒ హెచ్చరిక




**పారీస్, ఫిబ్రవరి 25:** హెచ్5ఎన్1 బర్డ్‌ఫ్లూ వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తోంది. కంబోడియాకు చెందిన 11 యేళ్ల బాలిక ఈ వైరస్‌తో ప్రాణాలు కోల్పోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. అన్ని దేశాలు బర్డ్‌ఫ్లూ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. జ్వరం, దగ్గు, గొంతునొప్పి లక్షణాలతో ఈ బాలిక ఫిబ్రవరి 16న తీవ్ర అనారోగ్యానికి గురైంది. పరీక్షలు నిర్వహించగా బర్డ్‌ఫ్లూ ఉన్నట్లు తేలింది. అయితే ఆ అమ్మాయి మృతి చెందింది. అనంతరం బాలిక తండ్రి సహా ఆమెతో సన్నిహితంగా మెగిలిన 12 మంది నమూనాలను అధికారులు సేకరించారు. తండ్రికి కూడా పాజిటివ్‌గా ఉన్నట్లు తేలింది. అయితే అతని లో ఎలాంటి లక్షణాలు లేవు. మిగతావారి నమూనాల ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది. వీరి పరిస్థితిపై కంబోడియా అధికారులతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తరచూ సంప్రదింపులు జరుపుతోంది. కోళ్లు, ఇతర పక్షుల్లో మాత్రమే కనిపించే బర్డ్‌ఫ్లూ వైరస్ మనుషులకు అత్యంత అరుదుగా సోకుతుంది. ఈ వైరస్ సోకిన పక్షులతో మనుషులకు డైరెక్ట్ కాంటాక్ట్ ఉంటేనే అది సోకే అవకాశముంది. అయితే బాలికకు, ఆమె తండ్రికి బర్డ్‌ఫ్లూ ఎలా సోకిందనే విష యంపై అధి కారులు ఆరా తీస్తున్నారు. వీరిద్దరు కోళ్లు, పక్షులతో సన్నిహితంగా మెలిగారా అనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే బాలిక నుంచే ఆమె తండ్రికి వైరస్ సోకిందా? అనే విషయంపై ఇప్పుడే ఎలాంటి అంచనాకు రాలేమని అధికారులు పేర్కొన్నారు. పక్షుల్లో బర్డ్‌ఫ్లూ వైరస్ కేసులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయని, కొందరు మానవులకు కూడా ఈ వైరస్ వ్యాపిస్తోందని డబ్ల్యూహెచ్ఒ చెప్పింది.

## కూచ్‌బెహార్‌లో కేంద్ర మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి



**కోల్‌కత్తా, ఫిబ్రవరి 25:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిసిత్‌ప్రామాణిక్‌కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌కువెళుతుండగా ఈ రాళ్లు రువ్విన సంఘటన చోటుచేసుకోవడంతో పోలీసులు జోక్యంచేసుకుని అల్లరి మూకలను చెదరగొట్టారు. మంత్రి ప్రమాణిక్ మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులే ఈచర్యలకు పాల్పడినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి వాహనానికి ఉన్న విండ్‌షీల్డ్ మొత్తం ఈ రాళ్లదాడిలో దెబ్బతిన్నది. గుంపులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్‌నుప్రయోగించారు. కూచ్‌బెహార్‌నుంచే కేంద్రమంత్రి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర మంత్రి అయిన తనకే రక్షణ కరువయితే ఇక సామాన్యప్రజల సంగతేమిటని ఈ సందర్భంగా ఆయన మమతా బెనర్జీపై ధ్వజమెత్తారుర. బెంగాల్‌లోకొనసాగుతున్న ప్రజాస్వామ్యం ఎలా ఉందే ఈ సంఘటన రుజువు చేస్తోందని ఆయన విమర్శించారు. స్థానిక బిజెపి కార్యాలయానికి వెళుతున్న సమయంలోనే ఆయన కాన్వాయ్‌పై ఈ దాడిజరిగింది. ఒక గిరిజనుడి మృతిపట్ల స్థానికులు కేంద్రమంత్రిపై ఆగ్రహంతో ఉన్నారని, బిఎస్ఎఫ్‌దళాలు ఈ ఘాతుకానికి పాల్పడ్డాయి. హోంశాఖపరిధిలోనే బిఎస్ఎఫ్ పనిచేస్తున్న సంగతి తెలిసిందే. టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ గిరిజనుడి హత్యలోప్రజల ఆందోళనను ప్రామాణిక్ అణిచివేస్తున్నారని, వాస్తవాలను బయటికి రానీయడంలేదని ఆరోపించారు. ఈసంఘటనపై ప్రామాణిక్‌కు వ్యతిరేకంగా నిరసనప్రదర్శనలు చేయనున్నట్లుకూడా ప్రకటించింది. టిఎంసి నేత ఉదయన్‌గుహా మాట్లాడుతూ ఈప్రాంతానికి ప్రామాణిక్ వచ్చినపుడల్లా నల్లజెండాలు ప్రదర్శిస్తామని ప్రకటించారు.

# 20 లక్షల వాహనాలు తుక్కులోకి!

**భువనేశ్వర్, ఫిబ్రవరి 25:** రోడ్లపై రవాణాకు పట్టు కోల్పోయి, 15 యేళ్లుపైబడిన 20 లక్షలకుపైగా వాహనాలను రద్దు చేయనున్నారు. ఒడిశా రాష్ట్ర వాణిజ్య, రవాణా శాఖ మంత్రి టుకుని సాహు అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు. రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ పాలసీ-2022 ప్రకారం, వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి 20 లక్షలకుపైగా వాహనాలను దశల వారీగా రోడ్ల నుంచి తొలగిస్తామన్నారు. 15 యేళ్లకుపైగా రవాణాలో ఉపయోగిస్తూ పట్టు కోల్పోయిన 20,39,500 వాహనాలను గుర్తించామన్నారు. రద్దు చేయనున్న వాహనాల్లో 12,99,351 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని తెలిపారు. దీనికి సంబంధించి స్క్రాపింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. డొక్కు వాహనాలు రద్దు చేయడంతో వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం స్క్రాపింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

## ఈ ఐదుగురు క్రికెటర్లే

# ఐపిఎల్ హీరోలు!




### బిసిసిఐ మాజీ బాస్ దాదా జోస్యం

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఐపిఎల్‌లోనే కాకుండా భవిష్యత్తు ఐపిఎల్‌లో కూడా ఐదుగురు ఆటగాళ్లు స్టార్లుగా ఉంటారని బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ ప్రకటించాడు. టాటా ఐపిఎల్‌ను వీరు మరింత గొప్పగా మారుస్తారని దాదా చెప్పాడు. సూర్యకుమార్‌యాదవ్ తన లిస్టులో టాప్‌ప్లేస్‌లో ఉన్నాడన్నాడు. పృథ్వీషా చాలా ట్యాలెంట్ ఉన్న ప్లేర్ అని టి20 ఫార్మాట్‌లో అతడు అద్భుత ఆటగాడని అన్నాడు. అలాగే రిషబ్‌పంత్‌కూడా. ఇప్పుడే ప్రపంచం ఆతని కాళ్లదగ్గర ఉందని, అందుకే రిసబ్‌పంత్ నెంబర్‌టూ అని అన్నాడు.
అలాగే రుతురాజ్‌గైక్వాడ్‌పై ఒక లుక్కేసి ఉంచాలన్నాడు. ఈ ముగ్గురు బ్యాటర్లను అందరూ గమనించాలని దాదా చెప్పాడు. వీళ్లంతా కూడా తమ టాప్‌క్లాస్ ఆటతో పాపులర్ అయిన వాళ్లేనని చెప్పాడు. ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 63 మ్యాచ్‌లు ఆడిన షా 12 అర్ధసెంచరీలతో 1588 పరుగులుచేసాడు. గత ఏడాది ఐపిఎల్‌లో పది మ్యాచ్‌ల్లో 283 పరుగులుచేసాడు. ఇక యాక్సిడెంట్‌కారణంగా ఐపిఎల్‌లో పంత్ ఆడటంలేదు. గత ఏడాది 14 మ్యాచ్‌ల్లో 340 పరుగులుచేసాడు.
తన కెరీర్‌లో మొత్తం 98 ఐపిఎల్‌మ్యాచ్‌ల్లో 2838 పరుగులుచేసాడు. గైక్వాడ్ అయితే గత సీజన్‌లో ఆరెంజ్‌క్యాప్‌కూడా సాధించాడు. కెరీర్‌లో 36 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడిన అతడు 1207 పరుగులుచేసాడు. వీటిలో పది అర్ధశతకాలు ఒకసెంచరీ ఉంది. ఇక బౌలర్లపరంగా చూస్తే ఆరెంజ్ ఆర్మీ పేస్‌గుర్రం ఉమ్రాన్ మాలిక్‌కూడా సూపర్‌స్టార్ అవుతాడని గంగూలీ జోస్యంచెప్పాడు. ఆతడు కనుక ఫిట్ ఉంటే దుమ్ముదులుపుతాడన్నారు. భవిష్యత్తులో ఉమ్రాన్‌కచ్చితంగా బడా ప్లేయర్ అవుతాడని స్పష్టంచేసాడు. ఐపిఎల్‌లో నిలకడగా 150 కిలోమీటర్లపైగా వేగంతో బంతులువేస్తూ అందరి దృష్టిని ఉమ్రాన్ ఆకర్షించాడు. ఇక చివరిలో శుభ్‌మన్‌గిల్‌కూడా మంచి భవిష్యత్తు ఉన్న ఆటగాడేనన్నాడు.
గత ఏడాది గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌గా వచ్చిన గిల్ 16 మ్యాచ్‌ల్లో నాలుగు అర్ధసెంచరీలతో 483 పరుగులుచేసాడు. ఇక మొత్తం సూర్యతోపాటు పృథ్వీషా, రిషబ్‌పంత్, రుతురాజ్‌గైక్వాడ్, ఉమ్రాన్ మాలిక్, శుభ్‌మన్‌గిల్ ఈ ఐదుగురికి ఐపిఎల్‌లో మంచి భవిష్యత్తు ఉందని గంగూలీ జోస్యం చెప్పాడు.

## ఎన్నో విక్టరీలు తెచ్చినా ఫెయిల్యూర్ కెప్టెన్ అనే అన్నారు!: కోహ్లీ భావోద్వేగం

**బెంగళూరు:** టీమిండియా కెప్టెన్‌గా జట్టుకు ఎన్నో విజయాలు అందించినా ఇప్పటికీ కోహ్లీని ఫెయిల్యూర్‌కెప్టెన్ అనే పేర్కొంటుండటం ఫ్యాన్స్‌కు ఆగ్రహం రప్పిస్తోంది. ఐసిసి టైటిల్ సాధించడంలో విఫలం అయినంతమాత్రాన ఫెయిలయినట్లు కాదని ట్రోల్స్‌చేస్తున్నారు. కోహ్లీ సారథ్యంలో2017 ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్‌లో పాకిస్థాన్‌చేతిలో ఓటమి పాలయిన భారత్ తర్వాత 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్, ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021 ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది. టి20 ప్రపంచకప్ 2021లో లీగ్‌దశలోనే టీమిండియా వెనక్కివచ్చేసింది. తర్వాత కెప్టెన్సీ బాధ్యతలనుంచి విరాట్ తప్పుకున్నాడు. ఐసిసి టైటిల్‌ను సాధించనందుకు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు తాజా ఇంటర్వ్యూలో కూడా కోహ్లీచెప్పాడు. ఐసిసి టోర్నీల్లో భారత జట్టును నాకౌట్ దశకు చేర్చినా తనను ఓ ఫెయిల్యూర్‌కెప్టెన్‌గానే చూసారని కోహ్లీ ఆవేదన వ్యక్తంచేసాడు. ఆర్సీబి జట్టులో పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ప్రతికెప్టెన్ తన జట్టుకు ఐసిసి టైటిల్‌ను అందించేందుకు అన్నివిధాలా యత్నిస్తాడని అలాగేనేను 2017ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్, 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోభారత జట్టుకు సారథ్యం వహించానని, జట్టుకు టైటిల్‌ను అందించడానికి నూరుశాతం కృషిచేసినట్లు చెప్పాడు. అయినా ఫెయిల్యూర్‌కెప్టెన్ అని వచ్చిన వ్యాఖ్యలు విమర్శలను తాను లెక్కచేయలేదన్నాడు. కొంతమంది క్రికెటర్లు ఇప్పటికీ కనీసం ప్రపంచకప్ గెలిచిన జట్టులోకూడా లేరు. వారిపరిస్థితి ఎలాఉంటుందో అర్ధంచేసుకోండని విరాట్‌అన్నాడు. ఇకమార్చి ఇండోర్‌వేదికగా ఆస్ట్రేలియాతోజరగుతున్న మూడోటెస్టుకు కోహ్లీసిద్ధం అవుతున్నాడు.




## ఆరుపరుగుల తేడాతో ఇంగ్లీష్‌జట్టుపై

# సఫారీ మహిళల విక్టరీ

**కేప్‌టౌన్:** మహిళల టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చరిత్రసృష్టించింది. సెమీఫైనల్‌లో ఇంగ్లండ్‌పై ఆరుపరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. తొలిసారి టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ముందుగా బ్యాటింగ్‌చేసి నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసిన దక్షిణాఫ్రికా ప్రత్యర్థిని ఎనిమిది వికెట్ల నష్టంతో 156 పరుగులకేపరిమితంచేసింది. చివరి ఓవర్‌లో ఇంగ్లండ్ విజయానికి 13 పరుగులు అవసరంకాగా దక్షిణాఫ్రికా బౌలర్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌కెప్టెన్ హీథర్‌నైట్‌ను బౌల్డ్‌చేయడంతో ఇంగ్లీష్‌జట్టు ఓటమి ఖాయమయింది. సరైన సమయాల్లో వికెట్లుతీసిన సఫారీ బౌలర్లు జట్టుకు విజయం తెచ్చారు. భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు ఓపెనర్లు డానియెల్లీ వ్యాట్ 30 బంతుల్లో 34, సోఫియా డంక్లీ 16 బంతుల్లో 28 పరుగులతోబోణీచేసారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 5.1 ఓవర్లలోనే 53 పరుగులు జోడించారు. ఓపెనర్లు దూకుడుగా ఆడుతున్న దశలో ఆరో ఓవర్ బౌలింగ్‌చేసిన షబ్నిమ్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌ను దెబ్బతీసింది. మూడు బంతుల వ్యవధిలో సోఫియా ఆలీస్ క్యాప్సీని పెవిలియన్‌కు చేర్చింది. ఈదశలో వ్యాట్, నాట్‌సివెర్‌బ్రంట్ 34 బంతుల్లో 40 పరుగులుచేసింది. మంచి దూకుడు చూపించారు. వ్యాట్ ఔట్ అయ్యాక బ్రంట్ సఫారీ బౌలర్లపై ఎదురుదాడిచేసింది. ఇంగ్లీష్‌జట్టుకు 30 బంతుల్లో 48 పరుగులు అవసరమైన దశలో ఇస్మాయిల్‌బౌలింగ్‌లోమూడుఫోర్లుబాదినబ్రంట్ 14 పరుగులు రాబట్టింది. ఇంగ్లండ్ గెలుపుసమీకరణం 24 బంతుల్లో 34పరుగులుగా మారింది కానీ 16.2 వోవర్‌లోబ్రంట్‌ను డిక్లెర్క్ ఔట్‌చేయడంతో మ్యాచ్‌మలుపు తిరిగింది. తర్వాత ఓవర్‌లో అయబొంగా ఖాకా మూడువికెట్లుతీసీ ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి ఓవర్‌లో హీథర్‌నైట్ బౌల్డ్‌కిఆవడంతో ఇంగ్లండ్ విజయానికి ఏడుపరుగులదూరంలో నిలిచింది. అంతకుముందు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు వోల్వార్ట్ 44 బంతుల్లో 53, తజిమ్‌బ్రిట్స్ 55 బంతుల్లో 68 అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ఇద్దరూ తొలివికెట్‌కు 13.4 ఓవర్లలో 96 పరుగులుచేసారు. నాలుగుపరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ మరిజన్నేకప్ 13 బంతుల్లో 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. సఫారీజట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసింది. దక్షిణాఫ్రికా జట్టు స్వదేశంలో అభిమానులమధ్య ఆదివారం ఆస్ట్రేలియాతో ఫైనల్ ఆడుతుంది.

## తండ్రికోచ్‌గా ఉన్న జట్టును వణికించిన తనయుడు ఆజమ్‌ఖాన్

**కరాచి:** పాకిస్థాన్ సూపర్2023లో ఇస్లామాబాద్‌యునైటెడ్ జట్టు బ్యాటర్ ఆజమ్‌ఖాన్ అదరగొట్టాడు. క్వెట్టా గ్లేడియేటర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో తొమ్మిదిఫోర్లు ఎనిమిది సిక్సులు బాదిన ఆజమ్‌ఖాన్ 42 బంతుల్లోనే 97 పరుగులుచేసాడు. దీనితోముందు బ్యాటింగ్‌చేసిన ఇస్లామాబాద్‌జట్టు 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 220 పరుగులుచేసింది. భారీ కాయుడైన ఆజమ్‌ఖాన్ ఊచకోత కోసిన క్వెట్టాగ్లేడియేటర్స్‌కు తండ్రి మోయిన్‌ఖాన్‌కోచ్‌గా ఉన్నాడు. ఐదోస్థానంలో బ్యాటింగ్‌కువెళ్లిన ఆజమ్‌ఖాన్ ఇన్నింగ్స్ చివరి బంతికి ఔట్ అయ్యాడు. భారీ లక్ష్యంతో



బరిలోకి దిగిన క్వెట్టా గ్లేడియేటర్స్ 26 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలో మహ్మద్ హాఫీజ్ 26 బంతుల్లో 48 పరుగులుచేసాడు. కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ 41 పరుగులుచేసి క్వెట్టాను ఆదుకున్నారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 69 పరుగులుజోడించారు. ఇన్నింగ్స్ పదకొండో ఓవర్‌లో హాఫీజ్‌ను ఔట్‌చేసిన ఆఫ్ఘన్‌పేసర్ ఫజల్‌హక్ ఈ జోడీని విడదీశాడు. 26 బంతుల్లో 41పరుగులుచేసిన కెప్టెన్ సర్ఫరాజ్ షాబాద్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. ఓ ఎండ్‌లో వికెట్లుపడుతున్నా ఇఫ్తికర్ అహ్మద్ 27 బంతుల్లో 39 పరుగులుచేసి మరో ఎండ్‌లో వేగంగా ఆడాడు. 19వ ఓవర్‌లో ఇఫ్తికర్‌నసీమ్‌షాను హసన్ ఆలీ ఔట్‌చేసాడు. 19.1 ఓవర్లలో క్వెట్టాజట్టు 157 పరుగులకు ఆలౌట్ అయింది. మాజీ క్రికెటర్‌మోయిన్‌ఖాన్‌కుమారుడైన 24 ఏళ్ల ఆజమ్‌ఖాన్ ఇస్లామాబాద్‌యునైటెడ్‌తోపాటు సింధ్‌జట్టు తరపున క్రికెట్ ఆడుతున్నాడు. 2018లో ఆతడు లిస్ట్‌ఏ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 2021 జులైలో ఇంగ్లండ్‌తోజరిగిన టి20 ద్వారా పాక్‌జట్టులోకిఎంట్రీ ఇచ్చాడు. అదేనెలలో వెస్టిండీస్‌తో టి20 మ్యాచ్ తర్వాత మళ్లీ ఆతడికి పాక్‌తరపున ఆడే అవకాశం రాలేదు.



## కోహ్లీ కంటే బాబర్ బెటర్!

### డేవిడ్ మిల్లర్ వ్యాఖ్యలపై నెటిజన్ల ఫైర్

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ప్రపంచ క్రికెట్‌లో టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లీ, పాకిస్థాన్ కెప్టెన్ బాబర్‌ఆజమ్‌లు అత్యుత్తమ క్రికెటర్లు అనడంలో ఎలాంటి సందేహంలేదు. ఎవరికి వారే సాటి అని చెప్పాలి. కొంతమంది మాత్రం కోహ్లీ కంటే బాబర్ మంచి ఆటగాడని, మరికొంతమంది కోహ్లీతో బాబర్‌కు పోలికా అంటూ తమతమ అభిప్రాయాలను చెపుతున్నారు. తాజాగా దక్షిణాఫ్రికా స్టార్‌బ్యాటర్ డేవిడ్ మిల్లర్ కోహ్లీ బాబర్లపై మాట్లాడుతూ బాబర్ కోహ్లీకంటే బెటర్ అని సమాధానం ఇచ్చాడు. బాబర్ ఆజమ్ కవర్‌డ్రైవ్‌షాట్స్ అంటే తనకు చాలా ఇష్టమని మిల్లర్‌చెప్పుకొచ్చాడు. ఇక కోహ్లీ బెటర్ కాదంటూ మిల్లర్‌చేసిన వ్యాఖ్యలపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. సోషల్‌మీడియాలో మిల్లర్‌ను దారుణంగాట్రోల్ చేస్తున్నారు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో ఆడుతున్నంత మాత్రాన బాబర్‌కు సపోర్టు చేస్తావా అంటూ విమర్శలు కురిపించారు. కాగా మిల్లర్‌ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్‌లీగ్‌ముల్తాన్‌సుల్తాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

## కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, ఫిబ్రవరి 25:** బంగారం ధరలు నెల రోజుల కనిష్టానికి చేరుకున్నాయి. అయితే బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే సరైన సమయమని నిపుణులు సూచిస్తున్నారు. మళ్లీ బంగారం ధరలు పెరిగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. శనివారం బంగారం ధర రూ.100 తగ్గి హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,610గా ఉంది. ఇక బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,850గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,560గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 56,510గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,510గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,510గా ఉంది. ఇక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే తమిళనాడు రాష్ట్రం లో చెన్నై, మధురై, కోయం బత్తూర్‌లలో బంగారం ధరలు శనివారం 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.52,350గా ఉండగా, 10 గ్రాముల




24క్యారెట్ల బంగారం ధర రూ.57,150గా ఉంది. మొత్తంగా చూస్తే ప్రస్తుతం బంగారం ధరలు కిందికి చూస్తున్న పరిస్థితి పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.

## నెల రోజుల్లో అదానీ టర్నోవర్ రూ.12లక్షల కోట్లు పతనం

**ముంబై, ఫిబ్రవరి 25:** భారతీయ స్టాక్ మార్కెట్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఎన్నో కుంభకోణాలు, సంక్షోభాలను ఎదుర్కొని నిలిచింది. నెల రోజులుగా మార్కెట్లను తీవ్ర నష్టాల్లోకి తీసుకువెళ్తోంది. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తోంది. అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బెర్గ్ అదానీ గ్రూపు కంపెనీల్లో స్టాక్ మ్యానిప్లేషన్ జరుగుతోందంటూ చేసిన ఆరోపణల ఫలితమే ఇదంతా. ఇది జరిగి నెలరోజులు గడుస్తున్నా ఈ వ్యవహారం ఇంకా సెగలు పుట్టిస్తూనేఉంది. జనవరి 24, 2023న అదానీ గ్రూప్ కంపెనీలపై అమెరికా సంస్థ హిండెన్‌బెర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. ఇది జరిగి నెల కాగా, ఇప్పటి వరకు ఆ కంపెనీలు రూ.12 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. హిండెన్‌బెర్గ్ నివేదిక వెలువడే నాటికి గ్రూపు కంపెనీల మొత్తం విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది. రిలయన్స్, టాటా గ్రూపు సంస్థల కంటే అధిక మార్కెట్ క్యాప్‌తో అదానీ సంస్థలు అప్పటి వరకు దూసుకెళ్లాయి. హిండెన్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ఒక్కసారిగా అదానీ గ్రూపును షేక్ చేసింది. ఊహించని ఘటనతో డీప్ ఫాల్ మొదలై ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. నెల రోజులు గడచినా నష్టాలకు బ్రేకులు పడడం లేదు. దానికి తోడు ప్రజలతో పాటు పార్లమెంటులో విపక్షాలు కూడా దుమ్మెత్తి పోస్తు న్నాయి. జార్జి సోరోస్ వంటి విదేశీ పెట్టుబడిదారులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అంతర్జాతీయ విపణిలో భారత మార్కెట్ల స్థాయి పడిపోతోంది. గడచిన నెలలో భారీ నష్టాలను అదానీ గ్రూపు చవిచూసింది. వివిధ కంపెనీలు సంవత్సర కనిష్టస్థాయికి చేరాయి. మెజారిటీ సంస్థలు బ్యాక్-టు-బ్యాక్ లోయర్ సర్క్యూట్‌లను టచ్ చేస్తున్నాయి.




## ఫ్రెషర్స్, సిఇఓల జీతాల్లో భారీ వ్యత్యాసం..




**ముంబై, ఫిబ్రవరి 25:** దేశీయ ఐటి రంగం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఎన్నడూ లేని విధంగా భారీ లాభాలను ఆర్జిస్తోంది. గతంతో పోలిస్తే సంపాదన ఎన్నో రెట్లు పెరిగింది. విదేశాల నుంచి భారీ ఎత్తున ఒప్పందాలు సాధిస్తోంది. అందుకు తగిన విధంగా నిరుద్యోగులకు కొలువులు కల్పిస్తోంది. ఓ ప్రముఖ వెబ్‌సైట్ విశ్లేషణ ప్రకారం, దేశంలోని అతిపెద్ద ఐటి కంపెనీల సిఇఒల జీతాలు ఊహించిన స్థాయిలో పెరిగాయి. కానీ అదే సమయంలో ఫ్రెషర్ల జీతాల్లో అంతగా వృద్ధి కనిపించడం లేదు. 2012లో ఆ సిఇఒల సగటు వార్షిక వేతనం రూ.3.37 కోట్లు కాగా, అది 2022 నాటికి 835 శాతం పెరిగి రూ.31.5 కోట్లకు చేరుకుంది. కానీ ఫ్రెషర్ల వేతనాలు మాత్రం గత పదేళ్ల కాలంలో కేవలం 45శాతం వృద్ధితో రూ.2.45 లక్షల నుంచి రూ.3.5 లక్షలకు మాత్రమే పెరిగాయి. కాస్ట్ ఆఫ్ లివింగ్, ద్రవ్యోల్బణం ప్రభావం ఫ్రెషర్లపై ఏ మాత్రం ఉండదని టెస్ట్ బుక్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఈ విషయంపై వ్యంగంగా స్పందించారు. మే 26 'ఐటి బెల్ వెదర్ ఇన్ఫోసిస్' వార్షిక నివేదిక విడుదల అయింది. 2027 వరకు పదవిలో కొనసాగనున్న సిఇఒ సలీం ఫరెక్ రూ.79.75 కోట్లు పరిహారం పొందుతున్నట్లు అందులో వెల్లడించింది. ఆయన జీతం గతంతో పోలిస్తే 88 శాతం పెరిగినట్లు పేర్కొంది. ఈ ఘటనతో అగ్రశ్రేణి కంపెనీ సిఇఒల వేతనాలపై మార్కెట్లో చర్చ మొదలైంది. ఆయా కంపెనీల సిఇఒలు, ఫ్రెషర్ల జీతాలను పోల్చి చూడగా, ఇన్ఫోసిస్ 1973, విప్రో 2111, హెచ్‌సిఎల్ 1020, ఎల్‌అండ్‌టి ఇన్ఫోటెక్ 676, టెక్ మహీంద్రా 644, టిసిఎస్ 619 నిష్పత్తి చొప్పున వేతనాల్లో వ్యత్యాసం ఉన్నట్లు టీంలీజ్ డిజిటల్ అనే సంస్థ వెల్లడించింది.

## పాన్, ఆధార్ లింక్‌కి మార్చి 31 తుది గడువు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** దేశంలో ముఖ్యమైన పత్రాల్లో ఒకటైన డాక్యుమెంట్ ఆధార్ కార్డు. ఇక ఆదాయపు పన్నుకు సంబంధించి, అలాగే బ్యాంకు లావాదేవీల్లో ముఖ్యమైన పత్రాల్లో పాన్‌కార్డు. ఆధార్ కార్డు, పాన్ కార్డు విషయంలో నిబంధనలు మరింత కఠినతరం అవుతున్నాఇయ. ఆధార్-పాన్ లింక్ చేయడం తప్పనిసరి అని కేంద్రం పదే పదే చెబుతున్న విషయం విదితమే. ఇప్పటికే ఈ రెండింటిని అనుసంధానం చేసేందుకు గడువు కూడా విధిస్తూ పొడిగిస్తూ వస్తున్నారు. పాన్-ఆధార్ లింక్ చేయకపోతే వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. మీ బ్యాంకు ఖాతా స్థంభించిపోతుంది. మార్చి 31లోగా మీ పాన్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయకపోతే పాన్ చెల్లుబాటు కాదు. దీంతో లావాదేవీలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ పాన్ కార్డు యాక్టివ్‌గా ఉండాలంటే ముందుగా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి. పాన్ అనుసంధానం ఈ గడువు మార్చి 31, 2023 వరకు పొడిగించిన విషయం విదితమే. కానీ గడువు పెంచినా, ఏప్రిల్ 1, 2022 నుంచి మీరు మీ పాన్‌ని ఆధార్‌తో లింక్‌చేస్తే పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ మార్చి 29, 2022 నాటి నోటిఫికేషన్ ద్వారా ఈ విషయాన్ని తెలియచేసింది. పాన్‌ను ఆధార్ నంబర్‌తో లిక్ చేయడానికి గడువు మార్చి 31, 2022 నఇచ మార్చి 31, 2023 వరకు పొడిగించబడింది. జులై 1, 2022 తర్వాత లింక్ చేసినట్లయితే 1000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా గడువులోగా అనుసంధానం చేయకపోయినా కార్డు యాక్టివ్‌గానే ఉంటుంది. కాకపోతే పెనాల్టీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.




## వాణిజ్యం


## ఎన్‌ఎస్‌ఇలో మున్సిపల్ బాండ్ సూచీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్‌ఎస్‌ఇ అనుబంధ విభాగమైన ఎన్‌ఎస్‌ఇ ఇండిసెస్ మొదటి సారిగా మున్సిపల్ బాండ్ ఇండెక్స్‌ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు నిధులు సమీకరణ కోసం జారీచేసే మున్సిపల్ బాండ్లను 'నిఫ్టీ ఇండియా మున్సిపల్ బాండ్ ఇండెక్స్' ట్రాక్ చేస్తుంటుంది. అన్ని రకాల మెచ్యూరిటీలు, ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ క్రెడిట్ రేటింగ్‌ల వివరాలు ఇందులో ఉంటాయి. బెంగళూరులో మున్సిపల్ డెట్ సెక్యూరిటీలపై సెబి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ సూచీని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సూచీలో 28 మున్సిపల్ బాండ్లు ఉన్నాయి. 10 మున్సిపల్ కార్పొరేషన్లు వీటిని జారీ చేశాయి. ఏఏ క్రెడిట్‌రేటింగ్ విభాగంలో ఉన్నాయి, ఎంత మేర నిధులు చెల్లించాల్సి ఉందనే ఆధారంగా ఒక్కో బాండ్‌కు వెయిటేజీ ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్లు అభివృద్ధి ప్రాజెక్టులకు కావాల్సిన నిధులను ఇలా సెక్యూరిటీల జారీ ద్వారా సమీకరించుకోవచ్చు.




## నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు తగ్గింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ప్రముఖ ఓటిటి దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ కీలక నిర్ణయం తీసుకుంది. చేజారిపోతున్న సబ్‌స్క్రైబర్ల సంఖ్యను పెంచేలా 30కిపైగా దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను తగ్గించింది. ఈజిప్ట్, యెమెన్, జోర్డాన్, లిబియా, ఇరాన్, కెన్యా, క్రొయేషియా, స్లోవేనియా, బల్గేరియా, నికరాగ్వ, ఈక్వెడార్, వెనుజెలా, మలేషియా, ఇండోనేషియా, వియత్నాం, థాయ్‌లాండ్‌తో పాటు మరికొన్ని దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఫీజుకు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. అయితే తగ్గించిన దేశాల్లో భారత్ లేకపోవడం విశేషం. ఓటిటి దిగ్గజం గత కొంతకాలంగా పాస్‌వర్డ్ షేరింగ్‌పై సర్ ఛార్జీలు వసూలు చేస్తుందంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. దీంతో సబ్‌స్క్రిప్షన్ చేసుకునే వారి సంఖ్య భారీగా తగ్గింది. దీంతో యూజర్లను తిరిగి రాబట్టుకునేలా ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సెంట్రల్ అండ్ సౌత్ అమెరికా, సబ్ సహారన్ ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ నార్త్ ఆఫ్రికా, సెంట్రల్ అండ్‌ఈస్ట్రన్ యూరప్, ఏసియా పసిఫిక్ లాంటి రీజియన్స్‌లో 20 నుంచి 60శాతం వరకు ఛార్జీలను తగ్గించింది. ఈ సందర్భంగా నెట్‌ఫ్లిక్స్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి నెలా బేసిక్ ప్లాన్‌ను కొత్తగా వచ్చే యూజర్లకు, ఇప్పటికే వినియోగిస్తున్న యూజర్లు 28 మలేషియన్ రింగిట్స్‌కే అందిస్తున్నట్లు ట్వీట్ చేయగా, ఇండియన్ కరెన్సీలో 653 రూపాయలు చెల్లించాల్సి ఉంది. కాగా గతంలో నెట్‌ఫ్లిక్స్ ప్లాన్ బేసిక్ ధర 35 మలేషియన్ రింగిట్స్ ఉండేది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.